19-6Pg1exHMNWJQE.qxd:19-6Pg1exHMNWJQE.qxd 1/1/02 6:39 AM Page 1

సాహితీ
గత వారంపత్రాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

సైన్యంలో 'స్కిన్ బ్యాంక్'
తొలిసారి అందుబాటులోకి
5లో

40 విమానాశ్రయాలకు
బాంబు బెదిరింపు

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

19-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 140 పేజీలు: 12 వెల: 6.50



మంగళవారం వారణాసిలో కిసాన్ సన్మాన్ సమ్మేళన్‌లో పాల్గొన్న ప్రధాని మోడీ


## రైతుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లు

### వారణాసిలో నిర్వహించిన 'పిఎం కిసాన్ సమ్మేళన్'లో విడుదల

### దశాశ్వమేథ ఘాట్‌లో గంగాహారతిలో పాల్గొన్న ప్రధాని

**న్యూఢిల్లీ, జూన్ 18:** ప్రధాని నరేంద్రమోడీ వారణాసిలో పర్యటించారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 'పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను విడుదల చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో మంగళవారం నిర్వహించిన పిఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2 వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమకానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోడీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోడీ ఈ నెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పిఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన 'పిఎం కిసాన్' >>2

# అమరావతికి మాస్టర్‌ప్లాన్



### ఇక శరవేగంతో రాజధాని నిర్మాణ పనులు

### గతంలో ఆగిన నిర్మాణాలనూ ప్రారంభించాలి

### కేబినెట్ సబ్‌కమిటీ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి కమిటీ

### సిఎం చంద్రబాబు ఆదేశాలు

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** అత్యంత శరవేగంగా రాజధాని అమరావతి నిర్మాణ పనులు చేపట్టి, నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. గత ప్రభుత్వం తన ఐదేళ్ల పరిపాలన కాలంలో రాజధాని నిర్మాణం నిలిపివేసి, పాడు పెట్టిందని వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితులన్నింటి అధిగమించి గతంలో మనం రూపొందించిన మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రాజధాని నిర్మాణం జరగాలన్నారు. మన ప్రభుత్వ హయంలో రాజధాని సాకారమవుతుందని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు సర్వసన్నద్ధంగా ఉండాలని చంద్రబాబు అన్నారు. చంద్రబాబు సచివాలయంలోని తన చాం బర్‌లో మంగళవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ఆయా శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఇరిగేషన్, పోలవరం పర్యటనంశాలను ఆయన అధికారులతో చర్చించారు. ఈ క్రమంలో అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించి ఆయన అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని విషయంలో జగన్ ప్రభుత్వం దురాన్యాయంగా వ్యవహరించిందన్నారు. రాజధాని ఉనికి లేకుండా చేసిందన్నారు. ఇప్పుడు అధికార బాధ్యతలు మనం చేపట్టిన క్రమంలో రాజధాని నిర్మించుకునే విషయంలో ఒక స్పష్టతతో ముందుకు వెళ్ళాలన్నారు. రెండున్నర నుంచి మూడేళ్ళలో రాజధాని నిర్మాణం మనం పూర్తి చేసుకోవాలన్నారు. రాజధాని పునర్నిర్మాణాంగదా మనకు ఒక పెద్దసవాలు లాంటిది. ప్రజాబలంతో మనం రాజధాని నిర్మించుకోవాలన్నారు. ఈ అయిదేళ్ళలో వ్యూహాత్మకంగా, వడి.వడిగా అడుగులు వేస్తూ రాజధానిని నిర్మించాలి. భవిష్యత్తులో మరొకరు జగన్‌లా విధ్వంస ఆలోచనలకు తావివ్వకుండా అమరావతిని రాజధానిగా సుస్థిరపరచాలని రైతులు కోరుతున్నారు. ఆచరణాత్మక లక్ష్యాలను నిర్దేశించుకొని, తన హయంలోనే అందరి ఆశలను నెరవూరస్తూ మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇవ్వాల్సిన బృహత్తర బాధ్యత మన ప్రభుత్వం భుజస్కంధాలపై ఉంది. అఖిల భారత సర్వీసు అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల అపార్ట్‌మెంట్లు 72శాతం, ఎన్జీవోల నివాస సముదాయాలు, 62శాతం గెజిటెడ్ అధికారుల క్వార్టర్లు 65వాతం మేరకు పూర్తయ్యాయి, ఇక్కడ మనం వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాల్సి ఉంది. గతంలో మనం చేపట్టిన పనులు ఎక్కడ ఆగిపోయాయో గమనిస్తే మనం ప్రారంభించిన ఆయా డిపార్టుల అధికారుల, సచివాలయం, శాశ్వత హైకోర్టు భవనాల పునాదులు అయిదేళ్ళ నీటిలో నానుతున్నాయి. ఈ నిర్మాణాల పటిష్టతకు సాంకేతిక నిపుణులతో అంచనా వేయించాలి. సవరించిన అంచనాలతో తిరిగి పనులు మొదలు పెట్టడానికి చర్యలు చేపట్టాలి. ఈ అయిదేళ్ళలో వీటిని పూర్తయేలా చూడాలన్నారు. ఇందుకోసం కాంట్రాక్టర్లుకు పెండింగ్ బిల్లుల చెల్లింపు, మొబిలైజేషన్ అడ్వాన్సులు, గడవు పొడిగింపు ప్రస్తుత కాంట్రాక్టర్లకే పనులు అప్పగించాలా మళ్ళీ టెండర్లు పిలవాలా అన్న అంశాలపై సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలన్నారు. పెండింగ్ భూ సేకరణ, ఈ ప్రాంతంలో రైతులకు కేటాయించిన ప్లాట్లు వాటికి సంబంధించిన న్యాయపరమైన చిక్కులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉంది. అనంతరం భూములను సీఆర్డీఏకు తిరిగి దఖలయ్యే విషయంలోను చొరవ తీసుకోవాలన్నారు. ఏపీ సీఆర్డీఏ చట్టం, పునర్విభజన చట్టం, అమరావతి బృహత్ ప్రణాళిక, కేంద్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా నోటిఫై చేసేందుకు తీసుకోవాల్సిన న్యాయపరమైన చర్యలు ప్రారంభించాలన్నారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వాటిని అన్ని వసతులతో అభివృద్ధి చేయాలన్నారు. దీని వల్ల రాజధానిలో నివాసయోగత్య స్థాయి పెరుగుతుందన్నారు. మంత్రివర్గ ఉపసంఘం ఆధ్వర్యంలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. సమగ్ర నివేదిక తరువాత కర్తవ్యం, తీసుకోవాల్సిన నిర్ణయాలు ఇతరంశాలపై దృష్టి పెట్టాలన్నారు. తొలి దశ అమరావతి >>2



## 21, 22న అసెంబ్లీ సమావేశాలు

### తేదీలో స్వల్ప మార్పు

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహణ తేదీని రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ మార్చింది. ముందుగా ప్రకటించినట్లు కాక సమావేశాలు షెడ్యూల్ మారినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ నెల 21 నుంచి రెండు రోజుల పాటు ఈ సమావేశాలు మారాయి. టీడీపీ, జెఎస్పీ, బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది. గతంలో ఈ సమావేశాలు 19న జరుగుతాయన్నారు. తరువాత గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ బక్రీద్ సందర్భంగా శెలవుపై మూడు రోజులు తమ స్వరాష్ట్రం కర్ణాటక వెళ్ళిన నేపథ్యంలో ఈనెల 24నుంచి సమావేశాలు నిర్వహించాలని భావించి అధికారికంగా ప్రకటించారు. అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అందుబాటులోకి రానుండటంతో మూడు రోజులు ముందుగా ఈ నెల 21 నుంచి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం >>2

# డిప్యూటీ సిఎం హోదాలో సచివాలయానికి పవన్

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా హక్కుల పరిరక్షణతో పాటు, వారి ఆలోచనలు, ఆకాంక్షలను నేరవేర్చే దిశలో ప్రభుత్వ పాలన ఉంటుందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు. నిరంతరం తాను ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. అమరావతి రైతుల త్యాగాల ఫలితంగా అరాచక పాలన అంతమొందినట్లు ఆయన వ్యాఖ్యానించారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కోసం విజయవాడ క్యాంపు కార్యాలయం సిద్ధమవు తుంది. మంగళవారం ఉదయం ఆయన విజయవాడ నగరానికి చేరుకున్నారు. ఆయనకు నగరంలోని జలవనరుల శాఖా అతిధిగృహం వద్దకు ఆయన రాగానే ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. సాయుధ పోలీసు దళాలు ఆయనకు గౌరవ వందనం చేసాయి. అనంతరం ఆయన తనకు నిర్దేశించిన క్యాంపు కార్యాలయాన్ని ఆర్డ్‌డైరెక్టర్ ఆనంద్ సాయితో కలిసి పరిశీలించారు. ఈ భవనం పై అంతస్తులో పవన్ నివాసాన్ని కేటాయించారు. కింది అంతస్తులో ఆయన కార్యాలయం ఉంటుంది. పక్కనే సమావేశ మందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ కల్యాణ్ అంగీకరించారు. అయితే భవనంలో ఆర్డ్‌డైరెక్టర్ ఆనంద్ సాయి సలహాలను అనుసరించి పవన్ అధికారులకు కొన్ని మార్పులు సూచించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నగరానికి మధ్యలో తన క్యాంపు కార్యాలయం ఉం >>2



మంగళవారం పవన్‌ను సచివాలయంలోకి ఆహ్వానిస్తున్న సిఎం చంద్రబాబు

### ఎదురేగి స్వాగతం పలికిన సిఎం చంద్రబాబు, ఉద్యోగులు

### దారిపొడవునా పూలవర్షంతో నీరాజనం

### నేడు పదవీ బాధ్యతలు స్వీకరించనున్న పవన్

### విజయవాడలో డి.సిఎం క్యాంపు కార్యాలయం

# కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ..

### మీ వెంట నేనున్నానంటూ 'ప్రజాదర్బార్' లో లోకేష్ భరోసా

**మంగళగిరి,జూన్ 18,ప్రభాతవార్త :** మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కష్టాల్లో ప్రజలకు స్వాంతన కలిగిస్తుంది. ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రజలు ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకొని యువనేతకు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివసించే ఉండవల్లి నివాసంలోనే లోకేష్ ఉంటున్నారు. సాధారణంగా సిఎం నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఉంటుంది, గతంలో జగన్ నివాసం వద్ద అయితే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డును బ్లాక్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే, అయితే చంద్రబాబు నాయుడు నివాసం వద్ద ప్రజలకు ఎటువంటి ఆంక్షల్లేవు, వందలమంది ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఉండవల్లి నివాసానికి విచే చ్చినప్పటికీ ప్రతిరోజు ఉదయం 8గంటల నుంచి లోకేష్ ప్రతిఒక్కరినీ కలుసుకొని వారి సమస్యలు వింటున్నారు. మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ప్రజాదర్బార్ ద్వారా నిరూపిస్తున్నారు. మంగళ >>2



మంగళవారం ప్రజాదర్బార్ పెన్షన్ మంజూరు చేయాలని మంత్రి లోకేష్ కోరుతున్న వ్యక్తి



## అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్

### అమరావతి రైతుల పక్షాన వాదించిన న్యాయవాది

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. దమ్మాలపాటి శ్రీనివాసరావు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన వారు. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలోను దమ్మాలపాటి శ్రీనివాస్ ఏజీగా వ్యవహరించారు. గత ప్రభుత్వ హయంలో ఆయన అమరావతి రింగ్‌రోడ్డు ఇతరం అభియోగాలు తెలుగుదేశంపార్టీ నేత చంద్రబాబుపై వచ్చిన సందర్భంలో ఆయన కీలక న్యాయవాదుల్లో ఒకరిగా నిలిచారు. అమరావతి రాజధాని వ్యవహారంలో న్యాయస్థానంలో ఆయన రైతుల పక్షాన నిలిచారు. గత ప్రభుత్వంహయంలో దమ్మాలపాటిపైన ,ఆయన కుటుంబ సభ్యులపైన పలు కేసులు నమోదు చేసారు. వాటిని సైతం ఆయన వాదించుకున్నారు. చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో బెయిల్ పిటిషన్లపై సుప్రీం >>2

# ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు

### 3 రోజుల్లోనే అమలైన మంత్రి లోకేష్ హామీ

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర పరిపాలన కేంద్ర సచివాయలంలో అడుగు పెట్టలేదు.. అయినా తాను చేపట్టిన విద్యాశాఖలో శరవేగంగా యాక్షన్ ప్లాన్ ప్రారంభించారు. ఈనెల 15వ తేదీన ఉండవల్లి నివాసంలో ఉన్నత విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించే విద్యార్థులకు వైఎస్సార్సీ ప్రభుత్వం పాఠ్యపుస్తకాల లేకుండా పేద విద్యార్థులు ఎలా చదువుతారని ఆ సమావేశంలోనే అధికారులను ప్రశ్నించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తక్షణమే ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్‌తోపాటు బ్యాక్ ప్యాక్ అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. జూలై 15 నాటికి పాఠ్యపుస్తకాల పంపిణీ పూర్తిచే యాలని లోకేష్ ఆదేశించారు. దీంతో అధికారులు ఆగమేఘాలపై మంగళవారం జీవో ఎంఎస్ నెం 28ని విడుదల చేశారు. త్వరలోనే పుస్తకాలు పంపిణీ కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నారు. సాంప్రదాయ రాజకీయ నాయకులకు భిన్నంగా లోకేష్ తీసుకుంటున్న >>2

## సంక్షేమ పథకాలకు

### జగనన్న, వైఎస్సార్ పేర్లు తొలగింపు

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలు సంక్షేమ పథకాల పేర్లను మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జగనన్న, వైఎస్సార్ పేరుతో ఉన్న పలు పథకాల పేర్లను తొలిగించింది. గత ప్రభుత్వం అప్పట్లో చంద్రన్న, ఎన్టీఆర్‌ల పేర్లు ఉన్న పథకాల పేర్లు మార్చింది. తాజా ప్రభుత్వం అంతే చేసింది. టీడీపీహయంలో ఉన్న పేర్లనే మళ్ళీ తీసుకొస్తూ సాంఘికసంక్షేమశాఖజీవో విడుదల చేసింది. ఆమేరకు వెబ్‌సైట్స్, ఇతర చోట్ల >>2

# ఇవిఎంలు వద్దు బ్యాలట్టే మేలు

## మాజీ సిఎం జగన్

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత మరోసారి ఈవీఎంలపై రకరకాల ఆరోపణలు, విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈవీఎంల వాడకంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈవీఎంల ట్యాంపరింగ్, హ్యాకింగ్ ఆరోపణలు వెల్లువెత్తుతున్న వేళ ఆయన వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈవీఎంల విషయంపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన మాజీ సీఎం..న్యాయం కేవలం జరిగినట్లు కనిపించడం కాదు నిజంగా జరగాలి. అలాగే ప్రజాస్వామ్యం అనేది బలంగా ఉండటమే కాకుండా నిస్సందేహంగా ప్రబలంగా ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా ఎన్నికల పద్ధతుల్లో దాదాపు అభివృద్ధి చెందిన ప్రతీ ప్రజాస్వామ్య దేశంలోనూ పేపర్ బ్యాలెట్లే వాడుతున్నారు. ఈవీఎంలను ఉపయోగించడం లేదు. ఈవీఎంల బదులు పోస్టల్ బ్యాలెట్లను ఉపయోగించాలి.. మన ప్రజాస్వామ్యం నిజమైన స్ఫూర్తిని నిలబెట్టుకోవడంలో మనం కూడా అదే దిశగా పయనించాలి."అంటూ ఎక్స్(ట్విట్టర్) లో పోస్ట్ చేశారు వైఎస్ జగన్. కాగా, గత ఎన్నికల్లో 151 అసెంబ్లీ స్థానాల్లో విజయకేతనం ఎగరవేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో చతికిలపడిపోయింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టించగా వైనాట్ 175 అంటూ ఎన్నికల్లో వెళ్లిన వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితం అయిన విషయం విదితమే. అయితే, సార్వత్రిక ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రంలో బీజేపీకి సీట్లు దక్కినా..ఎన్డీఏ కూటమి అధికారంలోకిరాగా..ఈవీఎంలపై విపక్షాలనుంచి ఆరోపణలువస్తూనే ఉన్నాయి. ఈ తరుణంలో వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. వీటికి టీడీపీ నేతలు తీవ్ర స్థాయిలో ఖండన ఇచ్చారు.

**జగన్ పులివెందుల పర్యటన వాయిదా**

పులివెందులకు ఈనెల 19న పులివెందుల పర్యటనకు వెళ్ళాలని మాజీ >>2



## అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు!

### టిడిపి అధిష్టానం నిర్ణయం

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** శాసన సభ సమావేశాలు ఈ నెల 21న ప్రారంభం కానున్నాయి. ఇవి రెండురోజులపాటు జరిగే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సభ్యుల ప్రమాణ స్వీకారం, సభాపతి, ఉపసభాపతి ఎన్నిక జరుగుతుంది. సభాపతిగా ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడికి అవకాశం ఇవ్వాలని తెదేపా అధిష్ఠానం నిర్ణయించింది. ఉపసభాపతి, చీఫ్‌విప్‌పై స్పష్టతరాలేదు. ఎన్నికైన వారిలో సీనియారిటీపరంగా అయ్యన్న పాత్రుడు ముందుంటారు. ఆయన సభాపతిగా ఎన్నికవుతున్న నేపథ్యంలో మరోసీనియర్ సభ్యుడైన బుచ్చయ్య చౌదరి ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాలకు ముందు ఈ నెల 22న సచివాల యంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించను న్నారు. అయ్యన్న పాత్రుడు టీడీపీకి అత్యంత విశ్వాసపాత్రుడు, ఆయన ఈ పర్యాయం మంత్రి పదవిని ఆశించారు. అయితే స్పీకరు అవకాశం ఆయనకు దక్కింది.



మంగళవారం సచివాలయానికి బయలుదేరిన పవన్‌కు దారిపొడవునా స్వాగతం పలుకుతున్న ప్రజలు

# డిప్యూటీ సీఎం హోదాలో సచివాలయానికి పవన్

>>డటం సంతోషంగా ఉందన్నారు. ఎప్పటికప్పుడు కార్యాలయంలో ప్రజల అభ్యర్థనలను స్వీకరిస్తారన్నారు.వాటి పరిష్కారం వేగవంతంగా జరుగుతుందన్నారు.అక్కడి నుంచి పవన్ జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కీలక నేతలు,కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ మనం ప్రభుత్వ కక్షసాధింపులకు పోదు..ప్రతి కార్యకర్త సమన్వయంతో ఉండాలన్నారు.ప్రజా ధనం దుర్వినియోగం చేసిన వారికి,తప్పులు చేసిన వారికి చట్టపరంగా ప్రతికూలత ఉంటుందన్నారు.తాము అధికారంలో ఉన్న కాబట్టి అహంకారానికి పోవనవసరంలేదు. అంకిత భావంతో ప్రజా సేవ చేద్దామన్నారు. అనంతరం సచివాలయానికి చేరుకుని అక్కడ తనకు కేటాయించిన 212 నెంబరు పేషీని ఆయన పరిశీలించారు.సచివాలయానికి వచ్చిన ఆయన ఉన్నతాధికారులు,ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.అంతకు ముందు ఆయనకు సచివాలయానికి వస్తుండగా దారిపొడవునా అమరావతి రైతులు ఆయన స్వాగతం పలికారు.సీడ్ యాక్సెస్ రోడ్డు వద్దకు చేరుకోగానే ఆయన రైతుల అపూర్వ స్వాగతం లభించింది.వెంటపాలెం నుంచి మందడం వరకు దారిపొడవునా పూల వర్షం కురిపిస్తూ... మంగళహారతులతో నీరాజనాలు పలికారు.రాజధాని రైతులు, ప్రజలు, అభిమానులకు అభివాదం చేస్తూ జనసేనాని ముందుకు సాగారు.గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ అమరావతి రైతుల మొక్కవోని దీక్షతో చేసిన పోరాటం ఫలితంగా దుష్టపాలన అంతమైందన్నారు.ఈ సుదీర్ఘపోరాటం మరువలేనిది,చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచేదన్నారు.సచివాలయంలో తన చాంబర్‌లో బిజీగా ఉన్న సీఎం చంద్రబాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలుసుకుని అభినందించారు.సీఎంగా మీ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే ఆకాంక్షలు వ్యక్తం చేసారు. ప్రజా పరిపాలనా రంగంలో సీఎం చంద్రబాబే తనకు ఆదర్శమని తెలిపారు.దాదాపు అరగంటకు పైగానే పవన్ చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆయనతో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్,కందుల దుర్గేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పవన్ కళ్యాణ్‌కు భద్రత పెంపు**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు భద్రత పెంచింది రాష్ట్ర ప్రభుత్వం. పవన్ కళ్యాణ్‌కు వై ప్లస్ సెక్యూరిటీ కేటాయించారు. ఆయనకు వై ప్లస్ సెక్యూరిటీతో పాటు ఎస్కార్ట్, బుల్లెట్ ప్రూఫ్ కారును కేటాయించింది సర్కార్. కాగా, ఈ రోజు గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న పవన్ కళ్యాణ్ ఆ తర్వాత తన క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. అధికారులతో కలిసి క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించారు జనసేనాని..మరోవైపు ఈ రోజు ఏపీ సచివాలయానికి వెళ్లనున్నారు పవన్ అక్కడ తనకు కేటాయించిన ఛాంబర్‌ను పరిశీలించనున్నారు. కాగా, రేపు డిప్యూటీ సీఎంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించనున్న విషయం విదితమే. బుధవారం రోజు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టనున్నారు పవన్ కళ్యాణ్. ఇక, విజయవాడలో తన క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన తర్వాత మంగళగిరి పార్టీ కార్యాలయానికి వెళ్లనున్నారు పవన్ కళ్యాణ్ ఆ తర్వాత మధ్యాహ్నం సెకండ్ బ్లాక్‌లోని తన ఛాంబర్‌ను పరిశీలించడంతోపాటు సచివాలయానికి చేరుకుంటారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా తొలసారి సచివాలయంలో అడుగుపెట్టబోతున్నారు. ఈ తరుణంలో ఆయన భద్రతకు భరోసానిస్తూ, ముందస్తు చర్యగా ఆయనకు భద్రత పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# రైతుల ఖాతాల్లోకి రూ.20వేల కోట్లు

>> 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు యేటా మూడు విడతల్లో రూ.2 వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది. దశాశ్వమేథ ఘాట్‌లో నిర్వహించే గంగాహారతికి మోదీ హాజరవుతారు. ఆ తర్వాత కాశీ విశ్వనాథుడి ఆలయానికి చేరుకుని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం ప్రధాని రాత్రికి ఢిల్లీకి బయలుదేరుతారు. మరోవైపు వారణాసి ఎంపీగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి ఎన్నికయ్యారు. ప్రధానిగా మూడోసారి బాధ్యతలు స్వీకరించారు.

ఈ నేపథ్యంలో ఆయనను స్వాగతించేందుకు బీజేపీ కేడర్ భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రధాని పర్యటన నేపథ్యంలో వారణాసిలో భద్రతను కట్టుదిట్టం చేశారు.



మంగళవారం వ్యవసాయంలో రాణించిన మహిళలకు ప్రోత్సాహకాల కింద పలువురికి 'లఖ్ పతి దీదీ'లకు డాక్టర్ కేంద్ర ప్రభుత్వం గుర్తింపు సర్టిఫికెట్లను అందజేస్తున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని

# వ్యవసాయాభివృద్ధిలో మోడీ ప్రభుత్వ పాత్ర అద్భుతం

## కిసాన్ యోజన 17వ విడత నిధుల పంపిణీలో కేంద్ర మంత్రి 'పెమ్మసాని'

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో రైతుల ఆదాయం రెట్టింపు చేయటంలో, వ్యవసాయాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దటంలో ప్రధాని మోడీ, వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రధాన భూమిక పోషిస్తున్నారని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వారణాసి పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ చేతులమీదుగా పీఎం కిసాన్ యోజన 17వ విడత నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ కార్యక్రమానికి అనుసంధానంగా సంబంధిత కేంద్ర మంత్రుల చేతుల మీదుగా ఈ పంపిణీ కార్యక్రమాలు పలు ప్రాంతాల్లో మంగళవారం జరిగాయి. అందులో భాగంగా లక్నోలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ పెమ్మసాని అర్హులైన రైతులకు పెట్టుబడి సాయం కింద కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న కిసాన్ యోజన నిధులను ఆయన తన చేతులమీదుగా జారీ చేశారు. ఈసందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ. దేశ ప్రజల కలలను నిజం చేయటంలో మోడీ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. మోడీ చేతులమీదుగా విడుదలైన కిసాన్ యోజన పథకానికి చెందిన ప్రస్తుత విడతలోని రూ.20వేల కోట్ల నిధులు దేశంలోని 9 కోట్ల 26 లక్షల మంది రైతులకు, వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. భారత రైతుల అభివృద్ధి లక్ష్యంగా గత దశాబ్దంలో నుంచి బడ్జెట్‌లో ఐదు రెట్ల కేటాయింపులను భారత ప్రభుత్వం పెంచిందన్నారు.

అనంతరం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో రాణించిన మహిళలకు ప్రోత్సాహకాల కింద పలువురు లఖ్ పతి దీదీలకు డాక్టర్ పెమ్మసాని కేంద్ర ప్రభుత్వం గుర్తింపు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక నాయకులతోపాటు సంబంధిత శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.



మంగళవారం భారీ వర్షాలకు జలమయమైన కడప ప్రాంతం

# సంక్షేమ పథకాలకు జగనన్న వైఎస్సార్ పేర్లు తొలగింపు

>> మార్పు చేయాలని ఆదేశించింది. జగన్ విద్యాదీవెన,వసతి దీవెన ఇకపై పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌గాను, జగనన్న విదేశీ దీవెన పేరును అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, వైఎస్సార్ కళ్యాణమస్తు కార్యక్రమాన్ని చంద్రన్న పెళ్లికానుక, వైఎస్సార్ విద్యోన్నతి ఎన్టీఆర్ విద్యోన్నతి,జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం ను ఇన్సెంటివ్ ఫర్ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ ఎగ్జామినేషన్‌గా అమలులో పిలవబడుతాయి.

# ఇవిఎంలు వద్దు బ్యాలట్లే మేలు

>> ముఖ్యమంత్రి జగన్ నిర్ణయించుకున్నారు.ఈ పర్యటన ముగించుకుని తిరిగి 20న తాడేపల్లి రావాలని తొలుత భావించారు. ఇప్పుడు వాయిదా వేసుకున్నారు.ఈ నెల 24న జరుగాల్సిన అసెంబ్లీ సమావేశాలు ఈ నెల21కి ముందుకు జరిగాయి.దాంతో ఆయన పులివెందుల పర్యటన అసెంబ్లీ సమావేశాల తరువాత వెళ్ళాలనుకు నిర్ణయించుకున్నారు.జగన్ ఈ నెల19న కీలకనేతలు,ప్రజాప్రతినిధుల కార్యకర్తలతో సమావేశం అయ్యే అవకాశం ఉంది.ఈ నెల20 వైఎస్సార్ కాంగ్రెస్ ఎంఎల్‌ఏలు, ఎంఎల్సీలతో సమావేశం అవుతారు.ఈ సమావేశంలో ఆయన అసెంబ్లీలో వైకాంగ్రెస్ పక్షనేతగా ఎన్నిక అయ్యే అవకాశం ఉంది.ప్రత్యేక లెజిస్లేచివ్ చట్టాలను అనుసరించి శాసనసభలో వైఎస్ జగన్‌కు విపక్షనేత ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు

>> వేగవంతమైన నిర్ణయాలపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మంగళగిరి ప్రజల కోసం తన ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు గత నాలుగు రోజులుగా ఉండవల్లి నివాసంలో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్న సంగతి విదితమే.

# అడ్వకేట్ జనరల్‌గా దమ్మాలపాటి శ్రీనివాస్

>> కోర్టు న్యాయవాదులు సిద్దార్ద లూథ్రా వంటివారు కీలకంగా వ్యవహరించినప్పటికి ఈ కేసులపై టీడీపీ పోరాట నేపథ్యంలో దమ్మలపాటి శ్రీనివాస్‌ది కీలక పాత్ర. తాజాగా తెలుగుదేశం, బిజెపి,జెఎస్పీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏపీ ప్రభుత్వం తిరిగి ఆయనను అడ్వోకేట్ జనరల్‌గా నియమించింది. ఆ మేరకు సీఎంవ ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ఉత్తర్వులు జారీ చేసారు.

# 21, 22న అసెంబ్లీ సమావేశాలు

>>ప్రకటించింది. సమావేశాల తొలి రోజున గోరంట్ల బుచ్చయ్యను ప్రోటెర్మ్ స్పీకరుగా ఎన్నుకుంటారు.తరువాత శాసనసభ సభ్యులతో ప్రమాణ స్వీకారం జరుగుతుంది. స్పీకరుగా టీడీపీ నుంచి అయ్యన్న పాత్రుడుని ఎన్నుకుంటారు. ఈ మేరకు ఆ పార్టీ నిర్ణయం తీసుకుంది. జనసేన నుంచి డిప్యూటీ స్పీకరుగా డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌ల ఎన్నిక ఖాయమంటున్నారు. అయితే ఈ విషయంలో తాజా సమాచారాన్ని అనుసరించి కూటమిలో స్పష్టత లేదంటున్నారు.డిప్యూటీ స్పీకరు విషయంలో పవన్ రేపు కీలక ప్రకటన చేయవచ్చునంటున్నారు. కూటమిలో తాజా పరిణామాల రీత్యా డిప్యూటీ స్పీకరు పదవిని బిజెపికి కేటాయించే అవకాశం ఉందంటున్నారు.శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విషయంలోను స్పష్టత రావాల్సి ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌లో గనుల శాఖ పర్మిట్ల జారీ నిలిపివేత

**విజయవాడ జూన్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా గనుల శాఖకు చెందిన ఆన్‌లైన్ పర్మిట్ల జారీ ప్రక్రియను నిలిపివేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇప్పటికే ఇందుకు సంబంధించిన సర్వర్‌ను డౌన్ చేశారు. లీజుదారులు పర్మిట్ల కోసం ఆన్‌లైన్‌లో ఎంత ప్రయత్నించినా వెబ్‌సైట్ పని చేయలేదు. దీంతో అధికారులను సంప్రదించగా, సాంకేతిక సమస్య ఉందని బయటకు చెబుతున్నారు. కానీ, తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు పర్మిట్లు జారీ చేయకూడదని ఆదేశాలొచ్చినట్లు తెలిసింది. ఇప్పటికే ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుంచి ఉమ్మడి చిత్తూరు, కడప, అనంతపురం, గుంటూరు, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో సీనరేజ్ వసూళ్ల గుత్తేదారులు ఆఫ్‌లైన్‌లో చేతిరాతతో కూడిన పర్మిట్ల జారీని నిలిపివేశారు. మిగిలిన జిల్లాల్లో మాత్రం గనుల శాఖ ద్వారా ఆన్‌లైన్ పర్మిట్లు జారీ అవుతూ వచ్చాయి. కొన్నిచోట్ల పర్మిట్లు ఇచ్చి, మరికొన్ని చోట్ల ఇవ్వకపోవడంతో గందరగోళం నెలకొంది. దీంతో మొత్తంగా అన్ని జిల్లాల్లో ఆపేయాలని ఆదేశించారు. మరోవైపు గనుల శాఖ మంత్రిగా కొల్లు రవీంద్ర బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు. గనుల శాఖ కార్యదర్శి సంచాలకునిగా ప్రస్తుతం యువరాజ్ పూర్తి అదనపు బాధ్యతలు చూస్తున్నారు. ఆయనే కొనసాగుతారా..ఆ స్థానంలో మరొక ఐఏఎస్ అధికారి వస్తారా..అనేది రెండు, మూడు రోజుల్లో తేలనుంది. ఆ తర్వాత మంత్రి, కార్యదర్శి కలిసి గనుల శాఖపై సమీక్ష చేసి, గత అయిదేళ్లలే జరిగిందేమిటి ఇకపై ఎటువంటి విధానం అమలు చేయాలనే దానిపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అప్పటి వరకు గనుల శాఖ సంచాలకుని కార్యాలయం, ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) కార్యాలయం తెరుచుకోవని చెబుతున్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:18/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 899427
2nd Prize Rs.7000/- 71989
3rd Prize Rs.3500/-
07859 30171 39587 42913 67772
71812 77852 80220 83735 90247
4th Prize Rs.200/-
0027 0062 1459 2754 2803 3617 4462
7290 8131 9256
5th Prize Rs.100/-
0577 0714 1091 2430 3534 4110 7882
8705 9160 9661
6th Prize Rs.50/-
0011 1105 2863 4725 5627 7520 9071
0090 1152 2932 4752 5696 7553 9283
0167 1328 2946 4768 5810 7625 9435
0381 1398 2971 4781 5872 7695 9448
0422 1449 2983 4814 5974 7716 9466
0452 1557 3026 4817 6030 7766 9523
0591 1949 3215 4837 6047 7796 9639
0668 2087 3303 4845 6588 7886 9851
0709 2157 3527 4978 6615 8449 9921
0742 2258 3555 5138 7002 8452 9939
0792 2301 3748 5147 7082 8586
0797 2357 3776 5231 7218 8671
0836 2511 3890 5312 7230 8822
1056 2587 4058 5328 7249 8973
1086 2838 4397 5452 7343 9003

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 943709
2nd Prize Rs.7000/- 51036
3rd Prize Rs.3500/-
03981 42546 61868 63361 68166
68302 69380 70609 72979 90827
4th Prize Rs.200/-
0046 3041 3291 4440 5140 6587 7687
8007 8597 8629
5th Prize Rs.100/-
1244 2778 3918 5365 5434 5502 5964
6557 8316 9628
6th Prize Rs.50/-
0029 1281 3015 5239 6767 7999 9192
0064 1328 3238 5255 6929 8024 9271
0067 1363 3301 5272 6972 8307 9323
0166 1509 3384 5398 7030 8366 9497
0219 1951 3515 5460 7099 8555 9573
0408 2074 3640 5573 7318 8686 9817
0424 2126 3811 5806 7407 8722 9896
0613 2134 3941 5924 7432 8876 9955
0688 2151 4036 6023 7470 8889 9964
0749 2247 4039 6146 7474 8891 9987
0770 2250 4049 6189 7544 8906
0795 2480 4346 6200 7660 9047
0818 2790 4418 6225 7772 9090
1019 2830 4576 6540 7800 9110
1086 3013 4967 6676 7893 9126

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:18/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 549342
2nd Prize Rs.7000/- 30859
3rd Prize Rs.3500/-
07028 21748 24339 41079 50054
75460 79037 86896 90610 96256
4th Prize Rs.200/-
0541 1112 1220 1597 2305 2789 3187
7961 8549 9754
5th Prize Rs.100/-
0524 0636 1532 2095 2490 2572 4041
5141 5296 6014
6th Prize Rs.50/-
0335 1425 2679 3755 6261 7642 9216
0345 1426 2711 3773 6547 7670 9264
0441 1433 2823 3856 6558 7700 9270
0452 1507 2857 3868 6581 7775 9469
0545 1565 2970 3877 6782 7790 9478
0612 1664 2994 4047 6956 7854 9763
0858 1736 2996 4225 6968 7885 9794
0895 1822 3111 4772 6975 7952 9813
0906 1858 3316 4960 7034 8018 9836
1127 1937 3325 5352 7214 8144 9855
1224 2092 3537 5823 7222 8347
1259 2243 3551 5931 7241 8740
1264 2418 3609 6140 7285 8795
1361 2453 3663 6220 7371 8797
1383 2538 3747 6233 7413 9199

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 336203
2nd Prize Rs.7000/- 16566
3rd Prize Rs.3500/-
11179 13918 14087 21756 25701
26518 33742 34990 54038 84642
4th Prize Rs.200/-
1429 1557 2394 3687 4391 5507 6101
8565 9489 9771
5th Prize Rs.100/-
0782 0996 2851 3442 3910 4435 5928
6302 8494 8806
6th Prize Rs.50/-
0051 1602 2898 4822 6510 7677 9392
0118 1618 2899 5045 6546 8233 9588
0186 1691 2942 5625 6548 8421 9612
0287 1792 2950 5627 6631 8563 9630
0321 1885 2998 5708 6765 8572 9636
0372 1987 3129 5760 6791 8589 9767
0707 2041 3160 6027 6863 8593 9784
0803 2282 3372 6069 6922 8613 9913
0975 2351 3447 6186 7094 8621 9965
1167 2425 3622 6192 7192 8643 9980
1230 2482 3806 6292 7406 8815
1313 2579 3921 6294 7526 9167
1332 2606 3953 6297 7546 9255
1439 2747 4024 6416 7558 9281
1454 2869 4243 6436 7651 9372

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:18/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 312514
2nd Prize Rs.7000/- 29513
3rd Prize Rs.3500/-
16580 26049 26675 55480 60396
61183 65811 83101 91187 97966
4th Prize Rs.200/-
0710 2428 2452 3230 6690 6866 7262
7660 8042 8197
5th Prize Rs.100/-
0377 1128 1287 1752 2177 6527 6709
7299 9212 9897
6th Prize Rs.50/-
0111 1460 2847 4451 5790 7454 9084
0207 1490 2966 4520 5897 7526 9219
0314 1580 3025 4888 5920 7726 9320
0336 1594 3493 4950 5971 7817 9470
0385 1615 3546 4955 6048 7941 9529
0400 1651 3613 4973 6131 8047 9638
0410 1662 3688 5065 6478 8584 9738
0500 1723 3733 5103 6487 8707 9778
0576 1819 3973 5250 6656 8764 9908
0784 1886 4029 5273 6680 8809 9987
0809 1902 4080 5400 6979 8849
0849 1932 4138 5453 7028 8899
0927 2319 4179 5536 7112 8956
1302 2517 4259 5562 7189 8976
1443 2814 4423 5596 7405 9003

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 982678
2nd Prize Rs.7000/- 81431
3rd Prize Rs.3500/-
13301 23608 36757 43888 50928
54352 62737 71649 74203 97646
4th Prize Rs.200/-
0832 1026 1047 1596 2842 4667 5374
6870 7247 8786
5th Prize Rs.100/-
0066 1093 1619 1736 2258 4138 6846
7636 8860 9385
6th Prize Rs.50/-
0218 1244 3028 4317 5914 7375 8838
0286 1816 3132 4353 6032 7647 8880
0383 1964 3156 4367 6051 7679 9023
0388 2014 3250 4414 6148 7768 9263
0408 2061 3370 4426 6222 7797 9344
0410 2110 3391 4647 6410 7995 9525
0421 2130 3451 5165 6489 8126 9639
0517 2230 3565 5320 6829 8165 9640
0586 2239 3621 5477 6931 8247 9666
0601 2262 3730 5540 7035 8324 9979
0637 2661 3839 5611 7156 8345
0770 2778 3909 5686 7201 8685
0968 2889 3939 5765 7237 8734
0993 2897 4147 5805 7282 8787
1128 2948 4205 5866 7294 8831

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:18/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 974836
2nd Prize Rs.7000/- 00851
3rd Prize Rs.3500/-
03637 25039 42603 47534 76750
80212 92874 94168 97895 98152
4th Prize Rs.200/-
0026 2116 3099 3127 3799 5917 8844
9142 9431 9585
5th Prize Rs.100/-
0655 1267 3999 4425 4431 5813 6202
7528 7727 8482
6th Prize Rs.50/-
0091 0992 1985 3604 4862 7339 9371
0173 0999 2028 3628 4909 7390 9382
0211 1109 2064 3744 5273 7421 9389
0215 1284 2083 3953 5796 7614 9571
0301 1298 2175 4063 5860 7632 9612
0320 1405 2618 4133 5965 7826 9681
0433 1455 2789 4152 6030 7961 9683
0484 1511 2978 4224 6061 8055 9755
0513 1512 3284 4367 6142 8297 9777
0515 1526 3306 4418 6229 8678 9910
0616 1533 3348 4430 6276 8787
0732 1622 3561 4460 6575 8801
0821 1667 3566 4572 6621 8835
0828 1800 3574 4574 6857 9256
0896 1808 3577 4600 7150 9325

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 782168
2nd Prize Rs.7000/- 37128
3rd Prize Rs.3500/-
10306 11238 19586 44042 53974
58308 59304 85954 86195 95038
4th Prize Rs.200/-
0584 1405 2041 3093 5387 6290 7518
7745 8625 9210
5th Prize Rs.100/-
1214 3615 3925 4347 4358 4579 7119
7856 7879 9367
6th Prize Rs.50/-
0139 1638 3315 4352 5457 7065 9123
0249 1779 3468 4495 5506 7093 9159
0312 1928 3483 4660 5511 7152 9209
0547 2022 3612 4705 5652 7222 9236
0613 2023 3674 4713 5834 7635 9286
0752 2363 3792 4772 5935 7707 9432
0753 2389 3880 4819 6058 7942 9611
0850 2485 3926 4834 6180 7999 9786
0918 2750 3933 4907 6268 8223 9852
1049 2790 4078 4940 6512 8243 9912
1291 2908 4116 4961 6526 8249
1323 2925 4201 4966 6610 8342
1404 3028 4260 5090 6706 8385
1434 3045 4264 5093 6758 8500
1483 3262 4281 5174 6910 8674

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:18/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 745747
2nd Prize Rs.7000/- 26973
3rd Prize Rs.3500/-
16390 21100 23306 25237 27007
35370 35640 50940 53930 61963
4th Prize Rs.200/-
2589 3218 3815 4653 5233 5638 6310
6759 8721 8981
5th Prize Rs.100/-
0189 0229 1381 2465 3864 5679 7222
8069 8426 9331
6th Prize Rs.50/-
0010 1931 3411 4974 6061 7713 9114
0049 2023 3754 4982 6267 7874 9195
0200 2126 3847 4993 6472 8079 9379
0347 2237 3971 5011 6608 8120 9453
0399 2261 4120 5098 6709 8232 9587
0430 2328 4125 5142 6787 8248 9680
0601 2382 4129 5325 7160 8296 9800
0918 2451 4130 5407 7190 8372 9821
1225 2525 4178 5458 7251 8392 9875
1263 2741 4260 5709 7278 8431 9918
1458 2897 4278 5802 7365 8516
1509 2903 4349 5843 7474 8535
1696 3137 4580 5901 7491 8599
1811 3251 4615 5949 7605 8614
1880 3285 4735 5979 7636 9098

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 236691
2nd Prize Rs.7000/- 53540
3rd Prize Rs.3500/-
02084 07388 22966 35695 46620
65083 65908 84399 84563 96800
4th Prize Rs.200/-
1068 2353 2800 3118 3178 3425 3866
4059 7405 9093
5th Prize Rs.100/-
0810 1827 2483 4368 4680 5321 6506
8316 8763 9062
6th Prize Rs.50/-
0036 1541 2824 4405 6244 7731 9526
0185 1548 2859 4485 6352 7961 9637
0187 1602 2868 4502 6403 8027 9682
0270 1696 3022 4691 6418 8134 9708
0276 1786 3032 4798 6428 8321 9713
0500 1813 3169 4882 6755 8341 9720
0570 1881 3174 5198 6777 8642 9813
0641 2000 3312 5352 6921 8727 9826
0879 2091 3350 5468 7299 8918 9876
1024 2119 3395 5474 7327 8921 9978
1122 2230 3666 5534 7443 9091
1184 2272 3670 5566 7523 9251
1201 2587 4111 5701 7542 9359
1249 2674 4158 5873 7550 9502
1540 2714 4364 6146 7722 9524

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:18/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 672324
2nd Prize Rs.7000/- 94542
3rd Prize Rs.3500/-
15860 26529 37663 48522 59120
61359 61841 72733 83339 94109
4th Prize Rs.200/-
0925 1767 2907 3818 4158 6134 6742
7451 7672 8911
5th Prize Rs.100/-
0547 0563 1326 3146 4548 6979 7940
8281 8936 9763
6th Prize Rs.50/-
0077 1631 3562 5147 6468 7371 8823
0136 1684 3643 5181 6489 7413 9095
0155 1910 3655 5399 6566 7426 9135
0279 2070 3661 5616 6692 7646 9227
0316 2076 3965 5665 6865 7895 9276
0562 2108 4046 5738 6966 7954 9342
0700 2120 4077 5741 6978 8036 9451
0718 2167 4083 5801 7008 8079 9513
0884 2248 4129 5825 7015 8234 9586
1074 2477 4377 5854 7175 8253 9591
1246 2599 4445 5919 7225 8388
1427 2683 4489 6110 7229 8419
1495 2796 4602 6239 7294 8461
1558 3330 4841 6350 7304 8621
1561 3447 5091 6443 7329 8781

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 836121
2nd Prize Rs.7000/- 47487
3rd Prize Rs.3500/-
14343 25715 36645 47813 58259
69721 71576 82247 82467 93906
4th Prize Rs.200/-
3582 3947 4729 5058 5863 6296 6578
7341 9546 9907
5th Prize Rs.100/-
1849 3206 4237 4271 4378 6297 6770
7277 8396 9599
6th Prize Rs.50/-
0091 1217 2670 4644 6149 7146 8953
0131 1281 2904 4712 6179 7320 8985
0137 1354 3077 4745 6266 7357 9021
0171 1638 3180 4863 6389 7430 9089
0222 1695 3369 5082 6399 7588 9174
0277 1699 3662 5261 6416 7694 9355
0348 1732 3683 5306 6461 7754 9424
0553 1858 3913 5461 6549 8059 9444
0616 1971 3964 5582 6575 8335 9523
0733 1997 4078 5700 6671 8375 9753
0920 2131 4209 5708 6718 8423
1012 2351 4221 5808 6922 8562
1063 2421 4225 5910 6955 8564
1144 2600 4292 5930 6990 8776
1171 2658 4508 6140 7088 8881

# రెండు ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు ఇసి షెడ్యూల్ విడుదల

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రెండు ఎమ్మెల్యే కోటా శాసనమండలి స్దానాల ఉప ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.ఈ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 25న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్లు దాఖలకు జూలై2 తుది గడువుగా ఎన్నికల సంఘం ప్రకటించింది. నామినేషన్ల ఉపసంహారణకు జూలై5 వరకు గడువు ఉంది.జూలై12న పోలింగ్ నిర్వహించనున్నారు.అదే రోజు ఫలితాలు వెల్లడి కానున్నాయి.సార్వత్రిక ఎన్నికల ముందు వైకాంగ్రెస్ పార్టీకి చెందిన సి.రామచంద్రయ్య, షేక్ ఇక్బాల్‌లు టీడీపీలో చేరారు.దీనిపై వైకాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు మేరకు.వారిద్దరిపై శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు అనర్హత వేటు వేసారు.దాంతో ఈ రెండు స్దానాలకు ఉప ఎన్నిక జరుగనున్నది.ఈ రెండు ఎంఎల్‌సీలు అధికార కూటమి పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం ఉంది.శాసనసభలో అధికార కూటమి పార్టీలకు 164 అసెంబ్లీ సీట్లు ఉంటే, ప్రత్యర్ధి పక్షం వైకాంగ్రెస్ పార్టీకి 11 సీట్లు మాత్రమే ఉన్నాయి.

# పాస్‌పుస్తకాలు,ధృవీకరణ పత్రాలపై ఫొటోలు వేయవద్దు

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయాలు,మీ సేవా కేంద్రాల్లో ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.ప్రభుత్వ పథకాలు ,కార్యక్రమాలకు సంబందించిన లోగోలు,సర్టిఫికెట్లు జారీ చేసు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. పాస్ పుస్తకాలు,ధ్రువీకరణ పత్రాల్లో ఎలాంటి ఫోటోలు,రంగులు,రాజకీయ పార్టీ జెండాలు ఉండేందుకు వీల్లేదని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2019-24 మధ్య పథకాల పేర్లు మార్చామని ఆ మేరకు ఆదేశాలు ఇచ్చినట్లు వెల్లడించింది.గత ప్రభుత్వంలో పథకాలకు ఉన్న పేర్లు తక్షణం తొలిగించాలని సూచించింది. కొత్త పేర్లు ఖరారు చేసేంతవరకు సదరు పథకాల జనరల్ పేర్లను కొనసాగించాలని స్పష్టం చేసింది.

# ఏపీ పీఆర్సీ చైర్మన్ మన్మోహన్‌సింగ్ రాజీనామా

**విజయవాడ,జూన్18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగుల వేతనసవరణకు నియమించి 12వద పీఆర్సీ చైర్మన్,విశ్రాంత ఐఎఎస్‌అధికారి మన్మోహన్‌సింగ్ తన పదవికి రాజీనామా చేసారు.ఉద్యోగులను కేటాయించకపోవడంతో ఆపదవి నుంచి తప్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌కి మంగళవారం లేఖ రాసారు.2023 జూలైలో తనను నియమించినప్పటికి కమీషన్ ఉద్యోగులు లేకపోవడంతో పని ప్రారంభించలేకపోయానని లేఖలో పేర్కొన్నారు.దీంతో పాటు మరి కొన్ని వ్యక్తిగత కారణాల రీత్యా చైర్మన్ పదవి నుంచి తనను రిలీవ్ చేయాలని మన్మోహన్‌సింగ్ కోరారు.

# కష్టాలు వింటూ.. కన్నీళ్లు తుడుస్తూ ..

>> గిరికి చెందిన 70యేళ్ల గుండూరు వెంకట సుబ్బమ్మ తనకు పెన్షన్ మంజూరు చేయించి ఆదుకోవాలని లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి సుందరయ్యనగర్‌కు చెందిన బి.దుర్గాప్రసాద్ తమకు ఇంటిపట్టా ఇప్పించడంతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంగళగిరి 19వ వార్డుకు చెందిన చిల్లపల్లి వీంˆమ్మ తల్లిలేని తన మనవడి చదువుకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.తొలగించిన ఒంటరి మహిళా పెన్షన్‌ను పునరుద్ధరించాలని మంగళగిరి 12వ వార్డుకుచెందిన టి.జయమణి కోరారు.చేనేత కార్మికురాలైన తనకు ఇంటి స్థలం మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరి కొప్పురావు కాలనీకి చెందిన గంజి లత నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.మీ సేవ వ్యవస్థపై ఆధారపడిన వారికి తగినన్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మీ సేవ సంస్థ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.విజయవాడలో నిరసన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1600కేసులను రద్దుచేయాలని ఏపి సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలసి విజ్ఞప్తిచేశారు.ఆయుష్మాన్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయడంతోపాటు,23శాతం వేతన సవరణ,9నెలల జీతాల పెండింగ్ వంటి సమస్యలను పరిష్కరించాలని ఏపిఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.బిటెక్ చదివిన తన కుమార్డుకి ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.దుర్గామల్లేశ్వరీ కోరారు.ఆయా సమస్యలను విన్న నారా లోకేష్ ..సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

# అమరావతికి మాస్టర్‌ప్లాన్

>> నిర్మాణాన్ని ప్రజలకు అంకితం ఇవ్వాల్సి ఉంది. ఎక్కడా రాజీ లేకుండా రాజధాని నిర్మాణ పనుల్లో నిమగ్నం కావాలన్నారు. వీలైనంత ఎక్కువగా రాజధాని నిర్మాణం సమీక్షలు నిర్వహించాలి.సత్వర కార్యచరణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 19-06-2024, బుధవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి ఉ.7.28,
విశాఖ సా.5.22,
వర్జ్యం రా.9.31-11.10,
దు.ఉ.11.51-12.44,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ఇతరుల నుండి సహాయం అందుకుంటారు. శ్రమ ఫలిస్తుంది. సన్నిహితుల నుండి ముఖ్యవిషయాలను గ్రహిస్తారు.

**వృషభం :** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**కర్కాటకం :** ఋణవత్తిడుల నుండి బయటపడతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి చెందుతాయి. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి.

**తుల :** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** దూరప్రాంతాల నుండి వచ్చిన, సమాచారం ఆందోళన కలిగిస్తుంది.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఏ పని చేపట్టినా సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. శ్రమ మీద ఫలితం వేరొక్కరిది.

**కుంభం:** వివాహాది శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**మీనం :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## డా॥సుద్దాల అశోక్ తేజకు ఎక్స్‌రే శ్రీశ్రీ జాతీయ స్థాయి పురస్కారం

**విజయవాడ,జూన్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ గేయరచయిత డా॥సుద్దాల అశోక్ తేజకు ఎక్స్ రే శ్రీశ్రీ జాతీయ స్థాయి పురస్కారం లభించింది.ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో మహాకవి శ్రీశ్రీ 41వ వర్థంతి సందర్భంగా సినీ గేయ కవి డా॥ సుద్దాల అశోక్ తేజ కు ఎక్స్ రే-శ్రీశ్రీ అవార్డు బహుకరణ కార్యక్రమం హనుమంతరాయగ్రంధాలయం లో జరిగింది. ఈ సభకు కొల్లూరి అధ్యక్షత వహించారు. ఈ వివరాలను స్థానిక ఇందిరా నిలయంలో ఎక్స్ రే సంస్థ ప్రతినిధులు మీడియాకు వివరించారు. ముఖ్య అతిధిగా మాజీ మంత్రి దొక్కా మాణిక్యవరప్రసాద్ దీన, హీన జనుల బాధలను శ్రీశ్రీ తన కవిత్వంలో చూపారన్నారు. శ్రీశ్రీ సాహిత్యంలేని చల్లని వెన్నెల, అగ్నిధార సుద్దాల అశోక్ సాహిత్యంలో చూస్తామన్నారు. నేను సైతం పాటు ద్వారా జాతీయ పురస్కారం అందుకోవడం గర్వకారణం అన్నారు. ఈ సభలో నేను సైతం పుస్తకాన్ని ప్రముఖ మానసిక వైద్యులు ఇండ్ల రామసుబ్బారెడ్డి ఆవిష్కరించారు. సభలో సుద్దాల అశోక్ తేజను ఎక్స్ రే- శ్రీశ్రీ అవార్డుతో డా॥యక్కటి సుధాకర్ బాబు, విజయ దుర్గాపావని సత్కరించారు.

# జగన్ రాజీనామా చేసి పులివెందుల ఉప ఎన్నికల్లో పోటీచేయాలి

- ఇవిఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ ఎన్నిక జరపాలని ఇసిని కోరదాం

- జగన్ వ్యాఖ్యలపై టిడిపి నేత బుద్ధా వెంకన్న స్పందన



**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఈవిఎంల వాడకంపై మాజీసిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంగళవారం టిడిపి సీనియర్ నేత బుద్ధా వెంకన్న స్పందించారు. 'గత ఎన్నికల్లో వైఎస్సార్సీకి 151 సీట్లు వచ్చినపుడు అది మీ విజయమా? మాకు 164 సీట్లు వస్తే ఈవిఎంల గురించి మాట్లాడతారా? అని నిలదీశారు. పులివెందులలో రాజీనామా చేసి జగన్ మోహన్‌రెడ్డి ఉప ఎన్నికకు సిద్ధం కావాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ విధానంలో ఉప ఎన్నికల నిర్వహించాలని అందరం కలిసి ఈసీని కోరదామని అన్నారు. జగన్‌కు మొన్న వచ్చిన మెజారిటీ అయినా వస్తుందో? రాదో? చూద్దామని బుద్ధా వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా జగన్ చిలకజోస్యం ఆపాలి.. అని అన్నారు.

# కిలోమీటర్లు విస్తరించిన క్యూలైన్లపై అధ్యయనం

- పర్యవేక్షణకు ప్రత్యేకంగా ఎఇఒ నియామకం - తిరుమలలో అధికారులతో ఇఒ శ్యామలరావు



**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమలకొండపై కిలోమీటర్లు దూరం విస్తరించిన క్యూలైన్లను ఏమేరకు తగ్గించవచ్చనే అంశంపై నిశితంగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు అద్యయనం చేయనున్నారు. ఈ అదనపు క్యూలైన్ల వల్ల సామాన్యభక్తులు అసౌకర్యమేగాక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన తొలిరోజే కను గొన్నారు. భక్తుల కష్టాలను "వార్త" దినపత్రిక మంగళ వారం "తిరుమ లేశుడు ఎంతెంత దూరం" స్వామి ని చేరుకునే సులభ మార్గం ఏమైంది'అనే శీర్షిక తో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై తిరుమలలోనే ఉంటున్న నూతన ఇఒ శ్యామలరావు, జెఇ ఒలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్ఒ నరసింహ కిశోర్, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి సమీక్షించారు. యాత్రికుల రద్దీ అధికంగా ఉండి ,దాదాపు ఐదు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్న క్యూలైన్లను పర్యవేక్షించడానికి వెంటనే ఒక అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(ఎఇఒ)ను ప్రత్యేకంగా నియమించాలని ఆదేశించారు. క్యూలైన్లలో ఉన్న భక్తుల ఆరోగ్యం, అన్నప్రసాదం, శ్రీవారిసేవకు చెందిన అధి కారులతో ఓ బృందం ఏఇఒతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరైన సమాచారంతో దర్శనం కల్పించడానికి కృషి చేయాలని ఇఒ నిర్దేశం చేశారు.

తిరుమలలో స్థానికులకు కేటాయించిన ఇళ్ళు, దుకాణాలు, హోటళ్ళు ,జనతాక్యాంటీన్లు పరిశీలించి యాత్రికులకు వడ్డించే తినుబండారాల ఖరీదు, బయట బోర్డులపై ప్రదర్శించిన ధరలను పరిశీలించారు. శిలాతోరణం వద్ద ఉన్న క్యూలైన్లు, నారాయణగిరి అతిదిభవనాలు ,శేషాద్రినగర్ కాటేజీలను ఆయన పరిశీలించారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి మెట్టుమార్గంలో దివ్యదర్శనం టోకెన్లు స్కానింగ్

- తరచూ వసతి గృహాలు తీసుకునేవారి జాబితా సిద్ధంచేయాలి: టిటిడి ఇఒ శ్యామలరావు

**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కాలి నడకన తిరుమలకు శ్రీవారిమెట్టుమార్గంలో నడచివచ్చే భక్తుల సౌకర్యార్థం జారీచేసే దివ్యదర్శనం టోకెన్లు స్కానింగ్‌ను 1200వ మెట్లువద్ద పున:ప్రారంభానికి చర్యలు తీసుకునేదిశగా టిటిడి అడుగులు వేస్తోంది. దీనిపై మంగళవారం టిటిడి నూతన ఇఒ జె.శ్యామలరావు, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమి,సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులతో కలసి తనిఖీలు చేశారు. అంతేగాక తిరుమలలో దర్శనాలు పొందుతున్న ఏపిఎస్ఆర్టీసి, పర్యాటకశాఖ టిక్కెట్లు దుర్వినియోగం జరగకుండా చూడాలని విజిలెన్స్ విభాగాన్ని ఆదేశించారు. తరచూ వసతి గృహాలు తీసుకుంటున్న వారి జాబితా సిద్దం చేయాలని, భక్తుల సౌకర్యాలను దుర్వినియోగంచేస్తూ పదేపదే గదులు తీసుకుంటున్న దళారులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇఒ విజిలెన్స్ అధికారులకు ఆదేశాలిచ్చారు. నారాయణగిరి షెడ్‌ల వద్ద కూడా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లాగా ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డులను భక్తుల సమాచారం కోసం ప్రదర్శించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## తెలుగు రాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

తెలంగాణ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, సినీ దర్శకుడు త్రివిక్రమ్





**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి తెలంగాణా మంత్రి తుమ్మలనాగేశ్వరరావు, సినీదర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కుటుంబంతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు . టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు ఎండల నుంచి కూల్‌పెయింట్‌తో ఉపశమనం

**తిరుమల,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి కాలంముగిసిపోయినా...వాతావరణంలో మార్పులతో సూర్యుడు ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతుండటంతో భక్తులకు ఎండవేడి నుంచి ఉపశమనానికి తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఆలయం ముందు భాగం, పరిసరాల్లో ,ఆలయ మాఢ వీధుల్లో తెల్లని కూల్‌పెయింట్ వేయిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం వైట్‌కూలింగ్ పెయింట్ పనులు వెంటనే చేపట్టాలని ఇఒ శ్యామలరావు ఆదేశించారు. శ్రీవారి ఆలయం, బేడి



ఆంజనేయస్వామి ఆలయం, వాహన మండపం, రాంభగీచ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైట్‌కూల్‌పెయింట్‌తో భక్తులు నడిచేలా చూడనున్నారు. ఎండవేడిమినుంచి ఉపశమనం కలిగించేలా చూడనున్నారు.

# తాడేపల్లి ప్యాలెస్ ఫర్నిచర్ ఎప్పుడు అప్పగిస్తారు?

- ఇవిఎంలపై మాజీ సిఎం వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ కౌంటర్



**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల తీరుపై, ఈవిఎంలపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ స్పందించారు.ఈమేరకు లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 2019 ఎపి అసెంబ్లీ ఎన్నికల్లో మీరు గెలిస్తే ఈవిఎంలు బాగా పనిచేసినట్టు, 2024లో మీరు ఓడిపోతే ఈవిఎంలపై నింద మోపుతారా? అని నిలదీశారు. ఈమేరకు ఎక్స్ లో పోస్టు పెట్టారు. పాలనలో మీ వైఫల్యాలతోనే ప్రజలు మిమల్ని తిరస్కరించారు.అంటూ జగన్ చేసిన ట్వీట్‌కు కౌంటర్‌గా లోకేష్ మరో ట్వీట్ పెట్టారు. 2019లో ఎపి అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈవిఎంలు బాగా పనిచేస్తున్నాయని చెప్పారు కదా జగన్ అని పేర్కొన్నారు. మరి ఇపుడేమైంది.. ప్రజాస్వామ్యం అంటే మీకు ఎలర్జీ అని పేర్కొన్నారు. మీరు ప్రజల హక్కులు పరిరక్షించటానికి అంకితమైన సంస్థలు, వ్యవస్థలు క్రమ పద్ధతిలో నాశనం చేశారన్నారు. ఏళ్ల తరబడి ఎపి ప్రజలు సమష్టిగా నిర్మించిన వాటిని ఒక్క దెబ్బతో కొట్టిపారేశారని పేర్కొన్నారు. సిఎంగా ప్రభుత్వ సంస్థలను, వ్యవస్థలను నాశనం చేశారని పేర్కొన్నారు. మీరు ప్రజల హక్కులను హరించారని, తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టుకున్న ప్రభుత్వ ఫర్నిచర్ ఎపుడు వెనక్కు పంపుతున్నారో చెప్పాలని అన్నారు.

పేదల పేరు చెప్పి మీరు రుషికొండలో రూ.560 కోట్లతో ప్యాలెస్‌నెలా నిర్మించుకున్నారు? అని ప్రశ్నించారు.. రాష్ట్ర ప్రజానీకం ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అడుగుతున్నారని లోకేష్ పేర్కొన్నారు. ప్రజలు ఎందుకు మిమ్మల్ని పూర్తిగా తిరస్కరించారో ఆలోచించి అంగీకరించండి...అంటూ మంత్రి లోకేష్ 'ఎక్స్' వేదికగా నిలదీశారు.

# తిరుమల నుంచే రాష్ట్రంలో ప్రక్షాళన మొదలైంది

- ధర్మారెడ్డి రిటైర్‌మెంట్, కరుణాకరరెడ్డి రాజీనామా చేస్తే శుద్ధపూసలు అయిపోతారా?

- శ్రీవాణి ట్రస్టుల పేరుతో.. సమరత సేవా ట్రస్టుకు నిధుల పేరుతో దోపిడీ

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

**అమరావతి, జూన్18, ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి రాజీనామా చేసినా, ఈవో ధర్మారెడ్డి రిటైర్ అయినా.. చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేరని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. ఉన్న నిర్మాణాలు కూల్చి కమీషన్లు దండుకోవటానికి కొత్త నిర్మాణాల పేరుతో కుయుక్తులు పన్ని వందల కోట్లు కొల్లగొట్టారని ధ్వజమెత్తారు. 2023-24లో టిటిడి ఇంజనీరింగ్ బడ్జెట్ రూ.300 కోట్లు మాత్రమే ఉండగా సెప్టెంబర్‌లో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన భూమన కరుణాకర్‌రెడ్డి మూడు నెలల్లోనే రూ.1233 కోట్ల పనులకు అనుమతి ఇచ్చారన్నారు. భారీ అక్రమాలకు తెరతీశారన్నారు. జగన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డి, సుబ్బారెడ్డి దుర్మార్గపు ఆలోచనలతో కాంట్రాక్టులు కట్టబెట్టి కమీషన్లు దండుకున్నారని అన్నారు. ఓడిపోతామనే తెలిసి బడ్జెట్‌ను రూ.1772 కోట్లకు పెంచి దోచుకున్నారన్నారు. శ్రీవాణి సేవలో సమరత సేవ ట్రస్టుకు ఇచ్చిన రూ.32 కోట్ల మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. కోస్టల్ రెగులేషన్ జోన్



నిబంధనలకు వ్యతిరేకంగా నేషనల్‌గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు ఉన్నప్పటికీ నవీ ముంబైలోని మడ అడవుల్లో శ్రీవారి గుడి ఎందుకు కడుతున్నారని ప్రశ్నించారు. నూతన ఇవోగా శ్యామలరావు నియామకం జరిగిందని,

ప్రభుత్వానికి మా వినతి ఏంటంటే.. ఐదేళ్ల ధర్మారెడినడ లీలలన్నీ డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీతో తేలే విషయాలు కావన్నారు. ఎందుకంటే ప్రతిఅవినీతికి మూల లాలు చాలా పొడవుగా ఉన్నాయన్నారు. అందుకని ధర్మా రెడ్డిని రిలీవ్ చేయకుండా, ఆయన హయాంలో జరిగిన అన్ని విషయాలపై న్యాయ విచారణకు ఆదేశించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని విజయ్ కుమార్ పేర్కొన్నారు.

## మొగలిచర్ల దత్తాత్రేయ మందిరంలో 22న మహామృత్యుంజయ హోమం

**తిరుపతి,జూన్ 18ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్టమాస పౌర్ణమి పర్వదినం సందర్భంగా 22వతేదీ శనివారం నెల్లూరుజిల్లా లింగసముద్రంమండలం మొగలిచర్లలోని వదూత దత్తాత్రేయమందిరంలో మహామృత్యుంజయ హోమం నిర్వహిస్తున్నారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేక సహిత హోమం జరుపబడుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తల పవనినాగేంద్రప్రసాద్ తెలిపారు. భక్తులు ఈ హోమంలో ప్రత్యక్షంగా ,పరోక్షంగా పాల్గొనవచ్చన్నారు.

ప్రత్యక్షంగా హోమంలో పాల్గొనదలచిన భక్తులు 22వతేదీ ఉదయం 8గంటలకు మొగలచర్లలోని మందిరం వద్దకు చేరుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు భక్తులు 9908973699, 9948742865 నంబర్లకు సంప్రదించాలని ప్రసాద్ కోరారు.

# శివయ్యఆలయంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి



స్వామిని దర్శించుకున్న తెలంగాణ ఉపముఖ్యమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కుటుంబసభ్యులు

**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. మంగళవారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చారు.వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో వేదపండితులతో ప్రోటోకాల్ ఎఇఓ సతీష్‌మాలిక్ స్వాగతం ఏర్పాట్లుచేసారు.స్వామి అమ్మవార్ల ఆలయాల్లో అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.కాగా మృత్యుంజయ ఆలయం వద్ద వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించిన స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. ఏర్పాట్లును పిఆర్ఓ నాగభూషణం నాయక్,రవి,శ్రీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, సిఎస్ఓ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు.

# 'నిజం గెలవాలి'లో నాడు ప్రజల బాధలు చూశా

- నేడు రాష్ట్రంలో ప్రజలు తామే గెలిచామన్న సంతోషం చూస్తున్నా: భువనేశ్వరి

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ,నాడు 'నిజం గెలవాలి' కార్యక్రమంలో ప్రజల ఆవేదన, బాధలు విన్నానని, ఇబ్బందులు తెలుసుకున్నానని, ఆణచివేతను అర్థం చేసుకున్నానని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నేను కోరుకున్నట్టుగానే అద్భుతమైన ప్రజాతీర్పుతో ప్రజాపాలన మొదలైందని తెలిపారు. ఈ రోజు రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రజలు తామే గెలిచామన్నంత సంతోషంలోఉన్నారని పేర్కొన్నారు. స్వేచ్ఛగా మాట్లాడుతున్నారని భువనేశ్వరి ప్రకటన చేశారు. తమ అభిప్రాయాలు చెప్పగలుగుతున్నారని అన్నారు. నాడు జరిగిన అన్యాయాలను నిర్భయంగా ప్రస్తావిస్తూ. తాము పడిన క్షోభపై గళం విప్పుతున్నారని భువనేశ్వరి పేర్కొన్నారు. నాడు అశాంతితో బతికిన ప్రజల మనసులు నేడు తేలికపడ్డాయన్నారు. మహిళలు తమ రక్షణపై , తల్లులు తమ బిడ్డల భవిష్యత్‌పై ధైర్యంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశలు మళ్లీ చిగురిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది నా మనసుకు ఎంతోసంతోషాన్నిచ్చిందని, ఇక ప్రజలకు అంతా మంచే జరుగుతుందని భువనేశ్వరి ప్రకటన చేశారు. 'కూటమి' ప్రభుత్వంలో ఎన్ సిబిఎన్ పాలనలో అమరావతి రాజధానిగా మళ్లీ గర్వంగా నిలబడుతుందని అన్నారు. రాజధాని రైతుల పోరాటాలు ఫలించి వారి జీవితాల్లో చీకట్లు తొలగిపోయాయని తెలిపారు. చంద్రబాబు దీక్ష, పట్టుదలతో జీవనాడి పోలవరం సవాళ్లను, విధ్వంసాన్ని అధిగమించి మందడుగు వేస్తుందన్నారు. 5 కోట్ల రాష్ట్ర ప్రజల భాగస్వామ్యంతో ప్రతి వర్గానికి, ప్రతి ప్రాంతానికి మంచిచేయాలనే చంద్రబాబు సంకల్పం నెరవేరుతుందన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన పార్టీ కార్యకర్తలకు గౌరవం దక్కుతుందన్నారు. ప్రజలే సుప్రీం అని చాటి చెప్పిన తిరుగులేని తీర్పుతో ఇక కౌరవ



సభ స్థానంలో గౌరవ సభ కొలువు దీరుతుం దన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందనే పూర్తి నమ్మకం తనకుందని తెలిపారు.అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు వెళ్లిన సిఎం చంద్రబాబునాయుడు ఫొటోలను భువనేశ్వరి మంగళవారం ట్వీట్ చేశారు.

## షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి..జూన్ 18 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయ త్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతు న్నాయి. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి పట్టణం లోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధం గా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకా ళహస్తీశ్వరా లయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయ స్వామి ఆలయంలో విశేషా భిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరు వీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే,విభూది, గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టి ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు. షణ్ముఖ శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురు కుల్స్ కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుము ఖాలతో వెలసి దర్శనమి స్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోప తండాలుగా కదలి వస్తున్నారు.

# ప్రపంచ వ్యాప్తంగా పేపర్ బ్యాలెట్లనే ఉపయోగిస్తున్నారు

- ఇవిఎంలను వాడటం లేదు: మాజీ సిఎం జగన్ కొత్త పాట

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో ఎన్నికల తీరుపై మాజీ సిఎం, వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి తాజాగా మంగళవారం స్పందించారు. ప్రజాస్వామ్య దేశాల్లో బ్యాలెట్ల ద్వారానే ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఈమేరకు ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియల్లో అభివృద్ధి చెందిన అన్ని ప్రజాస్వామ్య దేశాలు పేపర్ బ్యాలెట్‌లను ఉపయోగిస్తున్నాయని, ఈవి ఎంలను వాడటం లేదని అన్నారు. 'మన ప్రజాస్వామ్యం నిజమైన స్ఫూర్తిని గుర్తుచేస్తూ మనం కూడా పేపర్ బ్యాలెట్స్ దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. కాగా జగన్ వ్యాఖ్యలకు



ఎక్స్‌వేదికగా టిడిపి, జనసేన నేతలు కౌంటర్ ఇచ్చారు. జరిగిన న్యాయం కన్పించాలని ఏవిధంగానైతే కోరుకుంటామో. అలాగే ప్రజాస్వామ్యం పటిష్టంగా కన్పించాలని పేర్కొన్నారు.

# గెలిస్తే తన గొప్ప.. ఓడితే ఇవిఎంల తప్పా?

- ఇకనైనా జగన్ పరనింద మానుకోవాలి: సోమిరెడ్డి

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈవిఎంలపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంగళవారం టిడిపి నేతలు స్పందించారు. పార్టీ సీనియర్‌నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ, ఎపి ఎలాన్ మస్క్‌లా జగన్ మాట్లాడుతున్నారని అన్నారు. గెలిస్తే తన గొప్ప. ఓడితే ఈవిఎంల తప్పా? అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో గెలిచినపుడు జగన్ ఏం మాట్లాడారో గుర్తు చేసుకోవాలని కోరారు.

# పొన్నాలమ్మకు పొంగళ్లు: పానగల్ గంగమ్మకు సారె



**శ్రీకాళహస్తి,జూన్ 18 ప్రభాతవార్త** పానగల్‌లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం ఉదయం నుంచి పొన్నాలమ్మకు పొంగళ్ళను చుట్టుపక్కల ఏడు గ్రామాలకు చెందిన మహిళలు చెల్లించుకున్నారు.అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు.కాగా శ్రీకాళహస్తీశ్వరాల యం తరఫున గ్రామదేవత పొన్నాలమ్మకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వి నాగేశ్వరరావు వారి సిబ్బంది 'సారెను' అందించారు. దాంతో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి.ఆదివారం రాత్రి చాటింపుతో జాతర సంబరాలు చోటు చేసుకు న్నాయి. శ్రీకాళహస్తిలో అంతర్భాగమె న పానగల్‌లో జాతరకు ఎంతో ప్రాధానత్య ఉంది. మంగళవారం ఉదయం విశేష సంఖ్యలో పొన్నా లమ్మ ఆలయం నందు పొంగళ్ళు పెట్టారు. మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఏడాది జాతరను కొత్తగా ఎన్నుకున్న గుణశేఖర్ సారధ్యం లోనియువ కమిటి నిర్వహిస్తుంది. ప్రత్యేకత సంతరింపజే యాలని భావిస్తున్నారు. తూర్పు మండలాల్లో వేసవి సందర్భంగా గ్రామాల్లో జాతర, పొంగళ్ళు, పాండురంగ స్వామి తిరునాళ్ళు సంబరాలు చోటు చేసుకు న్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని ఏడుగంగ మ్మల జాతర మా త్రం మంచుకాలం వస్తుంది. మిగిలిన గ్రామాల్లో జాతర్లు పొంగళ్ళు నిర్వహిం చటం ఆన వాయితీ. ఈ నేపధ్యంలో మంగళ వారం రాత్రి నుంచి పలు గ్రా మాల్లో జాతర సంబరాలు చోటు చేసుకు న్నాయి. శ్రీకాళహస్తిలోని పానగల్ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ గ్రామ దేవతకు చుట్టుపక్కల ఏడు గ్రామాల నుంచి మహిళా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకో వటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మంగళవారం పొన్నాలమ్మ ఆలయంలో మహిళల సందడి చోటు చేసుకుంది. మంగళవారం రాత్రి నుంచి పానగల్‌లో జాతర సంబరాలు చోటు చేసు కున్నాయి. వేలాది మంది మహిళలు చుట్టు పక్కల గ్రామాల నుంచి తరలి వచ్చి పొన్నాలమ్మకు పొంగళ్ళు పెట్టారు. కోళ్ళను బలి ఇచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బంధువుల్ని స్నేహితుల్ని విందు, వినోదాలకు ఆహ్వా నించారు. యువకులు పానగల్ జాతరను ఘనంగా నిర్వహించుటకు తీర్మానించి చేపట్టారు. గ్రామంలో విద్యుత్ దీపాల కాంతులతో కళ కళ లాడుతుంది.


VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No. | Tender Notice No. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 2/2024-25/EE-I/VMRDA, Dt. 18-06-2024 | Rs.54,69,716/- | 21-06-2024 by 1.15 PM |

For details logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

19-6p6exHMNWJQE.qxd:19-6p6exHMNWJQE.qxd 1/1/02 5:57 AM Page 1



# ప్రజాతీర్పు వ్యతిరేకంగా వచ్చినప్పుడు ఇవిఎంలపై జగన్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

### టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, ఫర్నిచర్ చోరుడు వైఎస్ జగన్మోహనరెడ్డి : ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్



టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్

**జగ్గయ్యపేట, జూన్ 18, ప్రభాతవార్త :** ప్రజాతీర్పు వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు ఇవిఎంలపై జగన్మోహనరెడ్డి వ్యాఖ్యలు చేయటం హాస్యాస్పదమని టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఫర్నిచర్ చోరుడు వైఎస్ జగన్మోహనరెడ్డి అంటూ ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజమెత్తారు. మంగళవారం నేతలు మీడియాతో మాట్లాడారు. ఎంఎల్‌ఏ రాజగోపాల్ మాట్లాడుతూ అత్యధిక స్థానాల్లో తాను గెలిచినప్పుడు ఇవిఎంల పనితీరులపై పెదవి విప్పని జగన్‌రెడ్డి ఇప్పుడు ప్రజల్ని తప్పుదారి పట్టించేందుకు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఆడలేక మద్దెలోడు అన్న చందాన జగన్‌రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. రూ.560 కోట్ల రూపాయలతో రుషికొండపై నిర్మాణాలు చేయటం గురించి ప్రజలే విమర్శిస్తున్నారన్నారు. ప్రజావేదికను అధికారంలోకి రావటంతోనే కూల్చివేసిన జగన్‌రెడ్డి నేడు రుషికొండపై విలాసవంతమైన నిర్మాణాలు చేయటం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతూ తాను మాత్రం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని తన ఇష్టం వచ్చినట్లు వ్యయం చేయటాన్ని ఎవ్వరూ సమర్ధరించరన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ నాశనం చేశారని, చంద్రబాబు నాయుడు వ్యవస్థలను గాడిలోపెట్టటం, పోలవరం ఆంధ్రప్రదేశ్ రైతులకు జీవనాడి వంటిదని, ఈప్రాజెక్టును పటిష్టంగా నిర్మించి రైతులకు అంకితం చేస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొమ్ముతో కొనుగోలుచేసిన ఫర్నిచర్‌ను కూడా వదలకుండా చోరీచేయటం, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజాధనాన్ని లూటీ చేసినా అవి చాలవన్నట్లు ఫర్నిచర్‌ను కూడా దొంగతనం చేయటం దిగజారుడుతనమని ఎన్‌టిఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ తీవ్ర ఆరోపణలుచేశారు. తాను ఓడిపోయిన తర్వాత జగన్‌రెడ్డికి ప్రజాస్వామ్య విలువలు గుర్తుకు వచ్చాయా అంటూ జగన్‌మోహనరెడ్డి వ్యాఖ్యానానికి రఘురామ్ ట్వీట్‌చేశారు. రాష్ట్ర ప్రజలు నిన్ను మనిషిగా కూడా లెక్కవేయడం లేదని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని మనిషిగా మారుతావని ఆశిస్తున్నానంటూ జగన్‌కు ట్యాగ్ చేసి వీడియోను రఘురామ్ పోస్టుచేశారు. జగన్‌రెడ్డి ఇంట్లోని ఫర్నిచర్, విలువైన వస్తువులను ప్రభుత్వానికి లెక్కచెప్పాలని డిమాండ్‌చేశారు. అధికారంలో ఉండగా తాడేపల్లి క్యాంపు కార్యాలయాన్ని సచివాలయ ఫర్నిచర్‌తో నింపేసిన జగన్‌రెడ్డి తన పదవి ఊడిపోయాక తన వద్దగల ప్రభుత్వ ఫర్నిచర్‌ను తిరిగి ప్రభుత్వానికి అప్పగించకుండా సొంతింట్లో సకల సౌకర్యాలు అమర్చుకుని ప్రజాధనాన్ని లూటీ చేశారని ధ్వజమెత్తారు. దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ తన వద్ద ప్రభుత్వ ఫర్నిచర్ ఉన్నదని, దాన్ని తీసుకువెళ్ళాలని, లేకుంటే వాటి విలువ కడితే అంత డబ్బు తాను చెల్లిస్తానని లేఖరాస్తే, లేఖను పక్కనపెట్టి ఫర్నిచర్‌ను దొంగతనం చేశారని నిందలువేసి, కేసులు కట్టి వేధింపులకు గురిచేసి చివరికి ఆత్మహత్య చేసుకునేలా చేసిన జగన్మోహనరెడ్డి ఇప్పుడు కోట్లాది రూపాయల విలువైన ఫర్నిచర్‌ను సిగ్గులేకుండా తనవద్దే ఉంచుకోవటం నీచాతినీచమని విమర్శించారు. జగన్ క్యాంపు నివాసానికి సెక్యూరిటీ, ఫర్నిచర్ రూపేణా రూ.15.65 కోట్ల ప్రజాధనాన్ని వ్యయంచేసి లూటీచేశారని అన్నారు. చేసిన తప్పును ఒప్పుకుని ఫర్నిచర్‌ను తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలని ఆయన డిమాండ్‌చేశారు.



టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన పల్లా శ్రీనివాసరావు యాదవ్

# పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వారధి మీరే

- మీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షునిగా కీలక బాధ్యతలిచ్చాం
- సీనియర్ల సూచనలు, జూనియర్ల మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి
- రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావుతో అధినేత చంద్రబాబు

**అమరావతి, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిపక్షంలో ఉన్నపుడు ఐదేళ్లుగా పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా నియమితులైన పల్లా శ్రీనివాసరావు నుద్దేశించి సిఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షునిగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లిలోని సిఎం చంద్రబాబును రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిఎం చంద్రబాబు మాట్లాడారు. నమ్మకంతో అతిపెద్ద బాధ్యత నీకు అప్పగించామని, సమర్ధంగా నిర్వహించాలన్నారు. అధికారంలో ఉన్నపుడు ప్రతికార్యకర్తను దగ్గర చేర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ తగు గౌరవం కల్పించాలన్నారు. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలని అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల నుంచి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలన్నారు. జాతీయ అధ్యక్షునిగా పార్టీ పరంగా, ముఖ్య మంత్రిగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటానని అన్నారు. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి, ప్రభుత్వానరికి మధ్య వారధిగా నిలవాలన్నారు. పార్టీపరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తానని చంద్రబాబు తెలిపారు. సీనియర్ల సూచనలు, జూనియర్లు, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. వచ్చే నెల నుంచి పార్టీమెంబర్‌షిప్ డ్రైవ్‌కూడా పున: ప్రారంభించాలని అన్నారు. వీలైనంత త్వరగా నామినేటెడ్ పదవుల్లో పనిచేసి కార్యకర్తల్ని నియమించి గౌరవించాలన్నారు.

అదే సమయంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడికి తగిన గుర్తింపు ఇవ్వాలని సిఎం చంద్రబాబు సూచించారు.

టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్యే నారాలోకేష్‌ను టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనకంటే పెద్ద బాధ్యత మీపై ఉంచారని, మంత్రి లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్త నుంచి నాయకుల వరకు అందరికీ తోడుగా నిలవాలని పేర్కొన్నారు.

## గృహనిర్మాణాలను సత్వరమే పూర్తిచేయాలి: మంత్రి సారధి

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నిర్మాణదశలో ఉన్న గృహాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబందాలశాఖ మంత్రి కె.పి.సారధి అధికారులను ఆదేశించారు. మంగళవారం విజయవాడలోని గృహ నిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణదశలో ఉన్న గృహాలను పరిశీలించి, వాటి స్థితిగతులను తెలుసుకోవాలని సూచించారు. ఈగృహాలను సత్వరమే పూర్తిచేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్దిదారులు ఇబ్బందులు తెలుసుకుని వాటిని సరిచేయాలన్నారు. గృహనిర్మాణాలను పూర్తి చేసేందుకు తగిన సిబ్బందిని నియమించుకోవాల్సి ఉందన్నారు. ఇతర శాఖలో పనిచేస్తున్న సిబ్బందిని డిప్యూటేషన్‌పై తీసుకురావటంతోపాటు, రిటైర్ అయిన సిబ్బందిని, తాత్కాలిక పద్దతిలో కొత్తవారిని



నియమించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. సిబ్బంది నియామకంపై నివేదిక రూపొందిస్తే ముఖ్యమంత్రితో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఆప్షన్-3 కింద నిర్మాణలు చేపడుతున్న గుత్తేదారులతో సమావేశం నిర్వహించి సత్వరమే గృహనిర్మాణాలు పూర్తయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో గృహనిర్మాణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజేయ్‌జైన్, ప్రత్యేక కార్యదర్శి మహమద్ దివాన్ మైదెన్, మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా, తదితరులు పాల్గొన్నారు. మంత్రిగా బాద్యతలు చేపట్టిన తరువాత తొలిసారి కార్యాలయానికి వచ్చిన సారధికి అధికారులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు.

## కేజీహెచ్‌లో అగ్నిప్రమాదం తప్పిన ప్రాణాపాయం

**విశాఖ క్రైం- ప్రభాతవార్త** ప్రముఖ కింగ్ జార్జి ఆసుపత్రిలో సోమవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. సీఎస్ఆర్ బాక్ మూడో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెల రేగాయి. అయితే దట్టంగా పొగ అలము కోవడంతో వెంటనే సిబ్బంది అప్రమత్త మయ్యారు. సిబ్బంది రోగులను హుటాహుటిన పక్క వార్డుకు తరలించారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. సీఎస్సార్ బ్లాక్ ఐసియూ వార్డులోని వెంటిలేటర్ బ్యాటరీ పేలడంతోనే ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారు. రాత్రి విధుల్లో ఉన్న వైద్యులు హుటాహుటిన అక్కడికి చేరుకుని వార్డులో ఉన్న ఏడుగురు రోగులను పిల్లలు, సర్జికల్ ఐసియూకి తరలించారు. తర్వాత వెంటిలేటర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. అగ్ని మాపక శాఖ అధికారులు వచ్చే సరికి మంటలు అదుపులోకి వచ్చాయి. కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డా.శివానంద ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ రోగులందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు.

## విజయవాడలో యువ రచయితల సమ్మేళనం

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** ఈఏడాది చివరల్లో విజయవాడలో యువరచయితల సమ్మేళనం నిర్వహించనున్నట్లు కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గుత్తకొండ సుబ్బారావు, ప్రధానకార్యదర్శి డాక్టర్ జివి.పూర్ణచందులు ఓప్రకటనలో తెలిపారు. యువతీ యువకుల్లో సాహిత్యాభిమాన్ని, భాషాభిమానాన్ని పెంపొందించే లక్ష్యంతో డిసెంబర్ 28, 29తేదీల్లో జరిగే ఈసభల్లో 40ఏళ్ళలోపు వయసున్న యువరచయితలకు కార్యశాల నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యశాలలో యువరచయితలకు పద్యరచన, వచన కవిత, కథా, నవలా రచన, గేయాలు, గజల్స్, నాటకరచన, వ్యాసరచన, పరిశోధన తదితర అంశాలపై శిక్షణనిస్తామన్నారు. యువరచయితల సమ్మేళనంలో అన్ని వయసుల వారు పాల్గొనవచ్చని తెలిపారు. ఇందులో పాల్గొనేవారు రూ.500రుసుముగా చెల్లించాలన్నారు. ఈసమ్మేళనంలో పాల్గొనే వారికి రెండురోజులపాటు అల్పాహారం, భోజనం అందిస్తామన్నారు. విద్యార్థులకు ప్రవేశం ఉచితమని చెప్పారు. ఆసక్తికల రచయితలు 9391238390లో సంప్రదించాలని సూచించారు.

## దుర్గమ్మ ఆలయంలో నిత్యాన్నదానానికి విరాళం

**ఇంద్రకీలాద్రి, జూన్ 18, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్న దాన పథకానికి విశాఖ పట్నానికి చెందిన సాథనాల హిమవర్షిణి, మరియు కుటుంబసభ్యులు రు. 1,00,000ల విరాళాన్ని మంగళ వారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏరా ్పట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు.



రాత్రిపూట అన్నప్రసాద పంపిణీలో భక్తులతో ముచ్చటిస్తున్న ఇఓ

**- గానామృతంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా మంగళవారం నెల్లూరుకు చెందిన గానం అకాడమి కి చెందిన మల్లాది అనూష బృందం గానామృతంతో దుర్గమ్మకు నీరాజనం పలికారు. వర్ణం వసంత, శివానంద కామవర్ధిని, సరసీరుహాసన, సుధామయి, భోశంభో వంటి కీర్తనలను వీనుల విందుగా గాత్రకచేరి సాగింది. రాయప్రోలు సుబ్రహ్మణ్యం వయోలిన్, రామాలయం ఈశ్వర్‌పాయ్ మృదంగం, సురభి సంగీత్ సౌరభ్ కీబోర్డుతోనూ సహకరించారు.

**- అన్నప్రసాద పంపిణీపై భక్తులతో ముచ్చటించిన ఇఓ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యం రాత్రిపూట కూడా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో

ఇఓ కెఎస్ రామారావు మంగళవారం పాల్గొని భక్తులతో ముచ్చటించారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బాలురను రక్షించిన బాలల సంరక్షణాధికారి

**నెల్లూరు టౌన్, జూన్ 18, ప్రభాతవార్త** నెల్లూరు రైల్వేలైన్ మార్గం గుండా వెస్ట్ బెంగాల్ నుంచి కాట్పాడికు వెట్టిచాకిరి చేయించేందుకు అక్రమంగా ఐదు మంది బాలలను రైలులో తరలిస్తుండగా నెల్లూరు స్టేషన్‌లో రైలు ఆపి ఐదు మంది బాలలను జిల్లా బాలల సంరక్షణ అధికారి బి.సురేష్ స్వాధీన పరుచుకున్నారు. సేకరించిన సమాచారం మేరకు మంగళవారం ఈ సమాచారం జిల్లా బాలల సంరక్షణ అధికారి సురేష్‌కు చైల్డ్ లైన్ ద్వారా సమాచారం అందింది. వేణు వెంటనే ఆయన తన సిబ్బందితో కలిసి నెల్లూరు రైల్వే అధికారులు సహాయంతో ఐదు మంది బాలలను గుర్తించి స్వాధీనపరుచుకున్నారు. మంగళవారం వెస్ట్ బెంగాల్ నుండి తమిళనాడు రాష్ట్రం కాట్పాడికు వెళ్లే రైలులో 5 మంది బాలల్లో ఇద్దరు వెస్ట్ బెంగాల్‌కి చెందిన వారు కాగా ముగ్గురు ఒరిస్సా రాష్ట్రానికి చెందినవారుగా గుర్తించారు. నెల్లూరు ఆర్పిఎఫ్ సహకారంతో నెల్లూరు రైల్వే స్టేషన్‌లో రైలును ఆపి అక్రమంగా తరలిస్తున్న ఐదు మంది బాలలను గుర్తించి పట్టుకోవడం జరిగింది. సంజర్, బెరా, శిబ్బు ప్రసాద్ బేర, పుబ్బి ఆసుకర్‌దాస్, ముఖోష్ హోసాద, శిల్ అసాద్‌లు గుర్తించారు. ఈ ఐదు మంది సొంత ప్రాంతాలు వెస్ట్ బెంగాల్ మరియు ఒరిస్సా రాష్ట్రాలు, సుబేదేద్ సింగ్, జి.పెరుమాళ్ ముఠా రోజు కూలి నిమిత్తం ఈ ఐదు మంది బాలలను తీసుకొని బేల్దారు పనిలో పెట్టుకొని రోజుకు కూలి రూ.300లు చొప్పున మాట్లాడి తీసుకొని వెళ్లి



కాట్పాడిలో పని చేపించుకుంటున్నారు. బాలలు అక్కడికి వెళ్లి సెంట్రింగ్ పనులు చేస్తామని తెలిపారు. నెల్లూరు ఆర్‌పీఎఫ్ ఈ మేరకు కేసు నమోదు చేసి ఐదు మంది బాలలను నెల్లూరు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరిచి చైల్డ్, పోలీసు హోమ్(క్యాప్)లో చేర్పించారు.

## స్వరూపానంద సెక్యూరిటికి మంగళం

### స్వామి భద్రతకు నెలకు రూ.20 లక్షల ప్రభుత్వ ధనమా? రాష్ట్రంలో పేరున్న, ఆదరణ ఉన్న స్వాములకు లేని భద్రత ఈయనకెందుకు? పోలీసు పికెట్ తొలగింపునకు ఆదేశాలు

**విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త** ఆధ్యాత్మిక స్వామిగా గాక రాజకీయ స్వామిగా పేరుగాంచిన చినముషిడివాడ శారదాపీఠం స్వరూపానందకు వైసీపీ ప్రభుత్వం కల్పించిన కేటగిరి స్థాయి భద్రత తొలగిపోనుంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆస్థాన గురువుగా పేరుపడిన స్వరూపానంద వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ రేంజ్లో రెచ్చిపోయారు. ఆయన అక్రమాలు అన్యాయాలపై విచారణకు సిద్ధమవుతున్న కూటమి ప్రభుత ్వం అందులో భాగంగా ముందుగా భద్రతను తొలగించనుంది. నలుగురు గన్‌మేన్లు, ఆరుగురు సిబ్బందితో పికెట్ రాజు తలచుకుంటే.. అన్నట్టుగా జగన్ ప్రభుత్వంలో ఎచ్చులకు పోయి నలుగురు గన్‌మేను ్లు, ఆరుగురు సిబ్బందితో స్వరూపా గానంద పెందుర్తి పీఠం వద్ద పికెట్ పెట్టించుకున్నారు. 24గం.లు వీరు ఇక్కడ కాపలా చేయాల్సిందే. ఒక ఎస్ఐ ఈ పికెట్టుకు ఇన్‌చార్జిగా ఉండి పర్యవేక్షిస్తారు. దీనికి అదనంగా ప్రోటోకాల్ కారు (బుగ్గకారు) ఉంటుంది.

## రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థ కార్యనిర్వాహక చైర్మన్‌గా న్యాయమూర్తి దుర్గాప్రసాద్



**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు నియమితులయ్యారు. దుర్గాప్రసాదరావును నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు మంగళవారం న్యాయసేవాధికారసంస్థ సభ్య కార్యదర్శి యం.బబిత ఓప్రకటనలో తెలిపారు.

## పోలవరం ఆలస్యానికి చంద్రబాబే కారణం



**విజయ వాడ, జూలై 18, ప్రభాత వార్తప్రతినిధి:** అబద్దాలను, విష్ప చారాన్ని చేయడంలో చంద్రబాబు దిట్టని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు.పోలవరం వెళ్ళి వచ్చిన ఆయన కాలంలో జరిగిన పనులు,సీఎం జగన్ హయంలో జరిగిన పనులు గమనించి చంద్రబాబు నివ్వేర పోయారన్నారు.జగన్ హయంలో ప్రాజెక్ట్ ఎంత పకడ్బందిగా ఒక క్రమ పద్ధతి నిర్మాణం జరిగిందో గుర్తించి ఆశ్చర్యపోయాడన్నారు.అతని ప్రభుత్వంలో ఎటువంటి నిర్వాకాలు జరిగాయో గుర్తించాడన్నారు.దాంతో నిజాలు చెప్పలేక మళ్ళీ అబద్దాలు చెబుతున్నాడన్నారు.బాబు హయంలో కట్టిన డయాఫ్రమ్ వాల్ కూలిన పోవడానికి జగన్ ప్రభుత్వం అన్నట్లుపైకి బాబు చెబుతున్నారన్నారు.పోలవరం ద్రోహి చంద్రబాబేనన్నారు.2018లోపే పోలవరం పూర్తి చేస్తామని,75శాతం ప్రాజెక్టు పూర్తయిందని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు మరో నాలుగేళ్ళ ప్రాజెక్టు పూర్తి చేస్తామంటున్నారు.చంద్రబాబు నాసిరకంగా డయా ఫ్రమ్‌వాల్ నిర్మించి,ఆ తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసారన్నారు.తమ ప్రభుత్వ పాలనలో కాఫర్ డ్యామ్‌లు,స్పిల్‌వేల నిర్మాణాలు జరిపామని వివరించారు.,పోలవరం ఆలస్యానికి కారణం చంద్రబాబు కారణమన్నారు.

### రాష్ట్రపట్టణ మౌలిక వసతుల నిర్వహణాసంస్థ విభాగాధిపతి రాజీనామా

**విజయవాడ, జూన్ 18, ప్రభాతవార్త :** రాష్ట్రపట్టణ మౌలిక వసతుల నిర్వహణాసంస్థ విభాగాధిపతి రాహుల్‌రెడ్డి రాజీనామా చేసారు. రాహుల్‌రెడ్డి మంగళవారం తన రాజీనామా పత్రాన్ని సంబందిత అధికారులకు పంపించారు. కాగా గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన రాహుల్‌రెడ్డిపై పలు ఆరోపణలు రావటంతో ప్రస్తుత ప్రభుత్వం విచారణ జరిపేందుకు సన్నద్ధం అవుతుండగా, రాహుల్‌రెడ్డి రాజీనామా చేయటం గమనార్హం.

## కవితను పరామర్శించిన మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సత్యవతిరాథోడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 18:** ఢిల్లీ మద్యం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అయి మూడు నెలలు కావస్తోంది. తిహార్ జైలులోని 6 క్లాంప్లెక్స్‌లో కవిత 80 రోజులుగా ఉంటున్నారు. మంగళ వారం ఉదయం 9 గంటలకు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ తీహార్ జైలులో ఎమ్మెల్సీ కవితతో ములాఖత్ అయ్యారు. ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీ మద్యం కేసులో కవితను ఈడీ అరెస్ట్ చేయగా ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. బిఆర్ఎస్ నేతలు అప్పుడప్పుడు తిహార్ జైలుకు వెళ్లి ఆమెను పరా మర్శించి ధైర్యం చెప్పి వస్తు న్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం సబితా ఇంద్రారెడ్డి,సత్యవతి రాథోడ్ వెళ్లారు. గతంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, బాల్క సుమన్ కూడా కవితను కలిసిన విషయం తెలిసిందే. కాగా,రెండు రోజుల క్రితం కవితను ఆమె సోదరుడు,మాజీ మంత్రి కెటిఆర్ కలిశారు. అంతేగాక, కవితతో కెసిఆర్, కుటుంబ సభ్యులు ఫోన్‌లో మాట్లాడుతున్నారు. కవిత యోగ క్షేమాలపై ఆరా తీస్తున్నారు. కాగా. లిక్కర్ పాలసీ,ఈడీ,సిబిఐ కేసుల్లో అరెస్టయిన కవిత తీహార్ జైలులో ఉంటున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మనీలాండరింగ్ కేసులో కవితను మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. 10 రోజుల ఈడీ కస్టడీ తర్వాత,మార్చి 26న,ఢిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు కవితను జ్యుడీషియల్ కస్టడీకి ఆదేశించింది. కవిత జ్యుడీషియల్ కస్టడీని కోర్టు 14 రోజులకు ఒకసారి పొడిగించింది. తీహార్ జైలులో జ్యుడీషి యల్ కస్టడీలో ఉన్న కవితను సిబిఐ అధికారులు ఏప్రల్ 11న అరెస్ట్ చేశారు.

## రెండు రియల్ ఎస్టేట్ కంపెనీలకు 'రెరా' షోకాజ్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 18:** సొనెస్టా ఇన్ఫినిటి,హాస్తిన రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులపై షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు 'రెరా' అథారిటీ అధికా రులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సొనెస్టా ఇన్ఫినిటీ ప్రమోటర్ గచ్చిబౌలి కేర్ హాస్పిటల్ వెనుక ఉన్న జయభేరి ఫైన్ కాలనీలో స్కై విల్లాస్ నిర్మాణాలకు 'రెరా' రిజిస్ట్రేషన్ పొందకుండా సోషల్ మీడియా ద్వారా బ్రోచర్ విడుదల చేసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి నట్లు గుర్తించామని పేర్కొన్నారు. అదే విధంగా హాస్తిన రియాల్టీ ప్రైవేటు లిమిటెట్ ప్రమోటర్స్ 'బ్రిస్సా' ప్రాజెక్టు పేరుతో బ్రోచర్ విడుదల చేసి వెబ్‌సైట్, సోషల్ మీడియా ద్వారా ప్రజలను, కొనుగోలుదారులను ఆకర్శించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించిందని చెప్పారు.

# హిందువులకో నీతి.. ముస్లింలకో నీతా?

- టెలిఫోన్ ట్యాపింగ్‌లో పట్టినగతే మెదక్ పోలీసులకు తప్పదు
- చేతనైతే డ్యూటీ సరిగ్గా చేయండి.. లేకుంటే సెలవు పెట్టి వెళ్లండి
- నిజాం నవాబు సైన్యాన్ని కారంపొడితో ఉరికించిన గడ్డ ఇది
- ఆరిఫ్‌ను డిశ్చార్జ్‌చేసి అదుపులోకి తీసుకోవాలి: మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 18, ప్రభాతవార్త:** టెలిఫోన్ ట్యాపింగ్‌లో పింక్ యూనిఫామ్ వేసుకుని ఎగిరిన పోలీసులకు పట్టిన గతే మెదక్ పోలీసులకు పడుతుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని సబ్‌జైల్‌లో ఉన్న బిజెపి నాయకులను కలిశారు. అనంతరం మెదక్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసిన 14 మందిని విడుదల చేయాలని ఎస్పీ కార్యాలయానికి వెళ్లి ఎస్పీ బాలస్వామి దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు కోర్టు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ అల్లర్ల విషయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

మెదక్ పట్టణంలో ఉదయం 11.30 గంటలనుండి స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదన్నారు. ఓవర్గం సభ్యులు మహిళా ఏఎస్ఐని బూతులు తిడితే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోలేని అచేతన పరిస్థితుల్లో పోలీసు వ్యవస్థ ఉందని, ఇంతకంటే దుర్మార్గమైన పరిస్థితి ఉండదన్నారు. మహిళా ఏఎస్ఐని తిట్టిన వారిని పట్టుకుని ఉంటే మీ ఒంటిమీద ఉన్న యూనిఫాంకు విలువ ఉండేదని మెదక్ సిఐకి వార్నింగ్ ఇచ్చారు. చట్టం ముందు అందరూ సమానం అనే మాటను మేం గౌరవిస్తున్నామని, కానీ పోలీసులు మాత్రం గౌరవించడం లేదని విమర్శించారు. ఎవరి మెహర్బానీ కోసమో, ఎవరి ప్రమోషన్ల కోసమో, ఎవరిని కాపాడుకోవడం కోసమో పోలీసులు చేస్తున్న కుట్రను ప్రజల ముందు చర్చకు ఉంచాలనే ఉద్దేశంలోనే కోర్టు ప్రాంగణంలో మాట్లాడడం జరుగుతుందన్నారు.

సభ్య సమాజం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, హిందువులకో నీతి, ముస్లింలకో నీతి అన్నట్లుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అల్లర్లలో ముస్లింలను పట్టుకోకుండా హిందువులను పట్టుకుంటున్నారని, తాజాగా మరో 14 మందిన పట్టణ పోలీస్ స్టేషన్‌లో అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. గాయపడిన ఆరిఫ్ అనే వ్యక్తి ఏ ఆసుపత్రిలో ఉన్నాడని ప్రశ్నిం చారు. మెదక్ లో ప్రభుత్వ దవాఖా నలో ఉండా ల్సిన ఆరిఫ్ ఎక్కడో ఉన్నట్లు చెప్పడం సరికాదన్నారు. వెం టనే ఆరిఫ్‌ను డిశ్చార్జి చేసి అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న పిల్లలను ఆధార్ కార్డులు, ఫోటోలు తీసుకొని రావాలని బెదిరింపులకు పాల్పడితే భయపడేది ఎవరు లేరని తెలిపారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ గడ్డ చాలా చూసి ఇక్కడి వరకు వచ్చిందని గుర్తుచేశారు. ఏమీ లేనప్పుడే నిజాం నవాబు సైన్యాన్ని కారంపొడితో ఉరికిచ్చిన చరిత్ర ఈ గడ్డకు ఉందని గుర్తుచేశారు. పోలీసులు డ్యూటీ చేస్తే సరిగ్గా చేయాలని, చేతకాకుంటే లీవ్ పెట్టి వెళ్లాలని హెచ్చరించారు. మెదక్ పోలీసులు అత్యుత్సా హ పడుతున్నారని, టెలిఫోన్ ట్యాపింగ్‌లో ఉత్సాహపడ్డ పోలీసులు ఈరోజు ఎక్కడున్నారని, మెదక్‌లో ఉన్న ఇద్దరు సీఐలకు అదే పరిస్థితి వస్తుందని తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్‌లో పింక్ యూనిఫామ్ వేసుకున్న పోలీసులు చాలా ఎగరారని ఈరోజు వాళ్ల శ్రీకృష్ణ జన్మస్థానంలో ఉన్నారనేది ఆలోచించాలన్నారు. తొందరపడి తప్పులు చేస్తే మెదక్ పోలీసులు కూడా శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్తారన్నారు. మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న 14 మందిని విడిచిపెడితే ఎస్పి ఆఫీస్‌నుంచి ఇంటికి వెళ్తామని, లేకుంటే టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న 14 మందిని బరాబర్ విడిపించుకు పోతామన్నారు. చట్టాలు తెలుసని, దేనికి భయపడేది లేదన్నారు. కరీంనగర్, వరంగల్ ప్రాంతాల్లో బిజెపి చేతుల్లో ఐజి రంగనాథ్ భంగపాలయ్యారని తెలిపారు. తప్పుచేసిన వాళ్లను శిక్షించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

# ఎన్డీయే నేతలు కొందరు మాతో టచ్‌లో ఉన్నారు

## రాహుల్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,జూన్ 18:** కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కూటమి తీవ్ర అసంతృప్తి ఉందని, దానిలోని కొందరు తమతో టచ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఓ ఆంగ్ల మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూ ఈ మేరకు ఆయన మాట్లాడారు. అధికార కూటమి నేతలు కొందరు తమతో టచ్‌లో ఉన్నారని చెప్పిన రాహుల్ దానికి సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. మోడీ నేతృత్వంలోని కూటమి మనుగడ కోసం ఇబ్బందిపడే అవకాశం ఉంది. అది బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య అయినా ప్రభుత్వాన్ని కూల్చేయొచ్చు' అని వ్యాఖ్యానించారు. అలాగే ఎన్నికల వేళ మోడీ చేసి ప్రసంగాలను ఉద్దేశించి విమర్శలు చేశారు. మీరు విద్వేషాన్ని వ్యాప్తి చేసిన దాని ఫలితాలను పొంది ఉండొచ్చు. అయితే ఈ సారి ఆ ఆలోచనను ప్రజలు తిరస్కరించారు. ఎటు వంటి వివక్షలేని పరిస్థితులు ఉంటే. విపక్ష 'ఇండియా' కూటమి నిస్సందేహంగా మెజార్టీ దక్కించుకొని ఉండేదన్నారు. మా చేతులు కట్టేసిన పరిస్థితుల్లో మేం పోరాడాం. అలాంటి సమయాల్లో ఏం చేయాలో ప్రజలకు కచ్చితంగా తెలుసు అని అన్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ స్వయంగా మెజార్టీ సాధించింది. కానీ ఈ సారి మాత్రం 240 సీట్ల వద్దే ఆగిపోయింది. దాంతో ఎన్డీయే కూటమి పక్షాలపై ఆధారపడక తప్పలేదు. మరోవైపు కాంగ్రెస్ గతంతో పోలిస్తే మెరుగైన ప్రదర్శన చేసింది. ఈ సారి 99స్థానాలు దక్కించుకుంది. ఇండియా కూటమి పార్టీలకు 230 పైగా సీట్లు వచ్చాయి. ఈ క్రమంలోనే రాహుల్ నుంచి స్పందన వచ్చింది.



## మళ్లీ 30 నుంచి ప్రధాని మన్‌కీ బాత్..

**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి చేసే రేడియో ప్రసంగం 'మన్ కీ బాత్' మళ్లీ మొదలు కానుంది. జూన్ 30న 111వ ఎపిసోడ్‌తో ఈ కార్యక్రమం పునఃప్రారంభం అవుతుందని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆలోచనలు, సూచనలు పంచుకోవాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 'మన్‌కీ బాత్' కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ పడిన విషయం తెలిసిందే. ఎన్నికల కారణంగా కొన్ని నెలల విరామం తర్వాత 'మన్ కీ బాత్' మళ్లీ రానుందని చెప్పడం సంతోషంగా ఉంది. జూన్ 30న ఎపిసోడ్ ప్రసారం కానుంది. ఇందుకు మీ ఆలోచనలు, సూచనలను పంచుకోవాలని పిలుపునిస్తున్నా. మై గవర్నమెంట్ ఓపెన్ ఫోరమ్, నమో యాప్ లేదా 1800 11 7800 ఫోన్ నెంబర్ ద్వారా పౌరులు తమ అభిప్రాయాలను పంచుకోవాలి అని ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ సూచించారు.

# ప్రజ్వల్ తల్లి భవానికి ముందస్తు బెయిల్



**బెంగళూరు, జూన్ 18:** లైంగిక వేధింపు కేసులో నిందితుడు ప్రజ్వల్ రేవణ్ణ తల్లి భవానీ రేవణ్ణకు కర్ణాటక హైకోర్టు ముందుస్తు బెయిల్ మంజూరు చేసింది. లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న ఆర్‌కే.నగర్‌కు చెందిన బాధితురాలి కిడ్నాప్ కేసులో హైకోర్టు ఆమెకు ముందస్తు బెయిల్ ఇచ్చింది. భవానీ రేవణ్ణ సిట్ అడిగిన 85 ప్రశ్నలకు సమాధాన మిచ్చారని కోర్టు తెలిపింది. ఆమె విచారణకు సహకరించడం లేదని సిట్ చెప్పడం సరికాదని కోర్టు పేర్కొంది. తన ఇంట్లో పనిచేసే ఆర్‌కేనగర్‌కు చెందిన మహిళ కిడ్నాప్ కేసులో భవానీ రేవణ్ణ నిందితురాలు. ఆ మహిళ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక దాడి కేసులో కర్ణాటక ప్రభుత్వం విచారణ కోసం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మే 31న జర్మనీ నుంచి వచ్చిన ప్రజ్వల్‌ను సిట్ అధికారులు బెంగళూరు ఎయిర్ పోర్టులోనే అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ప్రజ్వల్‌పై సిట్ విచారణ కొనసాగుతోంది.

# బిజెపి ఎంపి ఇంటికి వెళ్లిన మమతా బెనర్జీ



**కూచ్ బెహార్,జూన్ 18:** పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇవాళ కూచ్ బెహార్‌లో ఉన్న బీజేపీ రాజ్యసభ ఎంపీ అనంత్ మహారాజ్ నివాసానికి వెళ్లారు. సుమారు 35 నిమిషాల పాటు ఆమె ఆ ఎంపీతో ముచ్చటించారు. దీంతో ఈ బేటీకి రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్నది. చకాచకా ప్యాలెస్‌కు వెళ్లిన దీదీకి.. నాగేంద్ర రాయ్ వెల్కమ్ పలికారు. సంప్రదాయ స్కార్ఫ్, తమలపాకులను ఆమెకు అందజేశారు. ఎంపీ ఇంటికి వెళ్లడానికి ముందు జిల్లా ప్రధాన కార్యాలయంలో మదనమహన్ ఆలయాన్ని ఆమె విజిట్‌చేశారు. కాంచన్ జంగా రైలు ప్రమా ద బాధితులు సిలిగురిలోని మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతున్నారు. వారిని పరామర్శించేందుకు మమతా బెనర్జీ అక్కడికి వెళ్లారు. దానిలో భాగంగా ఆమె కూచ్‌బీహార్ వెళ్లి బీజేపీ రాజ్యసభ సభ్యుడిని కలిశారు. బెంగాల్ బీజేపీ పార్టీ ఈ భేటీపై ఇంకా స్పందించలేదు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నిక ల్లో కూచ్ బెహార్ నుంచి బీజేపీ ఎంపీ అభ్యర్థిగాపోటీ చేసిన నిశిత్ ప్రామా నిక్ సుమారు 40వేలఓట్లతేడాతో టీఎంసీఅభ్యర్థి జగదీశ్ చంద్రబర్మా బసునియా చేతిలో ఓటమి పాలయ్యారు.

# 40 విమానాశ్రయాలకు బాంబు బెదరింపు




**న్యూఢిల్లీ, జూన్ 18:** దేశంలోని 40 విమానాశ్రయాల్లో బాంబులు పెట్టామంటూ దుండగులు బెదరింపు ఈ మెయిల్స్ పంపారు. బాంబులతో ఆయా ఎయిర్‌పోర్టులను పేల్చివేయబోతున్నామంటూ ఆ ఈ మెయిల్స్‌లో హెచ్చరించారు. బెదరింపు ఈ మెయిల్స్ అందుకున్న 40 విమానాశ్రయాల్లో ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, పాట్నాలోని జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం, వడోదర, కోల్‌కతా, జైపూర్ ఎయిర్‌పోర్టులు కూడా ఉన్నాయి. దాంతో ఆయా విమానాశ్రయాల్లో తీవ్రకలకలం చెలరేగింది. దాంతో దేశంలోని అన్ని ఎయిర్‌పోర్టుల అధికారులు అప్రమత్తమయ్యారు. ఎయిర్‌పోర్టుల పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ ఎయిర్‌పోర్టుల్లో తనిఖీలు చేపట్టారు. ఆయా ఎయిర్‌పోర్టుల పరిసరాల్లో అణువణువూ క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అదేవిధంగా ఈ ఈమెయిల్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఒకే దగ్గర నుంచి వచ్చాయా, వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వయనాడ్ నుంచి ప్రియాంక పోటీతో కాంగ్రెస్‌లో నయాజోష్



**న్యూఢిల్లీ, జూన్ 18:** కేరళలోని వయనాడ్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకగాంధీ పోటీ చేయడంపై పార్టీ నేతలు, మహిళా ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాన్నే రాహుల్ గాంధీ ఎంచుకోవడంతో కేరళలోని వయనాడ్ నియోజక వర్గంలో త్వరలో జరిగే ఉప ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి ప్రియాంక గాంధీ ఆరంగ్రేట్రం చేసేందుకు హస్తం పార్టీ రంగం సిద్ధం చేస్తోంది. ఈక్రమంలో ప్రియాంక పోటీపై స్పందించిన కాంగ్రెస్‌నేతలు, స్థానిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్‌గాంధీ ఇక్కడ లేరనే భావనను ఆమె భర్తీ చేయగలరని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేరళ నుంచి ఆయ నియోజక వర్గాల్లో పోటీ చేసిన మహిళా అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు. ఒక వేళ వయనాడ్‌లో జరిగే ఉప ఎన్నికలో ప్రియాంక గెలిస్తే.. 18వ సార్వత్రిక ఎన్నికల్లో కేరళలో గెలుపు పతాకంపై ఎగురవేసి తొలి మహికళా ఎంపీగా నిలువను న్నారు. వయనాడ్ రాహుల్ కంటే ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని స్థానిక పార్టీ నేతలు మీడియా ఎదుట విశ్వాసం వ్యక్తం చేశారు.కాగా.. 2019 నుంచి రాజ కీయాలోలన క్రియాశీలక పాత్ర పోషిస్తున్న ప్రి యాంక ఏ స్థానంలోనూ ఇప్పటి వరకు పోటీ చేయలేదు. కాంగ్రెస్‌పై అభిమానం చూపుతున్న వయనాడ్‌లో తొలిసారి పోటీ చేస్తే కచ్చితంగా విజయం సాధిస్తారని హస్తం పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది.

### తెలంగాణ పార్టీ నేతల హర్షం

**హైదరాబాద్, జూన్18,ప్రభాతవార్త:** ప్రియాంక గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేయాలనే నిర్ణయంతో తెలంగాణలోకి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతోన్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రియాంక గాంధీ కాలికిబలపం కట్టుకొని తిరగడమే కాకుండా సామన్యుల ఇళ్లలోకి వెళ్ళి వారిని ఆలింగం చేసుకొని వారి యోగక్షేమాలు తెలుసుకొని తెలంగాణ సమాజంకు మరింత చేరువైనారు. హుస్నాబాద్ కిసాన్‌నగర్‌లో రాజయ్య-రమాదేవి దంపతుల ఇంటికి వెళ్ళి ప్రేమతో వారిని ఆలింగనం చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో యువతతో కరచాలనం చేయడం సెల్ఫీలు తీసుకోవడంతో ఆమెను తెలంగాణీయులు ఆదరాభిమానాలతో చూశారు. తమ్ముడి కోసం రాయబరేలిలో తన సీటును త్యాగం చేయడంతో ఇంకా ఆమె పట్ల తెలంగాణలో గౌరవం పెరిగింది.తెలంగాణ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు మాత్రమే కాదు ఆమె కాంగ్రెస్ సాధారణకార్యకర్తకు దగ్గరైనారు. దీనితో ఆమె లోక్‌సభ ఎన్నికలో తెలంగాణ నుంచి బరిలోదిగాలని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి మొదలు కొని సామాన్య కార్యకర్తవరకు ఒత్తిడి చేశారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్ వంటి సురక్షిత లోక్‌సభ నియోజకవర్గా లను ఎంపిక చేసి పెట్టారు. సోనియాగాంధీ కూడా తెలంగాణ నుంచి పోటీ చేయాలని తీర్మాణం చేశారు. సోనియా కుటుంబం సున్నితంగా తిరస్కరించింది. ప్రియాంకగాంధీ మాత్రం ఎన్నికల బరిలో దిగకుండా ఏడు విడుతలుగా కొనసాగిని ఎన్నికల్లో స్టార్ కాంపైనర్‌గా దేశవాప్యప్తంగా ఎన్నికల ప్రచారంలో బిజిబిజిగా గడిపారు. యుపిఎ తరుపున ప్రచారం ఉరకలెత్తించారు. ఆమె ఎక్కడ నుంచి పోటీ చేయకపోవడంతో తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు నిరుత్సానికి గురైనారు. రాహుల్‌గాంధీ రాయబరెలీ నుంచి ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకోవడంతో ఇక కేరళ రాష్ట్రంలోని వయనాడ్ పార్లమెంట్ స్థానంకు ఆయన రాజీ నామా చేయాల్సి వుంటుంది. వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంకు ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రియాంక పోటీ చేయడం 18వ లోక్‌సభ నిర్మాణాత్మకవ్యతిరేకతో గేమ్ చేంజర్‌గా ఉంటుందని భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హర్షం వ్యక్తీకరించారు. ప్రియాంక గాంధీకి ముందస్తుగానే శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ప్రియాంక లోక్‌సభలో అడుగు పెట్టాలని దేశవ్యాప్తంగా అణగారినవర్గాల ప్రజలు కోరు కొంటున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ కాంగ్రెస్ హైకమాండ్ నిర్ణయాన్ని స్వాగతించారు. ప్రియాంకగాంధీ కూడా రాహుల్ కంటే అత్యధిక మెజార్టీతో గెలించాలని తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలు కోరు కొంటున్నారు. తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రియాంకను చూస్తే ఇందిరాగాంధీని చూసినట్లుగా భావించుకుంటున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వంలోని మోడీకి వ్యతిరేకంగా ఆమె గళం బలంగా వినిపిస్తుందనే నమ్మకం తెలంగాణ కాంగ్రెస్‌లో బలంగా ఉంది.



# బాలాసోర్‌లో ఉద్రిక్తత..కర్ఫ్యూ విధింపు

**భువనేశ్వర్, జూన్ 18:** బక్రీద్ పర్వదినం సందర్భంగా ఒడిశాలోని బాలాసోర్ పట్టణంలో సోమవారం ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో గత అర్థరాత్రి నుంచి పట్టణంలో పోలీసులు కర్ఫ్యూ విధించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని రహదారులపై బలి ఇచ్చిన జంతువు రక్తాన్ని నిరసిస్తూ ఓ వర్గం ఆందోళనకు దిగింది. అందుకు మరో వర్గం ఆగ్రహించింది. దాంతో ఆందోళన చేస్తున్న వర్గంపై రాళ్ల దాడికి దిగింది. దీంతో ఇరువర్గాలు మధ్య పరస్పరం రాళ్ల దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ప్రజలతోపాటు పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే 20 పోలీసులు వాహనాలు సైతం తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ఘర్షణపై ఒడిశా సిఎం మోహన్ చరణ్ మాఝీ.. జిల్లా కలెక్టర్ అశీష్ ఠాక్రేకు ఫోన్‌చేసి ఆరా తీశారు. పరిస్థితులను వెంటనే అదుపులోకి తీసుకురావాలని ఠాక్రేను సిఎం ఆదేశించారు. మరోవైపు బాలాసోర్ మున్సిపల్ పరిధిలో కర్ఫ్యూ విధించామని జిల్లా ఎస్పీ వెల్లడించారు. పరిస్థితి ప్రస్తుతం అదుపులో ఉందన్నారు. కర్ఫ్యూలో భాగంగా ఇంటర్నెట్ సేవలను సైతం నిలిపివేసినట్లు తెలిపారు. అత్యవసర వైద్యసేవలకు తప్పించి ఎవరు బయటకు రావద్దని ప్రజలకు జిల్లా యంత్రాంగం ఈ సందర్భంగా సూచించింది.

# జి-7 కూటమి అమెరికా ఆధిపత్యం పెంచే పొలిటికల్‌టూల్

## చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్‌జియాన్



**బీజింగ్, జూన్ 18:** ఇటలీ వేదికగా జి-7 దేశాధినేతలు విడుదల చేసిన సంయుక్త ప్రకటనపై చైనా విమర్శలు గుప్పించింది. రష్యాకు ఆయుధాలు సరఫరా చేయవద్దని జి-7 దేశాధినేతలు చైనాను హెచ్చరించారు. ఈ మేరకు జి-7 సమ్మిట్‌లో సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దీనిపై తాజాగా చైనా స్పందించింది. జి-7 దేశాల సదస్సు విడుదల చేసిన ప్రకటన అహంకారం, పక్షపాతం, అబద్ధాలతో కూడినదని విమర్శలు చేసింది. సోమవారం చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్‌జియాన్ మీడియాతో మాట్లాడారు. జి-7 దేశాధినేతలు చైనాకు వ్యతిరేకంగా అసత్యాలతో సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆ దేశాలు చేస్తున్న ఆరోపణలు నిజం కాదు. చట్టబద్ధత, నైతికతకు దూరంగా ఉన్నాయి. జి-7 సమ్మిట్ ప్రకటన పూర్తిగా అహంకారం, పక్షపాతం, అసత్యాలతో కూడినది. జి-7 కూటమి ప్రపంచానికి ప్రాతినిధ్యం వహించేది కాదు. ప్రపంచ జనాభాలో ఆ ఏడు దేశాలు కేవలం పది శాతం జనాభాను మాత్రమే కలిగిఉంటాయి. ఆ ఏడు దేశాలు మొత్తం కలిసినా కూడా ప్రపంచ ఆర్థిక అభివృద్ధికి అందించే సహకారం చైనా కంటే తక్కువ. జి-7 దేశాల కూటమి అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులను స్థిరంగా ఉంచడంలో కీలకంగా వ్యవహరించాలి. కానీ, అమెరికా, పాశ్చాత్య దేశాల ఆధిపత్యాన్ని పెంచే ఒక పొలిటికల్ టూల్‌గా మారింది' అని లిన్‌జియాన్ మండిపడ్డారు.

# సైన్యంలో 'స్కిన్ బ్యాంకు'.. తొలిసారి అందుబాటులోకి



**న్యూఢిల్లీ, జూన్ 18:** భద్రత బలగాల సంక్షేమానికి భారత సైన్యం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే మొట్టమొదటిసారి 'చర్మనిధి' కేంద్రాన్ని ప్రారంభించింది. సైనిక సిబ్బందికి, వారి కుటుంబసభ్యులకు కాలిన గాయాలు, ఇతర చర్మ సంబంధిత చికిత్సల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఢిల్లీలోని ఆర్మీ హాస్పిటల్ (పరిశోధన, రెఫరల్)లో స్కిన్ బ్యాంకును ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ సర్జన్లు, ప్రత్యేక సాంకేతిక నిపుణులు సహా అత్యున్నత స్థాయి వైద్య బృందం ఇక్కడ అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. చర్మ సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ, పంపిణీకి ఈ స్కిన్ బ్యాంకు హబ్‌గా పనిచేస్తుందని, అవరసరమైన సందర్భాల్లో దేశవ్యాప్తంగా ఉన్న సైనిక వైద్యకేంద్రాలకు చేరవేస్తుందని వెల్లడించారు. సాయుధ సిబ్బంది, వారి కుటుంబసభ్యుల ఆరోగ్యం, సంక్షేమం పట్ల సైన్యం నిబద్ధతకు స్కిన్ బ్యాంకు ఓ నిదర్శమని డిజిఎంఎస్ (ఆర్మీ), కర్నల్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్‌ఖ అరిందమ్ ఛటర్జీ పేర్కొన్నారు. చర్మం విషయంలో ప్రత్యేకంగా కేంద్రం కలిగి ఉండటం ద్వారా రోగులకు అత్యంత అధునాతన చికిత్స అందించగలమని ఆర్మీ హాస్పిటల్ కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ అజిత్ నీలకంఠన్ తెలిపారు.

### ఏమిటీ స్కిన్ బ్యాంకు?

కాలిన గాయాలు, గ్రహణం మొర్రి, తెగిన చేతులు, వేళ్ల అతికించడం..ఇతరత్రా చికిత్సలకు చర్మం అవసరం అవుతుంది. రోగి శరీరంలోని కాళ్లు, చేతులు, తొడలు తదితర భాగాల నుంచి చర్మం సేకరించి గ్రాఫ్టింగ్ ద్వారా గాయాలైన చోట అమర్చుతున్నారు. అయితే.. రోగి శరీరం నుంచి 15-20 శాతం మాత్రమే ఇలా సేకరించడానికి వీలువుతుంది. అంతకంటే ఎక్కువ కావాల్సి వచ్చినప్పుడు అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలో ఏర్పాటైందే ఈ స్కిన్ బ్యాంకు.

# ప్రారంభానికి ముందే కుప్పకూలిన వంతెన

## నిర్మాణ సంస్థ నిర్లక్ష్యమే కారణం : ఎమ్మెల్యే



**పాట్నా, జూన్ 18:** బీహార్‌లోని అరారియా జిల్లాలో బాక్రా నదిపై నిర్మించిన బ్రిడ్జిలో కొంతభాగం కుప్పకూలింది. బ్రిడ్జి కూలిన ఘటనపై సిక్తి ఎమ్మెల్యే విజయ్‌కుమార్ స్పందించారు. నిర్మాణ సంస్థ యజమాని నిర్లక్ష్యంతోనే వంతెన కూలిందని ఆరోపించారు. ఈ ఘటనపై అధికారులు తక్షనమే సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించిన బ్రిడ్జి ప్రారంభానికి నోచుకోకుండానే కుప్పకూలింది. అరారియా జిల్లాలోని సిక్తి, కుర్సకట్టా బ్లాక్‌లను కలిపేం దుకు భారీ వ్యయంతో పదరియా బ్రిడ్జిని నిర్మించారు.

# పదేళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం

## రూ.1కోటి 64లక్షల ఉప్పల్ స్టేడియం కరెంట్ బిల్లు చెల్లింపు

## సిఎండీకి చెక్ అందజేసిన హెచ్‌సిఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు



**హైదరాబాద్,జూన్ 18,ప్రభాతవార్త:** పదేళ్లుగా తెలంగాణ స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టిఎస్‌ఎస్‌పిడిసిఎల్)లో నడుస్తున్న విద్యుత్ వివాదానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్ రావు, కార్యదర్శి దేవరాజ్ నేతృత్వంలోని కార్యవర్గం శాశ్వత ముగింపు పలికింది. 2015 లో పురుడు పోసుకున్న ఈవిద్యుత్ జగడానికి తమ కార్యవర్గం శుభం కార్డు వేసిందని జగన్మోహన్‌రావు వెల్లడించారు. సుమారు రూ.1.64 లక్షల విద్యుత్ బిల్లు బకాయిగా ఉండగా.. ఐపిఎల్ సమయంలో తొలుత రూ.15లక్షలు చెల్లించామని చెప్పారు. మిగిలిన మొత్తం 4-5వాయిదాల్లో చెల్లిద్దామని అలోచన చేసినా హెచ్‌సిఏ పేరు ప్రతిష్టలను దృష్టిలో పెట్టుకుని ఒకేసారి అంతా చెల్లించామన్నారు. ఈమేరకు మంగళవారం మింట్‌కాంపౌండ్ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీకి రూ.1,48,94,521ల మొత్తాన్ని చెక్ రూపంలో అందించినట్లు చెప్పారు.

**అధికారులపై చర్యలు తీసుకోవాలి...** ఐపిఎల్ సందర్భంగా విద్యుత్ బిల్లు పెండింగ్‌లో ఉందనే కారణంలో క్రికెటర్లు ప్రాక్టీస్ చేస్తుండగా కరెంట్ కట్‌చేసి, హైదరాబాద్ ,తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఎండీ ఫరూఖీని జగన్‌మోహన్‌రావు కోరారు. పదేండ్ల కిందట పురుడుపోసుకున్న ఈసమస్యకు తమను బాధ్యులను చేస్తూ ఐపిఎల్ సమయంలో కొందరు అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించడంతో క్రికెటర్లు ఇబ్బంది పడటంతోపాటు జాతీయ స్థాయిలో ఈవిషయం సంచలనమైందని, ఇందుకుబాధ్యులైన వారిపై విచారణ జరిపి, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జపాన్‌లో బాలూ జయంతి వేడుకలు

## భారత కళా సంఘం ఆధ్వర్యంలో గీతాంజలి బాలూ పాటలను ఆలపించిన భారతీయ గాయనీ గాయకులు

**హైదరాబాద్, జూన్ 18, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ గాయకులు స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి వేడుకలు జపాన్ టోక్యో లోని నిషికసాయి ప్రాంతంలో భారత కళా సంఘం నిర్వహణలో నూతి మాధవ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జూన్ 16 బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా సుమారు 20 మంది భారతీయ గాయనీ గాయకులు తెలుగు, తమిళం, కన్నడ, మళయాళం మరియు హిందీ భాషలలో ఆయన పాడిన అనేక పాటలను పాడి బాలసుబ్రహ్మణ్యంకు గీతాంజలి పేరుతో నివాళులర్పిం చారు. దాదాపు రెండు వందల మంది శ్రోతలు పాటలను విని పరవశించారు. భారతీయులు ఎక్కువగా నివసించే ప్రాంతం కావటంతో అందరూ ఒక్కచోట చేసి బాలూగారి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

జపాన్ టోక్యో లోని నిషికసాయి ప్రాంతంలో జరిగిన ఎస్‌పి బాల సుబ్రహ్మణ్యం జయంతి దీక్షలో గీతాంజలి కార్యక్రమంలో పాల్గొన్న గాయనీ గాయకులు




# ఇకపై జీవిత భాగస్వాముల ఇమ్మిగ్రేషన్ సులభతరం

## శుభవార్త చెప్పిన అమెరికా



వాషింగ్టన్, జూన్ 18: అమెరికా పౌరసత్వం పొందిన వలసజీవులకు అక్కడి ప్రభుత్వం గొప్ప సడలింపు ఇవ్వబోతోంది. సరైన ధృవీకరణ పత్రాలు లేని జీవిత భాగస్వాములకు శాశ్వతనివాస హోదా (గ్రీన్‌కార్డ్) కల్పించే ప్రక్రియ సులభతరం చేయబోతోంది. ఈ మేరకు అధ్యక్షుడు జో బైడెన్ మంగళవారం ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టనున్నారని అమెరికా అధ్యక్ష కార్యాలయం 'వైట్ హౌస్' ప్రకటించింది. అమెరికా పౌరుల్లో చాలా మందికి తలనొప్పిగా మారిన ఈ సమస్యను పరిష్కరించాలని, సులభ ప్రక్రియ ద్వారా శాశ్వత నివాసానికి అనుమతి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయిం చిందని వెల్లడించింది. కాగా ఈ ఏడాది నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బైడెన్ సర్కారు ఈ నిర్ణయం తీసుకున్నట్టు మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. కాగా అమెరికా శాశ్వత నివాస హోదా పొందినవారు అక్కడ ఉద్యోగం చేయడానికి అనుమతి ఉంటుంది. అంతేకాదు. అమెరికా శాశ్వత నివాస దరఖాస్తు కోసం మూడేళ్ల వరకు అమెరికాలో నివసించే హక్కు కూడా కల్పిస్తారు. ఇక శాశ్వత నివాసం (గ్రీన్‌కార్డు) పొందిన వ్యక్తులు పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. కాగా ఇమ్మిగ్రేషన్ విధానాల విషయంలో కఠిన వ్యవహరిం చాల్సిందేనంటూ రిపబ్లికన్ అభ్యర్థి మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారానికి హోరెత్తిస్తున్నారు. ఆయనకు ఆలోచనకు విరుద్ధంగా బైడెన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

# అమెరికాలో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌నే దోచుకున్న దొంగ!



**వాషింగ్టన్, జూన్ 18:** అమెరికాలో ఓ దుండగుడు ఏకంగా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్‌నే దోచుకున్నాడు. కారు ఆపి గన్‌తో బెదిరించి బ్యాగ్ ఎత్తుకెళ్లాడు. వెంటనే తేరుకున్న ఏజెంట్ ఆ దొంగపైకి కాల్పులు జరిపాడు. ప్రెసిడెంట్ జో బైడెన్ కాలిఫోర్నియా పర్యటన సందర్భంగా చోటు చేసుకుందీ ఘటన. అధ్యక్ష ఎన్నికల కోసం ప్రెసిడెంట్ బైడెన్ కాలిఫోర్నియాలోని టస్టిన్‌లో ఫండ్ రైజింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. బైడెన్ పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏర్పాట్లలో స్థానిక పోలీసులతో పాటు సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కూడా పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఓ ఏజెంట్ తన డ్యూటీ ముగిశాక కారులో ఇంటికి బయలుదేరాడు. మార్గమధ్యలో ఓ ఆగంతకుడు కారు ఆపి గన్‌తో ఏజెంట్‌ను బెదిరించాడు. ఆపై కారులో ఉన్న బ్యాగ్ తీసు కుని ఉడా యించాడు. ఏజెంట్ తేరుకుని పారి పోతున్న దొంగపై కాల్పులు జ రి పా డ ్ ం. అయితే దొంగ పట్టుబడలేదని సమాచారం. ఏజెంట్ కాల్పుల్లో దొంగ గాయపడ్డాడా? లేదా? అనేది కూడా తెలియరాలేదు. ఈ విషయంపై సీక్రెట్ సర్వీస్ ఎలాంటి ప్రకటన చేయలేదు. పోలీసులు మాత్రం టస్టిన్‌లో ఓ ఏజెంట్ దోపిడీకి గురయ్యారని, గన్‌తో బెదిరించిన దుండగుడి గురించి గాలింపు చర్యలు చేపట్టామని వివరించారు.

## విశాఖలో ఘనంగా సీఎం రమేష్ విజయోత్సవ సభ



అనకాపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

అనకాపల్లి ఎంపిగా విజయం సాధించిన సీఎం రమేష్ విజయోత్సవ సభ మంగళవారం సాయంత్రం బీచ్‌రోడ్‌లో బిజెపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర అధ్యక్షత నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ మాట్లాడుతూ విశాఖ నుండి పోటీ చేయాలని అనుకున్న కానీ పార్టీ ఆదేశాల మేరకు అనకాపల్లి నుండి పోటీ చేయటం జరిగిందని ఉత్తరాంధ్ర లోని 5 పార్లమెంటులో 3 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేశామని అన్నారు. ఈ ఎన్నికల్లో కనివిని ఎరుగని మెజారిటీ తో విజయం సాధించాం. ఈ కూటమి ఏర్పాటు ఆంధ్ర రాష్ట్రాన్ని రాక్షస పాలన నుండి విముక్తి చేసేందుకు జరిగిందని, ఉత్తరాంధ్రలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేసిన అక్రమాల వల్లే ఈ ప్రాంతంలో కూటమికి అఖండ మెజారిటీ లభించిందని నేను వారు చేసిన అక్రమాలపై విచారణ జరిపిస్తామని అన్నారు. అనకాపల్లి నుండి గెలిచినా, విశాఖ అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుండి నడిపిస్తాను. రానున్న రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయటానికి కృషి చేస్తానని అన్నారు. సమయం దొరికినప్పుడల్లా ఉత్తరాంధ్రలో పర్యటించి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాను. విశాఖలో బిజెపికి ప్రాంతీయ కార్యాలయం నిర్మించేందుకు కృషి చేస్తాను. రుషికొండ నిర్మాణాలపై మాట్లాడుతూ ప్రజల సొమ్ము తో 10 ఎకరాల్లో విలాసవంతమైన భవనం కట్టుకున్న జగన్మోహన్ రెడ్డి పేదలకు ప్రజలకు ఒక సెంట్ భూమి ఇచ్చారు. 5 ఏళ్లు గోప్యంగా ఉంచి హై కోర్టు, సుప్రీం కోర్టు లకు తప్పుడు అఫిడవిట్ లు సమర్పించారు. దీనిపై న్యాయ పోరాటానికి దిగుతానని అన్నారు. అనంతరం పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ఇది ఒక గొప్ప విజయం కేంద్రం లో 243 సీట్లు గెలిచి మూడవ సారి అధికారం చేపట్టాం, ఈ విధంగా మూడుసార్లు 2014 నుండి మూడు సార్లు 200 పైగా స్థానాలు గెలుస్తూ వచ్చాం ఇది ఒక చారిత్రక విజయం, ఈ గెలుపు ద్వారా ప్రపంచంలో ఉన్న ప్రతి భారతీయుడు గర్వపడాలి, మోడీ నాయకత్వంలో 3వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఏదుగుతున్నం, అనకాపల్లిలో సీఎం రమేష్‌కు 3లక్షల పై చిలుకు ఓట్లతో గెలుపొందారు. ఈ మెజారిటీ మనకు ఒక పెద్ద బాధ్యతను ఇచ్చింది. ప్రజలు కోరుకున్న అభివృద్ధి అందించినందునే బిజెపి ఇటువంటి విజయం సాధించింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి నాయకత్వంలో అద్భుత విజయం సాధించాం. ఇదేవిధంగా రాబోవు కాలంలో ముందుకు వెళ్లసిన అవసరం ఉందని అన్నారు. విశాఖ కేంద్రంగా ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆలస్యం అయిన జోన్ ఇప్పుడు ఉపందుకోనుంది. స్టీల్ ప్లాంట్ ప్రవేటి కరణ కాకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, బుద్ధ లక్ష్మీ నారాయణ, విజయానందరెడ్డి, వెన్నాశ్రీరామమూర్తి, పొలిమేరు శ్రీనివాసరావు, వెంగమాంబ శ్రీనివాసుబాబు, దామోదరయాదవ్, రామోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మూలాలపై ప్రత్యేక దృష్టి

### గంజాయి నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ -యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు

### -డ్రగ్స్ దుష్ప్రభావాలపై విద్యార్థి దశ నుండి అవగాహన : డీసీపీ-2 మోకా సత్తిబాబు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



డ్రగ్స్ మూలాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు డీసీపీ మోకా సత్తిబాబు అన్నారు. ఈ మేరకు ఆర్ అండ్ బి జంక్షన్ వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హెూంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు గంజాయి నివారణకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించామన్నారు. గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు యాక్షన్ టీం పని చేస్తుందన్నారు. ఇప్పటికే గంజాయి వినియోగిస్తున్న కొన్ని ప్రాంతాలను గుర్తించామని ఆయా ప్రాంతాల్లో నిత్యం పోలీసు సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తా మన్నారు. అదేవిధంగా డ్రగ్స్ బారిన పడకుండా ఉండేందుకు పలు పాఠశాలలతో పాటుగా కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తామన్నారు. అందుకు సంబంధించి స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతి నిధులు, ఆయా పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయులను సమన్వయపరుస్తూ ముందుకు వెళ్తామన్నారు. అందులో భాగంగా పోలీసులను, ఉపాధ్యాయులను భాగస్వామ్యం చేస్తూ యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేసి డ్రగ్స్ సరఫరాపై గట్టి నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గంజాయి ప్రధాన సమస్యగా మారిందని వాటి వినియోగం వల్ల సమస్యాత్మకమైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని గుర్తు చేశారు. గంజాయి సరఫరాకు అడ్డుకట్ట వేసే విధంగా పెందుర్తి సరిపల్లి వద్ద చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసి అదనపు సిబ్బందితో నిరంతరం ప్రతి వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేస్తామని స్పష్టం చేశారు. జోన్ -2 పరిధిలో ఇప్పటికే 185 ఎన్‌డిపిఎస్ కేసులు నమోదయ్యాయని అలాగే 339 గం జాయి కేసులు ట్రైల్‌లో వున్నాయన్నారు. ఆయా కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రజలు గంజాయి నివారణకు సహకరిస్తూ గంజాయి రవాణాపై సమాచారం ఉంటే తమకు తెలియజేయాలని కోరారు. అటువంటి వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటుగా వారికి రివార్డులు అందజేస్తామని అన్నారు. అంతకుముందు వెస్ట్ సబ్ డివిజన్‌కు సంబంధించి సీఐలతో గంజాయి నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తను వివరిస్తూ సమీక్షించారు. సమావేశంలో వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, హార్బర్ ఏసిపి బి.మోసెస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## పరదా మాటున అక్రమాలు కథనానికి స్పందన

### కదిలిన టౌన్ ప్లానింగ్ అధికారులు -జోన్-2 పరిధిలో అక్రమ నిర్మాణం తొలగింపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

గేటర్ విశాఖ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరందుకోవడంతో ప్రభాత వార్త ఈ నెల 15న "పరదా మాటున అక్రమాలు" పేరిట కథనాన్ని ప్రచురించింది. జోన్-2, జోన్-3 పరిధిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను గుర్తించి అధికారులకు తెలియజేసింది. దీంతో ఈ కథనానికి జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించారు. 43 సచివాలయ పరిధిలోని రేవళ్ళపాలెం, పీఎంపాలెం పోలీస్ స్టేషన్ వెనుక ప్రాంతంలో ఎటువంటి ప్లాన్ లేకుండా భవన నిర్మాణం చేపడుతున్నట్టు ప్రభాతవార్త కథనం ద్వారా అధికారులకు తెలియజేయడంతో మంగళవారం మధ్యాహ్నం జోన్-2 టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ రమేష్ నేతృత్వంలోని అక్రమ నిర్మాణంలో కొంత భాగాన్ని తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరిపితే ఉపేక్షించేది లేదని చర్యలు చేపడతామని ఈ సందర్భంగా జోన్-2 టౌన్ ప్లానింగ్ ఏసీపీ శాస్త్రి తెలియజేశారు.

## విశాఖ ఉక్కును ఐక్యంగా కాపాడుకుందాం..

### ఉక్కు కార్మికులకు నిర్వాసితులకు అండగా ఉంటా

### ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా

గాజువాక, జూన్ 18,ప్రభాతవార్త



విశాఖ ఉక్కును ఐక్యంగా కాపాడుకుందామని, విశాఖ ఉక్కుకార్మికులకు, నిర్వాసితులకు అండగా ఉంటానని రాష్ట్ర తెలుగు దేశం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మంగళవారం విశాఖ పట్నం పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న దీక్షా శిబిరానికి విచ్చేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఉక్కు కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు, నిర్వాసితులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం కోసమే ఇక్కడకు విచ్చేసానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఉక్కుకు అవసరమైన రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న గర్భం మాంగనీస్ మైన్, కింతాడ క్వార్ట్జ్ మైన్, సారిపల్లి ఇసుక రీచ్‌లను ఈ నెలలోనే విశాఖ ఉక్కు కేటాయించే విధంగా రెన్యువల్ సమస్యను పరిష్కరిస్తానని ఆయన వివరించారు. దీనిని ఉక్కును రక్షించడమే నా ప్రధాన ఆశయంగా పనిచేస్తానని ఆయన వివరించారు. రాష్ట్రంలో ఏ పదవి ఇచ్చినా దీని రక్షణ ముందు నాకు తృణప్రాయమని ఆయన అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను భావితరాలకు అందించడమే నా ప్రధాన ధ్యేయ మని ఆయన స్పష్టం చేశారు. నా మీద నమ్మకం ఉంచి మీరు పోరాటాన్ని కొనసాగిస్తూ దానికి అవసర మైన కార్యక్రమాలను మనందరం కలిసి నిర్వహించుకుందామని ఆయన అన్నారు. అలాగే స్థానిక ప్రజలు తప్ప ఉక్కు ఆధారంగా ఉన్న స్టీల్ యాజమాన్యంతో ఈ నెల 24వ తారీఖు లోపు చర్చించి సమగ్ర ప్రణాళికను తయారుచేసి కేంద్ర ప్రభుత్వం ముందు ప్రతిపాదిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, కార్పొరేటర్లు బొండా జగన్, మెల్లి ముత్యాల నాయుడు, పల్లా శ్రీను, నాయకులు పులి రమణారెడ్డి తదితరులతో పాటు పోరాట కమిటీ ప్రతినిధులు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె.అయోధ్యరామ్, కెఎస్ఎన్, నీరుకొండ రామచంద్రరావు, విల్లా రామ్మోహన్‌కుమార్, యు.రామస్వామి, గణపతి రెడ్డి, కొమ్మినేని శ్రీనివాస్ తదితరులతో పాటు పోరాట కమిటీ ప్రతినిధులు కార్మికులు, నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన వైసీపీ నాయకులు

డుంబ్రిగుడ రూరల్, జూన్ 18, ప్రభాతవార్త



అరకు నూతన ఎమ్మెల్యే రేగం మత్యలింగంను మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో జెడ్పిటిసి జానకమ్మ, ఎంపీటీసీ సభ్యులు అరకు ఎమ్మెల్యేకు శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక చొరవతో పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఇటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వైసిపి నాయకులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వరహాలమ్మ, విజయ, వైసీపీ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు శాంతి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చినదొడ్డిగల్లులో యోగా శిక్షణ

నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని చినదొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 19న బుధవారం నుంచి ఉచిత యోగా శిక్షణ వుంటుందని హైస్కూల్ హెచ్ఎం కవిత, పీడీ ఆదిలక్ష్మి, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల క్లబ్ వ్యవస్థాపకులు వెంకట రమణ మాస్టారు మంగళవారం స్థానిక విలేక ర్లకు చెప్పారు. ఈ నెల 21 ప్రపంచ యోగా దినోత్సవాన్ని కూడా ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి డా.బినయ్ కుమార్ పర్యవేక్షణలో యోగా టీచర్లు రాంబాబు, సాయి పిల్లలకు యోగాసనాలు, ధ్యానం, ప్రాణాయామంపై శిక్షణ ఇస్తారని చెప్పారు.



## గృహ ప్రవేశం చేసిన హెూంమంత్రి

నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

విజయవాడలోని కొత్త ఇంట్లోకి హెూం మంత్రి వంగలపూడి అనిత గృహ ప్రవేశం చేశారు. కొత్త ఆటోనగర్లోని పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కు చెందిన నాలుగు అంతస్తుల భవనాన్నే.. ఇకపై హెూంమంత్రి తమ నివాసంగా నిర్ణయించుకున్నారు. ఆమె కుమార్తెతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి గృహ ప్రవేశం చేశారు. ఇకపై హెూంమంత్రి క్యాంప్ ఆఫీస్‌గానూ ఇదే భవనంని మంత్రి వంగలపూడి అనిత వినియోగించనున్నారు.

## కన్నుల పండువగా ముగిసిన చిన్న సార్లమ్మ, పెద్ద సార్లమ్మ, కోర్రాజుల జాతర

### జాతర ఘట్టాన్ని తిలకించి, పులకించిపోయిన భక్త జనం

### -భారీ భద్రత నడుమ ప్రశాంతంగా ముగిసిన కొలుపు జాతర

వి.ఆర్.పురం, జూన్ 18,ప్రభాతవార్త



మన్యంలోని వి.ఆర్.పురం మండలంలో ప్రతీ రెండేళ్ళ కొకసారి, ఆదివాసీ కొండరెడ్లు, నాయక పోడు గిరిజనుల ఆరాధ్య దేవతలైన చిన్న సార్లమ్మ, పెద్ద సార్లమ్మ, కోర్రాజుల జాతర కన్నుల పండువగా ముగిసింది. ఈ నెల 8న ప్రారంభమైన జాతర పదకొండు రోజులపాటు వివిధ కార్యక్రమాలతో సాగి, చివరి రోజైన మంగళవారం అత్యంత నియమ, నిష్టలు, భక్తి పర్వశం నడుమ వైభోవ పేతంగా ముగిసింది. రేఖపల్లిలోని గద్దె పరిసరాలు, సుదూర ప్రాంతాల నుండి వందలాదిగా తరలివచ్చిన భక్తులతో కిక్కిరిసిపోయింది.

### అత్యంత భక్తి పర్వశంతో సాగిన అమ్మవార్ల ఊరేగింపు..



చిన్న సార్లమ్మ, పెద్ద సార్లమ్మ, కొర్రాజుల కొలుపుల జాతర చివరి రోజైన అమ్మవార్ల దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఘట్టం ఆసాంతం అత్యంత భక్తి పర్వశంతో సాగింది. ఉదయం 5గం.కు అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను భాజా, బజింత్రీలు, మంగళ వాయిద్యాల నడుమ చెరువు వద్దకు స్నానాలకు బయటకు తీశారు. అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ముందర మహిళలు నెత్తిన నీళ్ళ బిందెలను ఎత్తుకొని నడిచారు. పూనకాలు పూనిన మహిళలు ఆహాకారాలు చేస్తూ ముందర నడిచారు. అమ్మవార్ల ఊరేగింపులో దారి పొడవునా వందలాది మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

### కొలుపుల జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన అగ్నిగుండం ప్రవేశం..

పదకొండు రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో సాగిన చిన్నసార్లమ్మ, పెద్దసార్లమ్మ, కొర్రాజుల జాతరలో చివరి అంకం, అగ్నిగుండం ప్రవేశం హైలెట్‌గా నిలిచింది. కన కన మండే అగ్ని కీలల్లో చిక్కాల సురేష్ అనే భక్తుడు, భక్త జనుల ఆహాకారాల నడుమ అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఎత్తుకొని, అగ్నిగుండం గుండా ఆలయ ప్రవేశం చేశారు. వళ్ళు గగుర్పొడిచే ఈ సన్నివేశాన్ని చూసి, ప్రజలు భక్తి పరవశంతో పులకించిపోయారు. జాతరలో పాల్గొన్న భక్తులు పెద్ద ఎత్తున అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు.

## బోడపాటిని ఘనంగా సత్కరించిన జనసైనికులు..

నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త



హిందుస్థాన్ స్కౌట్స్ గైడ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషనర్ (రోవర్గా) బోడపాటి శివ దత్తుకు పదవి దక్కడం పట్ల నక్కపల్లి జనసైనికులు మంగళవారం ఘనంగా సత్కరించారు. నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో బోడపాటి శివదత్త రాష్ట్ర కమిషనర్ ద్వారా అవార్డు పొందిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తుకి ఈ అవకాశం దక్కడం గర్వంగా ఉందని జనసైనికులు, జిల్లా పార్టీ కార్యదర్శి ఆకేటి గోవిందరావు, సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజులు అన్నారు. ఈ మేరకు పార్టీ కార్యాలయానికి వచ్చిన నాలుగు మండలాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, ఉపమాక పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్, పిక్కి స్వామి, యలమంచిలి చంద్రరావు, శివాజీ, బద్రి, మాదాబత్తుల శంకర్, అల్లు శివాజీ, గోవిందు, బాబురావు, శివ, ఆనంద్, నాగు, కోన అప్పారావు, కొల్లు గోవిందు నక్కపల్లి రాజుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బోడపాటిని అభినందించిన కొప్పిశెట్టి..



నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

హిందుస్థాన్ స్కౌట్స్ గైడ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషనర్ (రోవర్గా) బోడపాటి శివ దత్తుకు పదవి దక్కడం పట్ల నక్కపల్లి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మంగళవారం కలసి అభినందనలు తెలిపారు. నక్కపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో బోడపాటి శివదత్త రాష్ట్ర కమిషనర్ ద్వారా అవార్డు పొందిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తుకి ఈ అవకాశం దక్కడం పేట నియోజక వర్గానికి శుభపరిణామని మరింతగా ఎదగాలని కోరుకుంటున్నానని వెంకటేష్ అన్నారు.

## లో -వోల్టేజ్ సమస్యపై స్పందించిన హెూం మంత్రి అనిత

### -సంతోషం వ్యక్తం చేసిన మత్స్యకారులు..

నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త



లో- వోల్టేజ్ సమస్యతో గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న ఆ మత్స్యకారుల శివారు గ్రామం ఆ సమస్య పరిష్కారమై మత్స్యకారులు సంతోషం వ్యక్తం చేసే సంఘటన మండలంలోని ధోని వాణి లక్ష్మిపురం గ్రామ శివారు వాడపేటకు లో- వోల్టేజ్ సమస్య ఉందని మాజీ సర్పంచ్ జిల్లా బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు కొండకాసులు, మాజీ డైరెక్టర్ గింజల శ్రీనివాసరావులు ఎన్నికల పర్యటనలో భాగంగా గ్రామానికి వచ్చిన ప్రస్తుత హెూమ్ శాఖామాత్యులు వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్నికల అనంతరం పరిష్కారాన్ని కృషి చేస్తామని చెప్పిన ఆమె మాట బాధ్యతలు చేపట్టిన 10 రోజులకే ఆ గ్రామానికి ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. మంగళవారం ఈ విద్యుత్తు సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో అందించేందుకు సంబంధించిన పనులను విద్యుత్ సిబ్బంది ప్రారంభించారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి సమస్య పరిష్కారమైందని గింజల లక్ష్మణరావు కొండ్రకాసులు, గింజల శ్రీనివాసరావు, సొసైటీ నాయకులు గరికిన సింహాద్రి, గంటపల్లి చిన్నకాసు, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షుడు ఏడిద సత్యనారాయణ తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

## అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న బోడపాటి..

నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త



జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు మంగళవారం ఎస్.రాయవరం మండలం కోనవాణి పాలెం జాతీయ రహదారి పక్కన ఉన్న అభయాంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు టిడిపి జిల్లా కార్యదర్శి కోన అప్పల రాజు, జనసేన పార్టీ నాయకులు పాము గణేశ్వరరావు ఉన్నారు.

## ప్రకృతి విపత్తు బాధితులకు బాసటగా నిలిచిన జమాల్‌ఖాన్



### ఇళ్ల నిర్మాణాల సామాగ్రి అందిస్తానని హామి

వి.ఆర్.పురం,జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని రేఖపల్లి, రాజపేటకాలని, ఒడ్డిగూడెం గ్రామాల్లోని ప్రకృతి విపత్తు బాధితుల కు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జమాల్‌ఖాన్ బాసటగా నిలిచారు. ఆదివారం సంభందిత గ్రామాల్లో భారీ గాలి, వర్షానికి చెట్లు నేలకూలి చాలా మంది ఇళ్లపై కప్పులు దెబ్బతిన్న విషయం విధితమే. మంగళ వారం వి.ఆర్.పురం మండలంలో పర్యటించిన జమాల్ ఖాన్, తహశీల్దార్ మౌలానా ఫాజిల్‌ను కలిశారు. వారి నుండి బాదితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పై గ్రామాల్లో పర్యటించి, బాధితులతో మాట్లాడారు. దెబ్బ తిన్న ఇళ్లపై కప్పు నిర్మాణానికి అవసరమైన రేకులు, సిమెంట్, ఇనుప గొట్టాలను జె.కె.సి.టి ట్రస్టు ద్వారా తాను అందించి, నీడ కల్పిస్తామని జమాల్ ఖాన్ బాధితులకు హామి ఇచ్చారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మనసు నిబ్బరం చేసుకొని, మనోధర్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వి.ఆర్.ఒ దూలయ్య, పుర ప్రముఖులు సయ్యద్ సర్ఫరాజ్, జెకెసిటి ట్రస్ట్ సభ్యులు షాజహాన్, రియాజ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 18 అన్న క్యాంటిన్ ప్రారంభానికి సిద్ధం చేయండి

### నర్సీపట్నం ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

గతంలో మాదిరిగానే అన్నా క్యాంటీన్లకు రంగులు వేయాలని నర్సీపట్నం శాసనసభ్యుడు చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్‌పై రాసే అక్షరాలు కూడా గతంలో మాదిరిగానే ఉండాలని చెప్పారు. మంగళవారం ఉదయం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ ఎదురుగా ఉన్న అన్న క్యాంటీన్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ భవనంలో అర్బన్ పిహెచ్సిని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ భవనంలో అర్బన్ పీహెచ్సి లేదు. వచ్చేనెల 18వ తేదీ కల్లా అన్న క్యాంటీన్ భవనాన్ని సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ రవిబాబును ఆదేశించారు. ఇందుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై వారితో చర్చించారు. గత ఏడాదికాలంగా తన సొంత నిధులతో అన్న క్యాంటీన్ వద్ద పేదలకు అన్నదానం చేస్తున్నానని చెప్పారు. అన్న క్యాంటీన్ ప్రారంభించిన తర్వాత ఈ కార్యక్రమాన్ని ఆపేస్తామని అన్నారు. అయితే మరిది మహాలక్ష్మి ఆలయం వద్ద ప్రతి సోమవారం తన సొంత ఖర్చులతో అన్నదానం కార్యక్రమానికి కొనసాగిస్తానని ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## ఆర్ అండ్ రోడ్డుకు మున్సిపాలిటీ నిధులు ఎలా కేటాయిస్తారు..

### అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే అయ్యన్న

నర్సీపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

నర్సీపట్నం అబీద్ సెంటర్లో వంద అడుగుల రోడ్డు విస్తరణ జరిగిన రోడ్డును నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు, రోడ్లు భవనాల శాఖ అధికారులు వెంటపెట్టు కొని రోడ్డు నిర్మాణంలో నాణ్యతను పరిశీలించా లని ఆదేశించారు. అనంతరం శారద నగర్ రోడ్డు విస్తరణకు సంబంధించి రోడ్లు భవనాల శాఖ అధికారులను వెంట బెట్టుకొని ఆ రోడ్డును కూడా పరిశీలించారు. కనకదుర్గ గుడి రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉందని, ఇందులో కొంత భాగాన్ని తొలగించైనా రోడ్డు విస్తరించాలని అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పైన, రోడ్లు భవనాల శాఖకు చెందిన ఈ రోడ్డుకు విస్తరణకు మున్సిపాలిటీ నిధులు అక్రమంగా ఖర్చు చేయడం పైన, వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని మున్సిపల్ కమిషనం రోడ్లు భవనాల శాఖ అధికారుల ను ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆర్ అండ్ బీ రోడ్డుపై మున్సిపాలిటీ డబ్బులతో రోడ్డు వేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గత ఎమ్మెల్యేకు కనీస అవగాహన లేదని విమర్శించారు.

## పిఠాపురంలో పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో గెలవడంతో తలనీలాలు సమర్పించిన కాశీ

### పిఠాపురంలో కుక్కుటేశ్వర స్వామిని దర్శించుకున్న కాశీ

మునగపాక, జూన్ 18, ప్రభాతవార్త



జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, పిఠాపురంలో పవన్ కళ్యాణ్, యలమంచిలి నియోజకవర్గంలో సుందరపు విజయ్ కుమార్ భారీ మెజార్టీతో గెలవాలని గత ఐదు నెలలుగా మొక్కుకున్న మొక్కును మునగపాక మండల జనసేన నేత కోరుకొండ కాశీ పిఠాపురంలోని కుక్కుటేశ్వర స్వామి, శక్తి పీఠాన్ని దర్శించుకుని తన మొక్కు తీర్చుకున్నారు. ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేసిన తర్వాత అందులో పని చేసిన కాశీ, తర్వాత జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అత్యంత కీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. నా అభిమాన హీరో పవన్ కళ్యాణ్‌కు మంత్రివర్గంలో డిప్యూటీ సీఎంతో పాటు ఐదు కీలక శాఖలు కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందని కాశీ ఆనందం వ్యక్తం చేశారు.

## విశాఖపట్నం పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన సీఎం రమేష్

పీఎం పాలెం, జూన్18, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ పార్టీ కార్యాలయంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ విశాఖపట్నం పార్టీ కార్యాల యాన్ని సందర్శించారు. అలాగే ఆయన కు భారతీయ జనతా పార్టీ మైనార్టీ మూర్ఛ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ తాతపూడి ప్రదీప్ కుమార్ ఆహ్వానం పలికి ఆయనకు బొకేతో శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఎం రమేష్ రాబోయే దినాల్లో భారతీయ జనతా పార్టీ విశాఖపట్నంలో ముందస్తు స్థానంలో ఉంటుంది. అలాగే గత ప్రభుత్వం చేసినటువంటి నిరంకుశ పరిపాలన ఎండగట్టేలా ఎవరైతే పేదవారు భూములు లాక్కొని పేద వారికి ఇబ్బంది కలిగించినటువంటి వైఎస్ఆర్సిపి పార్టీ చేసినటువంటి అరాచకాలను తుడిచివేస్తామని చెప్పి ఆయన మాట్లాడారు. అలాగే ఋషికొండలో ఉన్నటువంటి ఏదైతే ఆ సొంత విలాసాలకు కట్టుకున్నటువంటి నిర్మాణాన్ని త్వరలో దాని పరిస్థితిని కూడా పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పి ఆయన తెలిపారు.

## గంటాకు హార్థిక శుభాకాంక్షలు తెలిపిన తెలగా కులస్తులు

భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుని విశాఖ పట్నం ఎంవిపి కాలనీ డబల్ రోడ్డు ఆయన స్వగృహం ఉత్తరాంధ్ర తెలగ కులస్తులు ఉద్యమ నేత పివిఆర్‌తో తెలగా కులస్తులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా దుశ్శాలువా కప్పి గజమాల వేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర తెలగా ఉద్యమ నేత పివిఆర్, ఉత్తరాంధ్ర తెలగ కుల పెద్దలు పాల్గొన్నారు.

## మైత్రి గ్రంథాలయంలో జులై 4న విప్లవ వీరుడు అల్లూరి విగ్రహావిష్కరణ




గొలుగొండ, జూన్18, ప్రభాతవార్త

వచ్చే నెల జూలై 4న ఈఎల్ పురం మైత్రి గ్రంథాలయం ఆవరణలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహావిష్కరణ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నట్లు మైత్రి గ్రంథాలయ నిర్వహకులు తెలిపారు. మంగళవారం మైత్రి గ్రంథాలయంలో వ్యవస్థాపకులు శర్మ, సిఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైత్రి గ్రంథాలయ సభ్యులు పాఠకులు తమ తమ కుటుంబ సభ్యులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు సీతారామరాజు విగ్రహ ప్రతిష్టాపనకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమం గురించి తెలియజేసి విశేష జన వాహిని ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొనే లాగా గ్రంథాలయం తరపున మీరే ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రతిష్టా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. అలాగే "తెలుగుజాతి పేరు ప్రతిష్టలు దశదిశలా వ్యాపించేలా "ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యతలో ప్రతి సభ్యుడు భాగస్వామి కావాలని అన్నారు. అందుబాటులో ఉన్న కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు.

## ఘనంగా 25వ వివాహ వార్షికోత్సవ మహెూత్సవాలు

భీమునిపట్నం, జూన్ 18, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు నక్క శ్రీధర్, మండల కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ భీమిలి మండల ఉపాధ్య క్షులు ఎరుసు సూరి రెడ్డి, దుర్గ దంపతులకు 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మండల అధ్య క్షుడు నక్కా శ్రీధర్, జన సైనికులు అంతా కలిసి ఆ దంపతులకు కేక్ కటింగ్ చేపించి ఆనందపరిచారు.

## పల్లా శ్రీనివాస్‌ను కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- మొక్కను అందిస్తూ అభినందనలు




8లో



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి శ్రీభరత్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు - విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఉమ్మడి విశాఖకు.. టిడిపి పెద్దపీట

- హోంమంత్రి, స్పీకర్, పార్టీ అధ్యక్షుడి పదవులు కేటాయింపు
- జిల్లాపై అభిమానం చాటుకున్న సిఎం చంద్రబాబు నాయుడు



8లో

## ఆర్‌అండ్‌బి రోడ్డుకు మున్సిపాల్టీ నిధులా?

- అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు



6లో

## నా శక్తి సామర్థ్యాలు చూసే.. అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు

- టిడిపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



8లో

## మాజీమంత్రి అమర్నాథ్... ఓ అజ్ఞాని

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఒక అజ్ఞాని అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారన్నారు. మంత్రిగా అమర్‌నాథ్ ఐదేళ్లు అవగాహనారాహిత్యంతో ఏమి మాట్లాడారో ప్రజలు గమనించారని, అతను ఒక అజ్ఞానిగా అభివర్ణించారు. తన మంత్రిత్వశాఖను పట్టించుకోకుండా అనకాపల్లి మైనింగ్ మాఫియాకు నాయకుడు అయ్యారని దుయ్యబట్టారు. బడుగు, బలహీన వర్గాల నుంచి విసన్నపేట భూములను దోచుకున్నారన్నారని ఆరోపించారు. రాష్ట్రానికి రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అబద్ధాలు చెప్పిమోసం చేశారన్నారు. రుషికొండపై నిర్మించిన భవనాలను ఎలా ఉపయోగించాలో ఉచిత సలహాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. అమర్‌నాథ్ అక్రమంగా చేసిన అమ్మోనియం నైట్రేట్ సప్లైపై సిబిఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.





భీమిలి శాసనసభ్యుడు , మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సైకిల్ గుర్తు జ్ఞాపికను అందజేస్తున్న పిఆర్ఎస్ఐ సెక్రటరీ (విశాఖపట్నం చాప్టర్ ) - విశాఖపట్నం, ప్రభాతవార్త

## అన్న క్యాంటీన్ రంగులు మార్చండి

- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు



6లో

## విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయండి

- పల్లాను కలిసిన ఏపీ నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు హేమంత్‌కుమార్



8లో

## జోనల్ కార్యాలయాలు పరిశీలించిన కమిషనర్



8లో



## చిరువ్యాపారికి ఎమ్మెల్యే వంశీకృష్ణ తోపుడుబండి అందజేత

విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త

34వ వార్డులో కొబ్బరి తోటకు చెందిన దౌలపల్లి నరసియమ్మకు చిరువ్యాపారం చేసుకోవడానికి స్థానిక జనసేన నేత నీలం రాజు ఆర్థిక సహాయంతో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందన్నారు. తన వంతు ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు వుంటాయని హామీ ఇచ్చారు. కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి సిఎం రమేష్‌ను కలిసిన ఏపి ఛాంబర్స్ బృందం



8లో

## గ్రామదేవతలను దర్శించుకున్న గంటా



8లో

## పల్లాకు అధ్యక్షుడి పగ్గాలు అప్పగించడం శుభపరిణామం


- భాషోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఆర్‌కె మాస్టారు అభినందనలు



8లో

## పెందుర్తిలో కూటమి నేతల విజయోత్సవం

- ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎంపి సిఎం రమేష్



6లో

## కెజిహెచ్‌లో అగ్నిప్రమాదం

-వెంటిలేటర్ వార్డులో చెలరేగిన మంటలు-తప్పిన ప్రాణాపాయం



9లో

## కదిలిన టౌన్ ప్లానింగ్ అధికారులు

- పరదామాటున అక్రమాలు కథనానికి స్పందన
- జోన్2 పరిధిలో అక్రమ నిర్మాణాలు తొలగింపు

వార్త ప్రభావం



6లో

## ఉమ్మడి విశాఖ జిల్లాకు టీడీపీ పెద్దపీట

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాకు టిడిపి అధినేత చంద్రబాబు పెద్దపీట వేశారు. స్పీకర్ పదవిని నర్సీపట్నం ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడుకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రభుత్వంలో కీలకమైన హోంమంత్రి పదవిని పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితకు ఇచ్చారు. ఇటీవల గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు పార్టీ రాష్ట్ర అధ్యక్ష స్థానంలో కూర్చోబెట్టి విశాఖ జిల్లాపై తనకున్న అభిమానాన్ని సిఎం చంద్రబాబు చాటుకున్నారు.

## పల్లాను మర్యాదపూర్వకంగా కలిసిన వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా పల్లా శ్రీనివాసరావుని మంగళవారం ఉదయం విశాఖపట్నం స్వగృహంలో కలసి విశాఖ జనసేన పార్టీ అధ్యక్షులు,దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలియజేశారు. ప్రత్యర్ధి పార్టీల దుర్మార్గానికి ఎదురొడ్డి టీడీపీ పార్టీని కాపాడుకోవడానికి తను చేసిన పోరాటాలు కష్టనష్టాలకు తగిన గుర్తింపని తెలుపుతూ ఆజాత శత్రువు స్వతహాగా సౌమ్యుడు నిరంతరం ఆందుబాటులో ఉంటూ ప్రజల మనసు గెలుచుకున్న మంచి మనిషి కార్యదక్షుడు పల్లా శ్రీనివాసరావు అని కొనియాడారు. రానున్న రోజుల్లో తన పనితీరుతో అధిష్టానం మెప్పు పొంది మరిన్ని పదవులు అలంకరించాలని కోరుకుంటున్నాని తెలయజేస్తూ అలాంటి వ్యక్తిత్వం గల కష్టజీవి మంచి మనిషికి తమ జనసేన పార్టీ తరపున ఎల్లప్పుడూ తనకు మద్దతుంటుందని జనసేన విశాఖ అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ కొనియాడారు.

## అన్ని విశ్వవిద్యాలయాలు ప్రక్షాళన చేయండి

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలు ప్రక్షాళన చేయండి ఓఎస్డీలను నియమించండి టీడీపీ రాష్ట్ర అధ్యక్షునిగా నియమితులైన మన విశాఖ వాసి గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచినందకు గెలిచిన వెంటనే కూటమి పెద్దలు డిఎస్సీ ప్రకటించినందుకు ఏపీ నిరుద్యోగ జేసీసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్ దుస్సాల్వ కప్పి పుష్పగుచ్ఛమిచ్చి పూలమాలవేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలు ప్రక్షాళన చేసి అధికారిక ఓఎస్డీలను నియమింప చేయించి విశ్వవిద్యాలయాలలో బోధన భోధనీతర సిబ్బందిని బ్యాక్లాగ్ ఉద్యోగాలను తక్షణమే భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని త్వరలోనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ప్రారంభించి అన్ని విశ్వవిద్యాలయాల్లో అన్నా క్యాంటీన్లను ప్రారంభించి పోటీ పరీక్షల అభ్యర్ధులకు ఉచిత స్టడీ మెటీరియల్ను పంపిణీ చేయించాలనిఏపీ నిరుద్యోగ జేసీసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్‌కుమార్ ఏయూ ఐక్య విద్యార్ది ఫ్రంట్ అధ్యక్షులు ఎం. శాంతిభూషణ్ కిసాన్ మోర్చా జిల్లా సెక్రటరీ పొట్లురి వెంకటకృష్ణారావు జింజలూరి గోవిందు వాసుపల్లి రాంబాబు, సనపల తిరుపతిరావు రూప రజిని నిరుదోయగ యువత కోరారు స్పందిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పై విషయాలను సిఎం దృష్టికి తీసుకువెళ్లి విశ్వవిద్యాలయాలు దశా దిశా నిర్ధేశిస్తామని హామీ ఇచ్చారు.

## నా శక్తి సామర్థ్యాలు చూసే.. ఈ బాధ్యతలు

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు శక్తి సామర్థ్యాలు, పడిన కష్టం చూసి చంద్రబాబు నాకు ఈ బాధ్యతలు అప్పగించారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత వెనుకబడిన వర్గానికి ఇచ్చిన ప్రాధాన్యత టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పదవి నాకు ఇవ్వడం చాలా ఆనందంగా వుందని అన్నారు. పార్టీలో కాలానుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలి అని యువ నాయకత్వం ముందుకు తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాన్ని పార్టీని సమన్వయం చేసుకుంటామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో న్యాయం చేస్తాం అని తెలిపారు. బిజెపీ, జనసేనను సమన్వయం పరచుకుంటాను, నామినేటెడ్ పదవులు ముగ్గురు కార్యకర్తలకు ఇస్తాం అని రాజకీయ వేధింపులు పరంగా పెట్టిన కేసులను వంద రోజుల్లో తీసివేస్తాను అనివివరించారు. కార్యకర్తలు అనేక కష్టాలలో ఉన్నప్పుడు వారికి అండగా ఉంటాం గాజువాక విశాఖప్రభుత్వ భూములుపై అవకతవలకు పై దృష్టి పెడతామని, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వల్ల ఎంత మంది నైపుణ్యం పొందారు వారి గణన చేస్తాం , రాష్ట్రానికి రాజధాని లేని పరిస్థితి చంద్రబాబు సీఎం అయ్యిన మరుక్షణం అమరావతి పనులు మొదలు పెట్టారు.ఏడాదిలోనే అమరావతి పూర్తి అవుతుంది పోలవరాన్ని ప్రాజెక్టు నిర్వీర్యం చేశారు. విశాఖలో రాజధాని అని చెప్పి ఐదేళ్ళు దందాలు చేసారు. అర్దిక రాజధాని అని చెప్పి ఐదేళ్ల దందాలు చేశారన్నారు. అర్ధిక రాజధాని చెయ్యడానికి అడుగులు వేస్తాం గంజాయిని ఉక్కు పాదంతో అణచి వేస్తాం రుషికొండ ప్యాలస్‌కు 700కోట్లు ప్రజాధనం వృదా చేశారు. బ్లూ ఫాగ్ టూరిజం పై చేస్తున్న నిర్మాణాలు వివరాలు చెప్పలేదన్నారు.

## జోనల్ కార్యాలయాలు పరిశీలించిన కమిషనర్

విశాఖపట్నం , జూన్ 18, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఒకటి, రెండు జోనల్ కార్యాలయాలలో ఆధునీకరణ నిర్మాణ పనులను జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మం గళవారం పరిశీలించారు ఈసందర్బంగా కమిషనర్ ఆధునీకరిస్తున్న జివిఎంసీ ఒకటి, రెండు జోనల్ కార్యాలయాలు పనులు దాదాపు పూర్తి అయ్యాయని మిగిలిన పనులు త్వరితగతిన పూర్తి చేసి కార్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీరు శాంసన్ రాజును ఆదేశించారు. రెండువ జోన్ మధురవాడ జోనల్ కార్యాలయంలో అన్ని విభాగాలలో పనులను అందులో ఏర్పాటు చేసిన నూతన సామాగ్రి మీటింగ్ హాల్ నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించారు అనంతరం ఒకటవ జోన్ భీమిలి కార్యాలయాలను పరిశీలించి కార్యాలయంలో అన్ని విభాగాలలో ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని విద్యుత్ వైరులు బహిర్గతం కాకుండా ఏర్పాటు చేయాలని మెట్ల మార్గాలలో కారిడర్లలో అవసరమైన చోట టైల్స్‌ని మర్చి కొత్త టైల్స్‌ని ఏర్పాటు చేయాని అధికా రులని ఆదేశించారు. మధురవాడ భీమిలి జోనల్ కార్యాలయాలలో జరుగుచున్న పనులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ శైలజవల్లి కె. కనకమహాలక్ష్మీను కమిషనర్ ఆదేశించారు.

## వి.ఆర్.పురం మండలంలో గాలివాన భీభత్సం

- ఎగిరిపోయిన ఇళ్ల పైకప్పులు-నేలకొరిగిన భారీ వృక్షాలు
- బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన జమాల్‌ఖాన్



చింతూరు జూన్ 18 ప్రభాతవార్త

వి.ఆర్.పురం మండలంలోని రాజుపేట,ఒడ్డుగూడెం,రేఖపల్లి గ్రామాల్లో ఆదివారం గాలివాన భీభత్సం సృష్టించింది.గాలివాటానికి ఇండ్లపై ఉన్న పై కప్పులు ఎగిరిపోగా ,భారీ వృక్షాలు నేలరాలి ఇండ్లపై పడి రేకుల ఇండ్లు ధ్వంసం అయ్యాయి.దాంతో గ్రామస్తులు విషయాన్ని చింతూరుకు చెందిన ప్రముఖ ఆయుర్వే వైద్యులు జమాల్‌ఖాన్ దృష్టికి తీసుకొని వెళ్ళటంతో స్పందించిన ఆయన భాధిత కుటుంబాలను పరమర్శించారు.తాశీల్దార్ యస్.డి.మౌలానా ఫజిల్‌ను కల్సి భాధిత కుటుంబాల వివరాలను సేకరించారు.మంగళవారం రెవెన్యూ అధికారుల సహాకారంతో సందర్శించి సర్వే నిర్వహించగా దాదాపు 16 కుటుంబాలకు భారీ నష్టం జరిగినట్టు అంచనాకు వచ్చారు.దాంతో స్పందించి జమాల్‌ఖాన్ జెకె చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందరికి రేగులు అందజేసి ఆదుకుంటామని ప్రకటించారు.ఈ కార్యక్రమములో ఆయనతో పాటు వి.ఆర్.వోలు దూలయ్య,గ్రామ పెద్దలు సరఫరాజ్,జెకె ట్రస్టు సభ్యులు షాజహాన్,రియాజ్,నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## చీడిపల్లిలో జలజీవన్ మిషన్ ప్రారంభం

కొయ్యూరు, జూన్18, ప్రభాతవార్త

మండలంలోని అతిమారుమూల బూదరాళ్ల పంచాయితీ, చీడిపల్లిలో రూ. 8లక్షల వ్యవయంతో నిర్మించిన జల్‌జీవన్‌మిషన్ రక్షితమంచి నీటిపథకాన్ని మంగళవారం బూదరాళ్ల సర్పంచ్ సాగినముత్యాలమ్మ, వార్డుమెంబర్ సాగినసంజీవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ-గ్రామంలో ఈ పథకప్రారంభంతో ప్రజలకు తాగునీటికష్టాలు తీరనున్నాయన్నారు. ఈ పథకాన్ని గ్రామస్థులు సద్వినియోపర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు పంచాయితీ పెద్దలు, గిరిజనులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## పల్లాకు రాష్ట్ర తెదేపా పగ్గాలు అప్పగించడం శుభపరిణామం

### -పల్లాకు భాషోపాధ్యాయ సంఘం అధ్యక్షుడి అభినందన

గాజువాక, జూన్ 18, ప్రభాతవార్త



తెదేపా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంఘం విశాఖ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఆర్‌కె మాస్టారు పల్లాకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. విద్యావంతుడైన పల్లా శ్రీనివాసరావుకు వ్యవస్థల పట్ల అనుభవం ఉందని ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆయనకు రాష్ట్ర పగ్గాలు అప్పగించడం శుభపరిణామం అని అన్నారు. భాషోపాధ్యాయుల సమస్యలను పల్లాకు వివరించినట్లు ఆర్కే తెలిపారు. ఆయనతో పాటు 88వ వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ముమ్మిడివరపు రాము తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర హోం మంత్రి అనితమ్మను కలిసిన మెరుగు..

నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద తీనార్ల ఎంపిటిసి సభ్యులు మెరుగు నాగేశ్వరరావు రాష్ట్ర హెూంశాఖ మాత్యులు వంగలపూడి అనితను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గానికి మంత్రి పదవి రావడం అది మీ ద్వారా సాధ్యమవడం సంతోషంగా ఉందని నాగేశ్వరరావు అనితమ్మతో అన్నారు.

## ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదు..

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త



ఈవీఎంలపై 2019లో జరిగిన ఎన్నికలపై జగన్ రెడ్డి ఆనాడు ఈవీఎంలు గొప్పగా పనిచేస్తున్నాయని, 50 ఈవీఎంలు అందరి సమక్షంలో తనిఖీలు చేసిన తర్వాతే ఏ పార్టీకి ఓటు వేస్తున్నారో, వివీ ప్యాడ్‌లో గుర్తు సరి చూసుకున్న తర్వాతే ఎన్నికల్లో ఉపయోగిస్తారని తనకి 151 సీటు వచ్చినప్పుడు గొప్పగా ఉన్నాయని చెప్పిన జగన్ రెడ్డి 2024లో ఓటమి చెందిన తర్వాత ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేయడ వైసిపి కార్యకర్తలను, నాయకులను కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతున్నట్లు ఉందని తెలుగుదేశం పార్టీ మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఇటీవల అమెరికాలో ఎన్నికల్లో ఈవీఎంలుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ఎలాన్ మస్కా మాట్లాడరని, ఈవీఎంలు వాడొద్దని బ్యాలెట్ పేపరు వాడాలని అమెరికాలో డిమాండ్ చేసిన దాన్ని పురస్కరించుకొని, ఆంధ్ర ఎలాన్ మస్క జగన్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందని, గెలిస్తే నన్ను చూసి ప్రజలు ఓట్లు వేశారని, ఓడితే ఈవీఎంలపై నెపం నెట్టు వేయడం జగన్ రెడ్డికే సాధ్యమని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. ఓటమి చెందిన తర్వాత జగన్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి కళ్ళు మూసుకుని పరిపాలన చేశామని పశ్చాత్తాప పడకుండా ప్రజలకు నేను డబ్బులు ఇచ్చాను నాకు ఓట్లు వేయలేదు ఏదో జరిగిపోయింది అని ఆత్మస్తుతి పరనిందలు మాని తమ 5సం.ల పరిపాలనపై సమీక్ష చేసుకుంటే వాస్తవాలు తెలుస్తాయని పచ్చని ప్రకృతిని, పర్యావరణాన్ని నష్టం కలిగించి, ప్రజలను ఇబ్బందులు పెట్టి, షాపులు మూయించి , స్కూల్ పిల్లలకు పెళ్లిళ్లు గురించి, ఈకల గురించి, పేదలకు పెత్తందారులకు పోటీ అని చెప్పి ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ కోట్లకు పడగలెత్తిన జగన్ రెడ్డి మాటలు దెయ్యాల వేదాలు వల్లించిన చందంగా ఉందని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. పులివెందులలో రాజీనామా చేసి ఎన్నికల కమిషన్ దగ్గరికి వెళ్లి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేయాలని, అక్కడ బ్యాలెట్ పేపర్ తో ఎన్నికలు నిర్వహిస్తే, మొన్న వచ్చిన మెజార్టీ కూడా రాదని, వైనాట్ 175 ఆరా మస్తానా ఇచ్చిన సర్వేను పట్టుకొని వైసీపీ నాయకులకు కార్యకర్తలకు మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు ఆశలు కల్పించి వారిని నిండా ముంచేసారని తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రభుత్వ ధనంతో విలాసవంతమైన ఏర్పాట్లు చేసుకుని అనుభవించారని, ఓటమి చెందిన తర్వాత కూడా ఇంకా నేను ముఖ్యమంత్రి హోదాలోనే ఉన్నానని భ్రమల్లో ప్రైవేట్ సెక్యూరిటీని 30 మందిని నియమించుకొని జగన్ రెడ్డి ఆనందపడుతున్నారని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు.

## నడి సముద్రంలో బోటు అగ్నిప్రమాదం

### ఏడుగురు మత్స్యకారులు సురక్షితం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



సముద్రంలో వేటకు వెళ్లిన బోటు అగ్ని ప్రమాదా నికి గురైంది. ఈ సంఘటన సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగింది. విశాఖపట్నం దక్షిణం వైపు 28 నాటికన్ మైళ్ళ దూరంలో బోటులో వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు సురక్షితంగా బయటపడి, మంగళవారం ఉదయానికి స్థానిక ఫిషింగ్ హార్బర్‌కు చేరుకున్నారు. ప్రమాదం నుండి వారిలో వాసుపల్లి రాజు(36), వాసుపల్లి అప్పన్న(58), వాచుపల్లి దాసీలు(41), వాసుపల్లి అప్పారావు(41), గనగళ్ల ఎరికొండు(40), మైలపల్లి ఎర్రయ్య (50), కనగళ్ల పోలిరాజు(20) ఉన్నారు. బోటు దగ్ధం కావడంవల్ల దాని యజమానికి రూ.30 లక్షలు మేర నష్టం కలిగిందని, ఫిషింగ్ హార్బర్ మెకనైజ్డ్ బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ మీడియాకు తెలిపారు. సురక్షితంగా బయటపడ్డ మత్స్యకారులకు ఆశ్రయం కల్పించామన్నారు. సంఘటనలో నష్టపోయిన బోటు యజమానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందివ్వాలని కోరారు.

### అర్ధరాత్రి నడిసముద్రంలో ఏం జరిగిందంటే..

విశాఖ జిల్లా కేంద్రానికి 70 కిలోమీటర్ల దూరంలో తూర్పు బంగాళా ఖాతం తీరంలో ఉన్న పూడిమడక సమీపంలో ఈ ఘటన చేసుకుంది. మహేష్ అనే మత్స్యకార బోట్ యజమాని తన మిగతా ఆరుమంది మత్స్యకార సోదరులతో కలిసి ఉదయం ఒంటి గంట సమయంలో వేటకు వెళ్లారు. సుమారు ఐదు నాటికల్ చేపల వేట చేస్తుండగా బోటులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఆ సమయంలో బోటులో ఏడుగురు మత్స్యకారులు ఉన్నారు. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో ఆ ఏడుమందికి దిక్కు తెలియ లేదు. దూకుదామని అనుకున్నా అక్కడనుంచి ఒకసారి దూకితే బయటకు రావడం అంత సులభం కాదు. మరోవైపు బోట్ మొత్తం తగలబడి పోతోంది. కళ్ళముందు రూ. 40 లక్షల విలువైన బోట్ తగల బడడమే కాదు.. తమ ప్రాణాలు ఏ క్షణమైనా గాల్లో కలిసి పోతాయేమో అని భయం నెలకొంది. ఫోన్స్ ఉన్నా అక్కడ సిగ్నల్ లేకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటున్న సమ యంలో తగలబడుతున్న మహేష్ బోట్‌ను కిలోమీటరు దూరంలో ఉన్న మరో బోట్‌లో ఉన్న మత్స్య కారులు గమనించారు. దీంతో వెంటనే తగలబడుతున్న బోట్ వైపుకు వెళ్లారు. అక్కడకు వెళ్లే సమ యానికి మత్స్యకార సోదరులు హాహా కారాలు వినిపించాయి. వెంటనే ఆ బోట్ దగ్గరకు వెళ్ళి ముందు అందులో ఉన్న 7 మందిని అతి కష్టం మీద వేరే బోట్‌లోనికి తీసుకురాగలిగారు. అలా బోటు మంటల్లో చిక్కుకున్న మత్స్య కారులు ప్రాణాలతో బయటపడిన వెంటనే మహేష్ బోట్ పూర్తిగా కాలిపోయింది. ప్రాణాలతో బయట పడినా తమ జీవనోపాధికి ఉపయోగపడే బోట్ తగలపడి పోవడం, ఇన్సూరెన్స్ కూడా లేకపోవడంతో గంగపుత్రులు అంతులేని ఆవేదనకు గురవుతున్నారు. రూ.40లక్షల ఆస్తి నష్టం జరిగిందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదానికి గురైన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎంపీ సిఎం రమేష్‌ని కలిసిన ఏపీ ఛాంబర్స్ బృందం

విశాఖపట్నం, జూన్18, ప్రభాతవార్త

ఏపీ ఛాంబర్స్ బృందం విశాఖపట్నంలోని ఓ హోటల్లో అనకాపల్లి నియోజకవర్గం నుండి లోక్‌సభ ఎంపీ సిఎం రమేష్‌ని కలిసింది. ఏపీ ఛాంబర్స్ అచ్యుతాపురంలో ఏపిసెజ్‌కి సంబంధించిన సమస్యలపై సీఎం రమేష్‌కి వినతిపత్రం సమర్పిం చారు. ఛైర్మెన్ శ్రీనాథ్ చిట్టూరి, పైడా కృష్ణ ప్రసాద్, ఈసీ సభ్యులు కెఆర్బీ ప్రకాష్, సుధీర్ ములగాడ, మహిళా విభాగం చైర్‌పర్సన్ డా.గీతా శ్రీకాంత్, హోటల్స్, టూరిజం సబ్ కమిటీ చైర్‌పర్సన్ ఎంవి పవన్ కార్తీక్, సభ్యులు శ్రీనివాసబాబు, గణేష్ కుమార్, దాడి రత్నాకర్, ఇతరులు గౌరవనీయులైన ఎంపీని కలిశారు.

## ట్రైన్లో ప్రయాణీకుల సమస్యలు వింటూ మంత్రి జర్నీ

నక్కపల్లి, జూన్ 18, ప్రభాతవార్త



ఏపీ మంత్రి వంగలపూడి అనిత ఓ సాధారణ ప్రయాణీకురాలిలా వందే భారత్ ట్రైన్లో నేడు ప్రయాణం చేశారు. విశాఖపట్నం నుంచి విజయ వాడకు ఆమె వెళ్లారు. రైలులోని ప్రయాణీకుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారి యోగక్షేమాలపై ఆరాతీశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి.

## పైడితల్లమ్మా.. కరుణించమ్మా..!

- వైభవంగా అప్పన్న సోదరి పండగ - అమ్మవారిని దర్శించుకున్న గంటా
- పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు

సింహాచలం జూన్ 18 ప్రభాతవార్త :



శ్రీ వరాహాలక్ష్మినృసింహాస్వామివారి సోదరిగా ఏడు గ్రామాలు ప్రజలు ఆరాధ్య దైవం శ్రీపైడితల్లిమ్మ వారి వార్షిక పండుగ వైభవంగా జరుగుతోంది. సమీపపక్కల గ్రామాలు నుండి తరలివచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకుంటున్నారు. భారీగా



తరలివచ్చిన భక్తులతో అమ్మవారి ఆలయం కిక్కిరిసి పోయింది. దేవస్థానం ఈఓ ఎస్.శ్రీనివాస మూర్తి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేయించుకున్నారు. భీమిలి పట్నం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకున్నారు. ఈఓ ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశరు. గంటా పేరున అర్చకులు సంప్రదాయ పూజలే చేశారు. సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజి సభ్యులు ,గంట్ల. శ్రీనుబాబు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. సింహాచలం దేవసా ్ధనంతో పాటు పలువురు స్వచ్ఛంధ సేవకులు ,కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో సేవలు అందించారు. విద్యుత్ దీపాలు వెలుగులోపలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వార్డు కార్పోరేటర్ పి.వి.నరసింహాం ,వార్డు నాయకులు గుసిడి.శంకరరావు ,భక్తులు పాల్గొన్నారు.

## పదో వార్డులో కార్పొరేటర్ మద్దిల పర్యటన



ఆరిలోవ, జూన్ 18, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డులో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి మంగళ వారం వార్డులో సమస్యలు తెలుసుకు నేందుకు పర్యటించారు. బిఎన్ఆర్ నగర్, తోటగరువు తదితర ప్రాంతాల్లో రోడ్డు, డ్రైన్లు, వీధి లైట్లు, కరెంట్ పోల్స్, వాటర్ సప్లై, కులయాలు తదితర సమస్యలపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. సమస్యలు ఉన్న చోట అధికారు లతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీవీయంసీ అధికారులు, వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్, 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కేతా సత్యనారాయణ. కొండమ్మ, బుజ్జమ్మ, ప్రభ, రమా తదితరులు పాల్గొన్నారు.

## గృహాల అవసరాలకు అనుగుణంగా హాయర్

ఆరిలోవ, జూన్ 18, ప్రభాతవార్త


హాయర్ ఇండియా ప్రీమియం గ్లాస్ డోర్ రిఫ్రిజిరేటర్లను ఫీనిక్స్ పేరుతో పరిచయం చేస్తుందని ఇందులో ఎన్నో ప్రత్యేకతలున్నాయని మీడియా ప్రతినిధి తెలపారు. దీనిద్వారా డైరెక్ట్ కూల్ రేంజ్లో తన ఆవిష్కరణల వారసత్వాన్ని కొనసాగిస్తోందని హాయర్ ఇండియా డైరెక్ట్ కూల్ గ్లాస్ డోర్ రిఫ్రీజిరేటర్ల విస్తృత శ్రేణిని ఏకైక బ్రాండ్ ఇండస్ట్రీలో హాయర్ ఇండియా మాత్రమే అని దీంతో కొత్త సిరీస్‌లు సొగసైన ప్రీమియం గ్లాస్ డిజైన్ను కలిగి ఉంటాయన్నారు. కొత్త రిఫ్రీజిరేటర్లు 185, 190 లీటర్ల కెపాసిటీలతో అన్ని రిటైల్ ఛానెల్లలో అందుబాటులో ఉన్నాయని, కొత్తగా ప్రారంభించబడిన రిఫ్రిజిరేటర్ల ఆధునిక భారతీయ గృహాల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయన్నారు. ఫీనిక్స్ రిఫ్రిజిరేటర్లు సౌకర్యవంతమైన నిల్వ కోసం బేస్ డ్రాయర్తో య, సమర్ధవంతమైన కూలింగ్ కోసం డైమండ్ ఎడ్జ్ ఫ్రీజింగ్ టెక్నాలజీ, వోల్టేజ్ హెచ్చుతగ్గుల సమయంలో కూడా నిరంతరాయంగా పనితీరు కోసం స్టెబిలైజర్-ఫ్రీ ఆపరేషన్తో వస్తాయన్నారు.

## కోరమండల్ ఇంటర్నేషనల్ ఐసిఏఆర్ ఎన్బిఎస్ఎస్ ఎల్ యుపిల మధ్య ఎంఓయు

అల్లిపురం, జూన్ 18, ప్రభాతవార్త

నేషనల్ బ్యూరో ఆఫ్ సాయిల్ సర్వే ల్యాండ్ యూజీ ప్లానింగ్ నాగపూర్ ఒక అవగాహన ఒప్పందం ను ఎరువులు పంటల రక్షణ రసాయనాలు ప్రత్యేక పోషక ఉత్పత్తుల ప్రముఖ తయారీదారు కోర మాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సిఐఎల్)తో చేసుకుంది. ఈ అవగాహన ఒప్పందం పై 13జూన్ 2024న సంతకాలు జరిగాయి. ఈ భాగస్వామ్యం ద్వారా మహారాష్ట్రంలోని రైతులకు ముఖ్యంగా విదర్భ మరత్వాడా ప్రాంతాలలో రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు మెరుగైన భూసార పరీక్ష ఆధారిత పంట పోషకాహార నిర్వహణను విస్తరించడం లక్ష్యంగాపెట్టుకున్నారు.ఈ భాగస్వామ్యం ఎన్బిఎస్ఎస్ఎల్ యుపి తయారుచేసిన భూసార పరీక్ష ఆధారిత అంశాలపై దృష్టి పెడుతుంది మెరుగైన భూసారం కోసం, ప్రాంతం పంట ఉత్పాదకతను మెరుపరచడానికి కోరమాండ్ అందించిన ఉత్తమ పోషక నిర్వహణ పరిష్కారాలపై దృష్టి పెడుతుంది. ఈ భాగస్వామ్యం మరింత మెరుగైన సమన్వయం పరిశోధన ఫలితాలు రైతులకి చేరడం వ్యవసాయం పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది ఎంఓయు సంతకం నాగపూర్‌లోని ఐసిఏఆర్ ఎన్బిఎస్ఎస్ఎల్ యుపి డైరెక్టర్ డా.ఎన్‌జి పాటిల్ వివరాలు వెల్లడించారు.

## 21న శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, జూన్ 21, ప్రభాతవార్త

స్థానిక మెయిన్‌రోడ్డు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో ఈనెల 21న మన్యుసూక్తహోమం నిర్వహించనున్నారు. శుక్రవారం పౌర్ణమి నాడు ఉదయం 9గంటలకు నిర్వహించనున్నారు. ఈ హోమం రుసుము 516/- చెల్లించాలని ఈ ఫలితం నరఘోష, శత్రుఘోషం, బుణబాధ నివారణ గృహదోష శాంతి, కార్యసిద్ధి కలుగును అని ఆలయ కార్యనిర్వాహక అధికారి అడ్ల జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగిస్తే అందరికీ ఆరోగ్యం



ఆనందపురం, జూన్ 18, ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఆహారంగా వినియోగిస్తే అందరూ ఆరోగ్యవంతంగా జీవించవచ్చని బిఆర్‌బి నాయుడు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని తుర్లువాడలో నిర్వహిస్తున్న ప్రకృతి వ్యవసాయ పంటల క్షేత్రాన్ని మం గళవారం ఆస్ట్రేలియా వ్యవసాయ శాస్త్రవేత్త రేబెకా జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా సర్పంచ్ బిఆర్‌బినాయుడు మాట్లాడుతూ రసాయనిక ఎరువులను వినియోగించుకుండా జీవామృతం బీజామృతంలను ఎరువుగా వినియోగించడం వల్ల నాణ్యమైన ఉత్పత్తులు వస్తున్నాయన్నారు. జిల్లా వ్యవసాయ అధికారులు కృష్ణా రావు మోహనరావు, ప్రకాష్‌లు మాట్లాడుతూ ఆవుపేడ, మూత్రం వేపాకు, బెల్లం పుట్ట మట్టి, నిమ్మకాయలు, నీళ్లతో కలిపి జీవీమృతం తయారు చేసి ఆకుకూరలు కూరగాయలు, చిరుధాన్యాలను పండిస్తున్నామని వాటికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా శాస్త్రవేత్త రేబాక రైతులను అభినందించారు. అక్రమ ఆదినారాయణ బాయన కోటి, రెల్లి సూరిబాబు రైతులు పాల్గొన్నారు.

## ఇడిపల్లిలో తునికాకు గోడౌనుకు నిప్పుపెట్టింది మావోయిస్టులే

- తునికాకు కార్మికులను గుత్తేదారు మోసం చేసినట్టు ఆరోపణ - ఆజాద్ పేరుతో లేఖ

చింతూరు జూన్ 18 ప్రభాతవార్త



ఏడుగురాళ్ళపల్లిలోని తునికాకు గౌడౌన్‌లో తునికాకు బోరాలకు నిప్పు పుట్టింది తామే అంటూ మావోయిస్టులు లేఖను విడుదల చేశారు.భారత కమ్యూనిస్టు పార్టీ(మావో యిస్టు) భద్రాద్రి కొత్తగూడెం -అల్లూరి సీతారామరాజు డివిన్ కమిటి(బికే-ఎఎస్ఆర్) పేరుతో ఆజాద్ పేరుతో లేఖను విడుదల చేశారు.తునికాకు గుత్తేదారు ఫింగళి సంపత్‌రెడ్డి తునికాకు మోడు కొట్టిన కార్మికులకు నేటికి పూర్తి స్ధాయిలో కూలి చెల్లించలేదని,ఒప్పందం ప్రకారం తునికాకు కార్మికులకు చెల్లించాల్సి న కూలి డబ్బులను చెల్లించకుండా ,తక్కువ ధరకు తునకాకు కొనుగోలుకు ప్రయత్నం చేశాడని,కల్లేదారు కమీషన్‌తో పాటు ఇతర పనులకు కూడా కూలీ విషయంలో ఇష్టారాజ్యాంగ వ్యవహరించి కార్మికులను బెదిరించినట్టు లేఖలో పేర్కొన్నారు. తనకు ఉన్న అంగ,అర్ద బలగాలతో పేదలను మోసం చేయాలని చూశాడని,కూలీ డబ్బులు అడిగితె బూతులు తిట్టి బెదిరించాలని చూసినట్టు పేర్కొన్నారు.ప్రజల నిర్ణయం మేరకు తునికాకు బోరాలు దగ్ధం చేశామని,భవిష్యత్తులో ఇటువంటి గుత్తెదారులకు ప్రజల చేత శిక్ష తప్పదని లేఖలో హెచ్చరించారు.

## గ్రామదేవతలను దర్శించుకున్న గంటా

విశాఖపట్నం, జూన్ 18, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలోని పలు గ్రామ దేవతల పండుగల్లో మంగళవారం పాల్గొన్నారు. అడవివరం గ్రామదేవత సింహాద్రి అప్పన్న సోదరి శ్రీ పైడితల్లమ్మ అమ్మవారికి గంటా శ్రీనివాసరావు పట్టు వస్త్రాలు సమర్పించారు సింహాచలం దేవస్దానం ఈవో ఎం శ్రీనివాసమూర్తి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

# ప్రత్యర్థి ఓట్ల కంటే నా మెజారిటీయే ఎక్కువ

**-అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా - విజయోత్సవ సభలో ఎమ్మెల్యే గంటా**



**భీమిలి, జూన్ 18, ప్రభాతవార్త**

భీమిలిలో తనకు వచ్చిన మెజారిటీ కంటే ప్రత్యేర్థికి వచ్చిన ఓట్లు తక్కువని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద మెజారిటీ ఇచ్చి ఆశీర్వదించిన భీమిలి ప్రజానీకానికి జీవితాంత రుణపడి ఉంటానని చెప్పారు. ఎన్నికల ప్రచారంల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. పద్మనాభం మండలం కొయ్యపేట పాండ్రంగి గ్రామాల్లో మంగళవారం జరిగిన విజయోత్సవ సభల్లో ఆయన మాట్లాడుతూ 2014 లో సాధించిన రికార్డు మెజారిటీ ని మళ్లీ తానే అధిగమించడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఇంట్లో పెద్ద కొడుకు లా అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. అయిదేళ్లుగా కార్యకర్తలుఅనుభవించిన కష్టాలు తనకు తెలుసునని ఇక నుంచి వాళ్లు కాలర్ ఎగరేసుకుని తిరగవచ్చని చెప్పారు. వైసీపీ పాలనలో ఒక్కసారి కూడా జాబ్ క్యాలెండర్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసారని విమర్శించారు. రాష్ట్రంలోకి నిరుద్యోగులకు ఆశాజ్యోతి గా కూటమి అధికారంలో కి రాగానే 16,347ఉద్యోగాలతో మోగా డీఎస్సీ ని ముఖ్యమంత్రి ప్రకటించారు. సామాన్యుడిని సైతం భయభ్రాంతులను చేసిన ల్యాండ్ టైటలింగ్ యాక్టు ను హామీ ఇచ్చిన విధంగానే రద్దు చేశామన్నారు. పెన్షన్ పెంపు అనన క్యాంటీన్ల పునరుద్ధరణ నైపుణ్య పెంపు ద్వారా ఉపాధి మార్గాలు పెంచే అయిదు అంశాలపై సంతకాలు చేసిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుపై కొత్త ఆశలు చిగురింపచేశారని గంటా చెప్పారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. మాజీ మంత్రి ఆర్ఎస్‌డిపి అప్పల నరసింహరాజు కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్‌బాబు, స్వామి వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు అలుపెరుగని పోరాటం

**-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబాబు - విశాఖ బార్ అసోసియేషన్ న్యాయవాదులు**



**విశాఖపట్నం జూన్ 18, ప్రభాతవార్త**

విశాఖ బార్ అసోసియేషన్ న్యాయవాదుల అందరం కలిసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు నష్టం వాటిలేటట్లు తీసుకు వచ్చినటువంటి ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలంటూ అలుపెరగని పోరాటం చేయటమైనది, దానికి ప్రతిఫలమే నేటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం అనంతరం తన రెండవ సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు చేశారన్నారు. న్యాయవాదులు చేసినటువంటి రిలే నిరాహార దీక్షలు ఫలించిన సందర్భంగా విశాఖ లీగల్ సెల్ ప్రెసిడెంట్ బత్తి రాజశేఖర్ ఆద్వర్యంలో విశాఖ టిడిపి ఎంపీ శ్రీభరత్ , టిడిపి పార్లమెంటరీ ప్రెసిడెంట్ గండి బాబ్జి సీతమ్మ రాజుసుధాకర్ సమక్షంలో జిల్లా కోర్టు వద్ద ఉన్నటువంటి తెలుగు తల్లి విగ్రహం కు పూలమాలలు వేసి ముఖ్యమంత్రి , వపన్‌కళ్యాణ్ , నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేస్తూ కేక్ కట్ చేసుకోవడం జరిగింది. ఈకార్యక్రమానికి టిడిపి లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ గిరిధర్ పృద్విరాజ్ ఎస్ కృష్ణమోహన్ ఎస్వీ రమణ, ఎస్ సతీష్‌కుమార్, బాలకృష్ణ దంతా నరేష్ ఎన్ మాధవరావు దుర్గాప్రసాద్ కన్నూరు అప్పలనాయుడు, బాలజీ, శ్రీధర్ మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో అగ్నిప్రమాదం

**విశాఖ క్రైం- ప్రభాతవార్త**

ప్రముఖ కింగ్ జార్జి ఆసుపత్రిలో సోమవారం అర్థరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. సీఎస్ఆర్ బాక్ మూడో అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అయితే దట్టంగా పొగ అలముకోవడంతో వెం టనే సిబ్బంది అప్రమత్తమయ్యారు. సిబ్బంది రోగులను హుటాహుటిన పక్క వార్డుకు తరలించారు. దీంతో ప్రాణాపాయం తప్పింది. సీఎస్సార్ బ్లాక్ ఐసియూ వార్డులోని వెంటిలేటర్ బ్యాటరీ పేలడంతోనే ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారు. రాత్రి విధుల్లో ఉన్న వైద్యులు హుటాహుటిన అక్కడికి చేరుకుని వార్డులో ఉన్న ఏడుగురు రోగులను పిల్లలు, సర్జికల్ ఐసియూకి తరలించారు. తర్వాత వెంటిలేటర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. అగ్నిమాపక శాఖ అధికారులు వచ్చే సరికి మంటలు అదుపులోకి వచ్చాయి. కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డా.శివానంద ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులందరూ సురక్షితంగా ఉన్నారని చెప్పారు. ప్రమాదానికి దారి తీసిన కారణాలపై విచారణ జరిపిస్తామన్నారు. రాత్రి 12గం.ల సమయంలో ప్రమాదం చోటుచేసుకుందని ఒంటి గంట సమయానికి పూర్తిగా అదుపులోకి వచ్చిందని తెలిపారు.



**వైసిపి అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్‌ను తన క్యాంపు కార్యాలయంలో కలిసిన గాజువాక లోకల్ హీరో, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి - గాజువాక, ప్రభాతవార్త**


## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాడుగుల, చోడవరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-12-2021 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016


# పిఎం కిసాన్ నిధులను సద్వినియోగం చేసుకోవాలి



**ఆనందపురం, జూన్ 18, ప్రభాతవార్త**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న పీఎం కిషాన్ యోజన నిధులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి అప్పల స్వామి కోరారు. మండలంలోని వేములవలస రైతు భరోసా కేంద్రంలో మంగళవారం నిధులు విడుదల కార్యక్ర మాన్ని రైతులు అధికారులు టీవీ ద్వారా వీక్షించారు ఈసందర్భంగా అప్పలస్వామి మాట్లాడు తూ వేముల వలస బంటుపల్లి వారి కల్లాలకు చెందిన 350మంది రైతులకు రూ. 2వేల చొప్పున జమ అయ్యాయని చెప్పారు. ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ కార్య దర్శి నరసింగరావు జిల్లా శిక్షణ కేంద్రం ఏ డి ఏ సుబ్రహ్మణ్యం, భీమిలి ఏడిఏ విజయ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి సంధ్యారత్న ప్రభ ఆర్‌బికే సహాయకుడు షేక్ అహ్మద్ గౌస్ రైతులు పాల్గొన్నారు.

# హోంమంత్రి అనితను కలిసిన రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి

**జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖ, విపత్తుల నిర్వహణా శాఖ మంత్రివర్యులుగా నియమితులైన వంగలపూడి అనితను వారి గృహంలో రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత మర్యాద పూర్వకంగా కలిసి ఆమెను బొకే ఇచ్చి ఘనంగా సత్క రించి అభినందనలు తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘించిన స్కూల్ బస్సులపై కేసులు

**ఆనందపురం, జూన్ 18, ప్రభాతవార్త**



నిభందనలు ఉల్లంఘించి నడుపుతున్న స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. మంగళవారం ఆనందపురం మండలంలోని గంభీరం సింహాచలం ప్రాంతాలలో ఉపరవాణా కమిషనర్ రాజారత్నం ఆదేశాల మేర కు అధికారులు స్కూల్ బస్సులను తనిఖీ చేసి ఆరు బస్సులు నిభంధనలు విరుద్ధంగా నడుస్తు న్నట్లు గుర్తించారు. బస్సులను స్వాధీనం చేసు కుని జరిమానాలు విధించారు. తనిఖీలలో అధికా రులు వేణుగోపాలరావు, గణేష్‌రెడ్డి, మాధవి, ప్రకాశరావు, రాజారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కట్టింగ్ ఎడ్జ్ క్వాంట్ ఫండ్ ఆవిష్కరణ

**జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త**

ఆదిత్య బిర్లా సన్‌లైఫ్ వృద్ధిని పెంచడానికి కట్టింగ్-ఎడ్జ్ క్వాంట్ ఫండ్‌ను ఆవిష్కరించింది. ఈ క్వాంట్‌ఫండ్ మార్కెట్‌లోకి ప్రవేశించింది.ఫ్యాక్టర్ ఇన్వెస్టింగ్ ద్వారా పోర్ట్‌ఫోలియో వ్యూహాన్ని పునర్ని ర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సంప్రదాయ రంగ ఆధారిత వర్గీకరణలపై మాత్రమే ఆధార పడ కుండా, ఫండ్ బలమైన రిస్క్-సర్దుబాటు చేసినరాబడి స్టాక్‌లను గుర్తించడానికి విలువ, నాణ్యత అంశా లను కలిగి ఉంటుంది. ఈ పద్దతి, అధునాతన అల్గారిథమ్‌లు, గణాంక నమూనాల మద్దతుతో భావోద్వేగ పక్షపాతాలను తగ్గించడంలో, పెటుటబడి నిర్ణయాలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# 130 నగరాలకు విస్తరించిన అమేజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు

**జగదాంబ, జూన్ 18, ప్రభాతవార్త**

పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ పర్సనల్‌కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి, పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్‌బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీష్ అమే జాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్టు అమేజాన్ ఇండియా ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ తెలిపారు. అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. 4స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్‌పూర్‌ధార్వాడ్, ఉనా, సూరివంటి 130కిపైగానగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.తమ వారపు, నెలవారీ బాస్కెట్‌ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్‌సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు.

# కిరాణా, ఇతర నిత్యవసర ఉత్పత్తులు వేగవంతమైన డెలివరీకి ప్రణాళికలు

**అల్లిపురం, జూన్ 18, ప్రభాతవార్త**

పండ్లు కూరగాయాలు, చిల్డ్ ఉత్పత్తులు సౌందర్యం బేబీ పర్సనల్ కేర్, పెట్‌ఉత్పత్తులు ఇతరనిత్యవసరాలు వంటి తడి, పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్ బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెస్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఫ్రేషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ మాట్లాడుతూఆమేజాన్ ఫ్రెష్ పండ్లు కూరగాయలను 11వేలుకి పైగా రైతుల నుంచి సేకరిస్తారన్నారు. 4స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా ఔరంగాబాద్ హోసియార్ పుర్ ధార్వాడ్ ఉనా, సూరి వంటి 130కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ప్రతినిధి వెల్లడించారు. ఆమేజాన్ ఫ్రెస్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పున:రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130పట్టణాల్లో మా కస్టమర్స్ ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్‌లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా కస్టమర్స్ క్యాష్ బాక్ ఆఫర్స్ బ్యాంక్ డిస్కౌంట్స్ నుంచి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

# నేటి నుంచి జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు

**జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున**

**విశాఖపట్నం,జూన్18 ప్రభాతవార్త**

జిల్లాలోని అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు బుధవారం నుంచి ఆరోలోవ అపోలో ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మంగళవారం తెలిపారు. జర్నలిస్టుతో పాటు వారి జీవిత భాగస్వామికి కూడా ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించనున్నామని స్పష్టం చేశారు. 2023-24 సంవత్సరంలో అక్రిడేషన్ కలిగిన జిల్లాలోని ఆరిలోవలోని అపోలో ఆసుపత్రిలో 19వ తేదీ ఉదయం 8.00 నుంచి 9.30 గంటల మధ్యలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. రిపోర్టులు వచ్చాక వైద్యుడిని సంప్రదించి చెకప్ కూడా చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రోజుకు 50 మంది చొప్పున వారంలో ప్రతి సోమవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహిస్తారన్నారు. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### ప్రాథమిక వివరాలు ఫోన్ ద్వారా తెలియజేయాలి..

వైద్య పరీక్షల నిమిత్తం అక్రిటేషన్ కలిగిన జర్నలిస్టులు ముందుగా వారితో పాటు వారి జీవిత భాగస్వామి ప్రాథమిక వివరాలను సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో ఈ నెల 17వ తేదీ నుంచి తెలియజేయాలని కలెక్టర్ ప్రకటనలో సూచించారు. పిఆర్‌వో కిశోర్ కు ఫోన్ నెం ద్వారా కార్యాలయ పనివేళ్లలో తెలియజేయాలని చెప్పారు. వైద్య పరీక్షలు చేయించే నిమిత్తం ముందు రోజే ఆసుపత్రి వారికి వివరాలు పంపించాల్సి ఉన్నందున జర్నలిస్టులు సబంధిత వివరాలను సమాచార శాఖ అధికారులకు అందజేయాలని సూచించారు.

# శ్రీభరత్‌ను కలసిన నేచురల్ లివింగ్ ఎక్స్‌పో సభ్యులు



**విశాఖపట్నం,జూన్18 ప్రభాతవార్త**

నేచురల్ లివింగ్ ఎక్స్‌పో సభ్యులు ఎంపీ శ్రీభరత్ ను మంగళవారం లాసన్స్‌బే కాలనీలో గల ఎంపీ పార్టీ కార్యాలయంలో కలిసారు. ఈసందర్భంగా వారు భరత్‌తో పలు అంశాలపై సమీక్షించారు. సభ్యుల తో సమావేశంలో సభ్యులతో సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా తాము నేచు రల్ లివింగ్ ఎక్స్‌పో ,స్థిరమైన ఉత్పత్తులు , వారాంతాల్లో క్రమం తప్పకుండా రైతులు మార్కెట్ ,చెత్త పారవేయడం కోసం రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అనేక ఇతర సమస్యల గురించి చర్చించారు. ప్రతీ ఒక్కరూ అంతర్గతంగా చర్చించుకోవాని ,సాధారణ కార్యసాధన సమస్యలతో మన ఆందోళనలకు ప్రాధాన్యతనివ్వాలని ఆపై గొప్ప ఆలోచనలతో ముందుకు రావాలని శ్రీభరత్ వారికి సూచించారు. ఈ క్యాక్రమంలో సంధ్య, అనిల, పర్వీన్, జిజ, హేమ , వై.శ్రావ్య, స్వాతి ,కవిత, సోనాల్, రజనీ, అనూష, తులసి, భార్గవి,నీతు తదితరులు పాల్గొన్నారు.



**వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మంగళవారం తాడేపల్లి ఆయన నివాసంలో వైఎస్ఆర్‌పీ మహిళా జోనల్ ఇన్చార్జి బెందాళం పద్మావతి మర్యాదపూర్వకంగా కలిసారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త**

# 2024 ఒలింపియాడ్ పరీక్షల్లో అంతర్జాతీయ టాప్ ర్యాంకులు సాధించిన విశాఖ విద్యార్థులు




**జగదాంబ, జూన్ 17, ప్రభాతవార్త**

2023-24 సంవత్సరానికి ఎస్‌ఒ ఎఫ్ ఒలింపియాడ్ పరీక్షల్లో విశాఖ పట్నంకు చెందిన ముగ్గురు విద్యార్థులు అంతర్జాతీయ టాప్ ర్యాంకులు సాధిం చారు. పోలాక్స్ స్కూల్‌లో 1వ తరగ తిచదువుతున్న బి సుహాస్ ఇంటర్నే షనల్ జనరల్ నాలెడ్జ్ ఒలింపియాడ్‌లో మొదటి ర్యాంక్ సాధించి అంతర్జాతీయ గోల్డ్‌మెడల్, మెరిట్ సర్టిఫికేట్ సాపం దించాడు. రవిజీస్ లిటిల్ చాంప్స్ స్కూల్‌లో 1వ తరగతి చదువుతున్న పి.హవ్య ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో మొదటి ర్యాంక్ సాధించి అంతర్జాతీయ బంగారుపతకం, మెరిట్ సర్టిఫికేట్ అందుకుంది. ది ప్రెసిడెన్సియల్ స్కూల్‌లో 1వ తరగతి చదువులున్న నడిపిల్లి ఖ్యాతిశ్రీ అంతర్జాతీయ గణిత ఒలింపియాడ్‌లో రెండోర్యాంక్ సాధించి అంతర్జాతీయ రజత పతకం,మెరిట్ సర్టిఫికేట్‌ను సాధించింది.ఎస్‌ఒఎస్ ఒలింపియాడ్‌లో విశాఖ నుండి 45,166 మంది విద్యార్థుల తోసహా 70 దేశాలలో సుమారు మిలియన్ల మంది విద్యార్థులు పాల్గొన్నారు.


## వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, KONAKALLA HOTHA VENKATA NAGA HARINATH BABU S/O KONAKALLA SUBBA RAO R/O 3A-12/21, NUNNAVARI STREET, ELURU, changing my name from KONAKALLA HOTHA VENKATA NAGA HARINATH BABU to KONAKALLA HARINATH BABU S/O KONAKALLA SUBBARAO hence forth being called as KONAKALLA HARINATH BABU for all purposes. (Ro.No.11702)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆర్ఏసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమ'స్ ట్విన్‌బ్లిస్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా: శ్రీ రత్నాల సాయి ప్రసాద్ చౌదరి, తండ్రి : చక్రపాణి చౌదరి, డోర్ నెం.31-8-10/25, సాయిరత్న ఎన్‌క్లేవ్, ఫ్లాట్ నెం.2, ఎఫ్ఎఫ్-2, శాతవాహన నగర్, కూర్మన్నపాలెం, విశాఖపట్నం - 530046.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: 1. హోమ్‌లోన్ అకౌంట్ నెం.31433671749, 2. హోమ్ లోన్ టాప్ అప్ అకౌంట్ నెం.38478532407.
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.19-05-2024 నాటికి రూ.10,92,668/- (అక్షరాల పది లక్షల తొంభై రెండు వేల ఆరు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.20.05.2024 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 20-05-2024. ఎన్‌పిఏ తేది: 18-05-2024
V) ఆస్తి వివరములు: గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం.127 పార్ట్, పట్టా నెం.52 లోని 500 చ॥గ॥లు లేదా 418.065 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఫ్లాట్ నెం.42, దక్షిణం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ఫ్లాట్ నెం.40, ఉత్తరం : ఫ్లాట్ నెం.34. కొలతలు : తూర్పు : 90'.0" లేదా 27.45 మీ॥లు, దక్షిణం : 50'.0" లేదా 15.25 మీ॥లు, పడమర : 90'.0" లేదా 27.45 మీ॥లు, ఉత్తరం : 50'.0" లేదా 15.25 మీ॥లు.
పైన తెలిపిన మొత్తం 500 చ॥గ॥ల విస్తీర్ణంలో 41.66 చ॥గ॥లు లేదా 34.833 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంలోని "సాయిరత్న ఎన్‌క్లేవ్" మొదటి అంతస్తు నందు 900 చ॥అ॥ల విస్తీర్ణంతో, స్టిల్ట్ ఫ్లోర్ నందు 120 చ॥అ॥ల కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.2. హద్దులు : తూర్పు : కామన్ కారిడార్, దక్షిణం : ఫ్లాట్ నెం.3 యొక్క ఉమ్మడి గోడ, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఫ్లాట్ నెం.1 యొక్క ఉమ్మడి గోడ.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కూర్మన్నపాలెం బ్రాంచ్ (8998), విశాఖపట్నం వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 18-06-2024 — అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## SBI భారతీయ స్టేట్ బ్యాంక్

ఆర్ఏసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమ'స్ ట్విన్‌బ్లిస్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం-530007

**(రూలు-8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఏసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమ'స్ ట్విన్‌బ్లిస్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 (రూల్సు) నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో చట్టరీత్యా వారసులు: 1. జి. వరుణ్ రెడ్డి, తల్లి : వి. కోమలి (లేటు), ఎమ్ఐజి-2, బ్లాక్-1, సుభాషిణి అపార్ట్‌మెంట్స్, విశ్వేశ్వరయ్య నగర్, గాజువాక, విశాఖపట్నం - 533046. 2. ప్రదీప్ రెడ్డి, తల్లి : వి. కోమలి (లేటు), ఎమ్ఐజి-2, బ్లాక్-1, సుభాషిణి అపార్ట్‌మెంట్స్, విశ్వేశ్వరయ్య నగర్, గాజువాక, విశాఖపట్నం - 533046 వారు తేది:17-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.18,62,274/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై రెండు వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.18-01-2024 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది:17-01-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్థిని తేది:13-06-2024న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది:17-01-2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.18,62,274/- (అక్షరాల పద్దెనిమిది లక్షల అరవై రెండు వేల రెండు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే)+ తేది.18-01-2024 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు భారతీయ స్టేట్ బ్యాంక్, ఆర్ఏసిపిసి-2, 3వ అంతస్తు, ఎక్సోటికా, హేమ'స్ ట్విన్‌బ్లిస్, డి.నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీ నగర్, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. ఏమైనా జమలు ఉన్నచో తగ్గించబడును.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

శ్రీమతి విక్రమ కోమలి (లేటు), భర్త : లేటు శ్రీ జి. రెడ్డిబాబు గారికి చెందిన ఆస్తి : విశాఖపట్నం జిల్లా, గాజువాక మండలం, ఆటోనగర్, బ్లాక్ 'డి' (విస్తరణ), వడ్లపూడి గ్రామం సర్వే నెం.92, 93 & 94 పార్ట్, బ్లాక్ నెం.1 లోని 409.54 చ॥మీ॥ల అవిభాజ్యపు వాటా భాగంలో 1/12వ వంతు గల 31.128 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి. హద్దులు : ఉత్తరం : షాపింగ్ కాంప్లెక్స్, దక్షిణం : బ్లాక్ నెం.3, తూర్పు : బ్లాక్ నెం.2, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది : 13-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC-2

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## తోటపల్లి కుడి కాలువ పరిశీలించిన ఎమ్మెల్యే

బొబ్బిలి, జూన్ 18, ప్రభాతవార్త



భవిష్యత్‌లో రైతులకు ఏవిదమైన లోటు రాకుండా ప్రణాళికలు సిద్దంచేయాలని అధికార్లను ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబి నాయన) ఆదేశించారు. తోటపల్లి నీరు అందక రైతులు నానాఅవస్థలు పడుచున్నారని దీనిపై కాలువ సామద్యం రైతులు కావలసిన నీటితీరువా గురించి తోటపల్లి కుమార్‌ను అడిగి తెలుసు కొన్నారు. నాణ్యతా లోపం ఇటీవల గండికొట్టిందని దానిపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అలజంగి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లకు శుభాకాంక్షలు తెలిపిన వబ్బిన

శృంగవరపుకోట, జూన్ 18, ప్రభాతవార్త



గుంటూరు జిల్లా తెనాలిలోని జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పౌరసరఫరాలు, ప్రజా వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్య నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్.కోట నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే గెలుపునకు కృషి చేసినందుకు వబ్బిన సత్యనారాయణను మంత్రి నాదెండ్ల అభినందించారు. అలాగే ఎస్.కోట నియోజకవరర్గ పార్టీ స్థితిగతులపై మంత్రి నాదెండ్ల ఆరా తీశారు. నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి నాదెండ్ల సూచించారని వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## అంగవైకల్యం ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలి...

దత్తిరాజేరు, జూన్ 18, ప్రభాతవార్త



ఆరు నుంచి 14 సంవత్సరాలోపు అంగవైకల్యం, బడి మానేసిన పిల్లలను స్కూల్లో చేర్పించాలని ఎంఈవోలు వెంకట్రావు సుధాకరరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాల్లో ఎంపిడివో చంద్రకుమారి అద్యక్షతన నేను బడికి పోదాం అనే కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ వెల్ఫేర్లతో మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఒ మాట్లాడుతూ మండలంలోని 35 గ్రామ పంచాయతీలో 150 మంది అంగవైకల్యం, బడిమానేసిన పిల్లలు సర్వే చేసి గుర్తించామని వారందరికీ గ్రామాల్లో పంచాయతీ కార్యచర్శి వెల్ఫేర్ అసిస్టెంట్ అంగన్వాడీ కార్యకర్త తల్లులు కమిటీ వీలంతా కమిటీగా ఏర్పాటు చేసి గ్రామాల్లో తిరిగి బడిమానేసిన పిల్లలను గుర్తించి వారి పేర్లను నమోదు చేసి మండల కేంద్రానికి పంపించాలన్నారు. ఈ కార క్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు.

## పారాది వంతెనను వెంటనే పునరుద్ధరించాలి

విజయనగరం, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం నుంచి మన్యం జిల్లాతో పాటు ఒడిశా రాష్ట్రాన్ని అనుసంధానించే అంతరాష్ట్ర రహదారిపై ఉన్న పారాది వంతెనను వెంటనే పునరుద్దరించాలని, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎస్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని రూపొందించడంతో పాటు, ప్రస్తుతం వాహనాల రాకపోకలను వీలుగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తాత్కాలికంగా వెంటెడ్ కాజ్‌వేను నిర్మించాలని సూచించారు. పంచాయతీరాజ్, నీటిపారుదల, ఆర్.అండ్.బి గ్రామీణ నీటి సరఫరా, గృహ నిర్మాణ తదితర శాఖల ఇంజనీరింగ్ అధికారులతో టీడీపీ అతిధిగృహంలో మంత్రి శ్రీనివాస్ మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖల కార్యకలాపాలు, ప్రస్తుత ప్రాజెక్టుల స్థితిగతులను తెలుసుకున్నారు. జిల్లాలో ముఖ్యమైన రహదారులు, వాటి స్థితిగతులను మంత్రి ఆరా తీశారు. చిన్న చిన్న కారణాలతో, బిల్లులు చెల్లించక పెండింగ్‌లో ఉండిపోయిన రహదారులపై ఆర్.అండ్.బి ఇఇ జేమ్స్‌ను ప్రశ్నించారు. చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సమీక్షించి వాటికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రాజెక్టుల పరిస్థితి, నీటి లభ్యతపై నీటి పారుదలశాఖ సమీక్షలో మంత్రి తెలుసుకున్నారు. చిన్న, మధ్యతరహ బారీ ప్రాజెక్టుల్లో ప్రస్తుత నీటి పరిస్థితి, ప్రాజెక్టుల పెండింగ్ పనుల గురించి నార్త్ కోస్టల్ సీఈ శంబంగి సుగుణాకరరావు, ఈఈ అప్పలనాయుడు మంత్రికి వివరించారు. ప్రస్తుతం తోటపల్లిలో నీటి లభ్యత సంతృప్తి కరంగా ఉందని, ఆంధ్ర ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీకి చేరుకుందని వారు తెలిపారు. తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు పూర్తయితే భోగాపురం విమానాశ్రయానికి నీటి అవసరాలు తీరుతాయని అన్నారు. తోటపల్లి రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేసేటప్పుడు తమతోపాటు సంబందిత శాసనసభ్యులకు కూడా సమాచారాన్ని ఇవ్వాలని మంత్రి సూచించారు. గజపతినగరానికి ఆంధ్ర రిజర్వాయర్ నుంచి ఎంఎస్‌చానల్, కొనిశ చానల్ ద్వారా సాగునీరు అందించేందుకు అవసరమైన ప్రణాళికను సిద్దం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజల తాగునీటికి ఇబ్బంది పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఉమాశంకర్‌ను మంత్రి ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి లభ్యత , ప్రస్తుత సరఫరా, జలజీవన్ మిషన్ పనులపై సమీక్షించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా ప్రస్తుతం జరుగుతున్న పనులు, వాటి పరిస్థితిపై ఎస్ఈ వి.ఎస్.ఎస్ మూర్తి వివరించారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ పెండింగ్ బిల్లులుపైఔ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఆరా తీశారు.

## వేడుకగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

సాలూరు, జూన్ 18, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో వెలసిన శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి పంచదశ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆల దర్మకర్త మండలి కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహి సు_న్నారు. ఈ నెల 16వ తేదీ నుంచి వివిధ కార్యక్రమాలలో భాగంగా ఆలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు చేసే శ్రీ వారి వాహన తిరువీధి మహోత్స వం, శ్రీ వారి దివ్య తిరు కల్యాణ మహోత్సవం, అలాగే నక్షత్ర ఇష్టి హోమం ఇంకా 19వ తేదీ బుధవారం సమ స్య సహిత దీపాలంకరణ సేవ, శ్రీవారి తీర్థత్సవం, పుష్పయాగం అర్చకులు జరిపిస్తారు. రంగ రంగ వైభవోంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో శ్రీ భూ నీలా సమేత కల్యాణ వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు దర్శనం చేసుకుని పూజలు నిర్వహించి తరిస్తున్నారు. భక్త సేవక కమిటీ బృందం సేవలు అందిస్తున్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమం

పార్వతీపురం, జూన్ 18, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో చేపట్టనున్న క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం కోసం సిబ్బందికి అవసర మైన శిక్షణ అందిస్తున్నట్లు వైద ఆరోగ్యశాఖ, ఎస్‌సిడి ప్రాజెక్టు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నరసింగరావు తెలిపారు. మంగళవారం జిల్లా ఆసుపత్రి సమావేశ మందిరంలో నెల రోజుల పాటు నిర్వహించనున్న క్యాన్సన్ స్క్రీనింగ్ శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గల వైద్యాధికారులకు స్టాఫ్ నర్సులకు, ఎఎన్ఎంలకు బ్యాచ్‌కి యాభై మంది చొప్పున మూడు రోజుల పాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం నెల రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. నోటి క్యాన్సన్, గర్భాశయ ముఖద్వార క్యాన్సన్, బ్రెస్ట్ క్యాన్సర్ తదితర క్యాన్సర్లను స్క్రీనింగ్ చేయుట, పరీక్షించుట, రిఫర్ చేయడం, ఫాలో అప్ చేయడం, ప్రజల్లో ఉన్న మూడ నమ్మకాలను తొలగించడం, వ్యసనాలు, జీవనశైలి, ఆహారపు అలవాట్ల ప్రభావం, నైపుణ్య శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.వినోద్‌కుమార్, పివో అర్బిఎస్కెడా పి.ఎల్.రఘుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విరేష్‌దేవ్‌ను సన్మానించిన ఎంపిడిఓ సిబ్బంది

కురుపాం, జూన్ 18, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఎన్నికలలో వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ తన కృషితో కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యేగా తోయక జగదీశ్వరిని గెలిపించిన సందర్భంగా మంగళవారం అతినికి అభినందనలు తెలిపారు. పలు శాఖాధికారులు ప్రజాప్రతినిధులు అభినంధనలు తెలియజేశారు. మంగళవారం కురుపాం ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది సచివాలయాల సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు వీరేష్‌దేవ్‌ను శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అప్పారావు, కురుపాం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, కురుపాం 1,2 సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

గరుగుబిల్లి, జూన్ 18, ప్రభాతవార్త



ఆయాశాఖాధికారులు సభ్యులు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందని మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి రామారావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన రీ సర్వేలో జరిగిన లోపాలను రెవెన్యూ అధికారులు సరిదిద్దాల్సి న ఉందని ఎంపిపి రామారావు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై మండల డిప్యూటీ తహశీల్దార్ పి. సత్యలక్ష్మికుమార్ మాట్లాడుతూ రీ సర్వేకు సంబంధించి ఇటీవల మంజూరైన పాసుపుస్తకాలు స్థానంలో మళ్ళీ కొత్తగా పాసుపుస్తకాలు ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా వెబ్ ల్యాండ్‌ను పూర్తిగా మార్చడం జరిగిందన్నారు. ఈ సర్వేలో జరిగిన సమస్యను ఉననతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని సమాధానమిచ్చారు. గ్రామ పంచాయతీల్లో కుక్కల బెడద కారణంగా ప్రజలు భయాందోళన చెందుతున్నారని సంతోషపురం రావుపల్లి, గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు అంబటి తవిటినాయుడు బొంతాడ మహేశ్వరరావు, సమావేవంలో అధికారులు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయంపై మండల ఇవోపిఆర్‌డి గోపాలరావు సమాధానమిస్తూ కుక్కలను శాశ్వతంగా నిర్మూలించే అధికారం తమకు లేదని పేర్కొన్నారు. ఏదిఏమైనప్పటికీ గ్రామాల్లో కుక్కల బెడదను నిర్మూలించేందుకు మండల పరిషత్ సమావేశంలో తీర్మానం చేసి ఉన్నతాధికారుల దృష్టితీసుకెళ్ళడం జరిగిందన్నారు. అనంతరం వ్యవసాయం, రవాణా బ్యాంకులపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిఎం పెదిరెడ్డ అప్పలనాయుడు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, ఇన్‌చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి అర్జునరావు, గరుగుబిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర ఎస్.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం


వేపాడ, జూన్ 18, ప్రభాతవార్త



వేపాడ మండలం బానాది గ్రామంలో శివాలయ వార్షికోత్సవ సందర్భంగా అర్చకులు మేడపాటి కిశోర్ శర్మ ప్రత్యేక పూజలు, అభిషేకాలు అష్టోత్తర పూజలతో శివపార్వతుల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గొంప వెంకటరావు, తులసి దంపతులతో పాటు గ్రామంలో గల పలువురు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం బారీ అనన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. బల్లంకి, కుద్దుపాలెం, పోతంపేట, అతవ, ఎం.సింగవరం, బానాది, అక్కునాయుడుపేట గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శిశు సంక్షేమ, గిరిజన శాఖామంత్రికి శుభాకాంక్షలు

పాచిపెంట, జూన్ 18, ప్రభాతవార్త



రాష్ట్ర శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అమరావతిలో పాంచాలి సర్పంచ్ యుగందర్ మర్యాదపూర్వకగా కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సాలూరు నియోజకవర్గం నుంచి తెలుగు దేశంపార్టీ తరపున పోటీ చేసి వైసిపి అభ్యర్థి రాజన్నదొరపై అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సంద్యారాణి గెలుపు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో మంచి జోష్‌తో ఆమె ప్రమాణస్వీకారానికి నేరుగా అదిక సంఖ్యలో పాచిపెంట మండలం నుంచి కార్యకర్తలు, నాయకులు అమరావతి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజల ఆకాంక్ష మేరకే టీడీపీ పాలన : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

భోగాపురం, జూన్ 18, ప్రభాతవార్త



ప్రజల ఆశలు ఆకాంక్షల మేరకే తెలుగుదేశం పార్టీ పాలన కొనసాగుతుందని చిన్న రహ పరిశ్రమలు, ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపలి ్ల శ్రీనివాస్ అన్నారు. మంత్రిగా ప్రమాణం చేసి తొలిసారి జిల్లాకు వచ్చిన ఆయనకు నెల్లిమర్ల నియోజకరవర్గ ఎమ్మెల్యే లోకం మాధవి తన నివాసంలో పుష్పగుచ్చాలతో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, నాయకులు కంది చంద్రశేఖర్, లోకం ప్రసాద్,పాల్గొన్నారు.

## పెదపెంకి గ్రామంలో టీడీపీ విజయోత్సవ సంబరాలు

బలిజిపేట, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలోని పెదపెంకి గ్రామంలో మంగళవారం తెలుగుదేశం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర మొదటిసారి గ్రామాన్ని సందర్శించి తను అందరికీ అందుబాటులో ఉంటానని మీకు సంక్షేమ పథకాలు అందరికీ అందేటట్లు చూసుకుంటానని ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన మీకు రుణ పడి ఉంటానని పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు, వివిధ గ్రామల నుంచి వచ్చినటువంటి టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తరువాత వారాలు గ్రామంలో జరుగుతున్నటువంటి పోలేరమ్మ సంబరాలు పాల్గొన్నారు.

## భూ హక్కు చట్టం రద్దు పట్ల న్యాయవాదులు హర్షం

శృంగవరపుకోట, జూన్ 18, ప్రభాతవార్త



గత వైఎస్సార్‌సిపి ప్రభుత్వం జారీ చేసిన భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తూ ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యం లోని నూతన ప్రభుత్వం రెండో సంతకం చేయడం పట్ల ఎస్.కోట న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్.కోట బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి జి.సూరిదేముడు, బి.సత్య నారాయణ ఆధ్వర్యంలో కోర్టు పున: ప్రారంభ సమావేశం బార్ అసోసియేషన కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూరిదేముడు మాట్లాడుతూ నూతన భూహక్కు చట్కటం రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా పలు కోర్టుల న్యాయవాదులు సుమారు 150 రోజులకు పైగా నిరాహారదీక్షలు, అమరణదీక్షలు, నిరసనలు చేశామని ఆ సమయంలో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని చంద్రబాబునాయుడు ప్రకటించారన్నారు. అదేవిధంగా అధికారంలోకి వచ్చిన మరుక్షణం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేయడం శుభ పరిణామని ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం చేశారు. అనంతరం న్యాయవాదులకు అధ్యక్షుడు సూరిదేముడు మిఠాయిలు పంపిణీ చేశారు. మందుగా కోర్టు పున:ప్రారంభం పురస్కరించుకుని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.సూరిదేముడు, కార్యదర్శి బి.సత్యనారాయణ ఆధ్వర్యంలో న్యాయమూర్తి కుమార్ సబ్బవరపు వాణిని న్యాయవాదులు కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో న్యావయాదులు గేదెల ప్రకాష్, బి.త్రిమూర్తులు, మామిడి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వరివిత్తనాలు పంపిణీ

దత్తిరాజేరు, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలోని ఇంగిలాపల్లి దత్తిరాజేరు రైతుభరోసా కేంద్రాల వద్ద వరి విత్తనాలను వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు సర్పంచ్ గర్భాపు విజయలక్ష్మి టీడీపీ నాయకులు గాడి కృష్ణ స్వామి, తాడి సంతోష్ చేతుల మీదుగా రైతులకు విత్తనాలు మంగళవారం అందజేశారు. రైతులకు కావాల్సిన విత్తనాలన్నీ రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ప్రైవేటు దుకాణంలో కొనుగోలు చేయవద్దని ప్రభుత్వ మద్దతు ధరకే ఆర్‌బికేలో దొరుకుతున్నాయన్నారు. రైతులకు కావాల్సి న ఎరువులు పురుగు మందులు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

విజయనగరం, జూన్ 18, ప్రభాతవార్త ప్రతినిధి




విజయనగరం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలలో ప్రజలు ఎన్డీఏని గెలిపించి మనందరిపై పెద్ద బాధ్యతను పెట్టారని, మనపై నమ్మకంతో గెలిపించారని, మన రాష్ట్రాన్ని, విజయనగరాన్ని రక్షించడానికి ఈ తీర్పు ఇచ్చారన్నారు. అంతటి విజయానికి నిరంతరం కృషి చేసిన పార్టీల శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా పార్టీ శ్రేణుల అందరూ ఆయా



వార్డులు, గ్రామాల వారీగా ప్రజా సమస్యలను గుర్తించి పార్టీ కార్యాలయానికి తెలియజేయాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ప్రజల పట్ల మన పార్టీ సభ్యులు అందరూ చాల బాధ్యతగా ఉండాలని, ఈ బాధ్యతను అజమాయిషీ చెలాయించడానికి ఇవ్వలేదని, కోలగట్ల వీరభద్రస్వామి చేసినట్లు బలవంతం వసూళ్లు చేయడానికి ఇవ్వలేదని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. స్వర్గీయ నందమూరి తరకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి మనం ప్రజల పక్షాన ఉన్నామని వారి సమస్యల పరిష్కారం కోసం పని చేశామని, అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటింగ్ యాక్ట్‌రద్దు, పింఛణ్లు పెంపు, అన్నా క్యాంటీనల్ పునరుద్దరణ, నైపుణ్య గణన వంటి ఫైల్స్‌పై సంతకాలు పెట్టి ప్రజల కోసం పని చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎం చిత్తశుద్దితో ఉందో తెలియజేశారన్నారు. అదేవిధంగా మనం కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రణాళిక బద్దంగా పని చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మనం ఎవరికైనా శుభాకాంక్షలు తెలిపినప్పుడు బుక్స్, పెన్స్ వంటివి ఇస్తే ఉపయోగపడతాయన్నారు.నియోజకవర్గంలో గల రాష్ట్ర పార్లమెంటు నియోజకవర్గ పట్టణ, మండల స్థాయి, గ్రామ వార్డుస్థాయి నాయకులు క్లస్టర్‌యూనిట్ ఇన్‌చార్జిలు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## నీటి కాలుష్యాన్ని అరికట్టండి..

గరివిడి, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలోని కోడూరు పంచాయతీలో నెలకొన్న నీటి కాలుష్య సమస్య పరిష్కరించాలని ఆ గ్రామ మాజీ సర్పంచ్ అడపా సూర్యనారాయణ, మాజీ ప్రాదేశిక సభ్యుడు ఎలకల వెంకునాయుడు అధికారులకు కోరారు. వారు అభ్యర్థన మేరకు ఎంపిడిఒ మధుసూధనరావు, కార్యదర్శి అచ్యుతరావు మంగళవారం గ్రామానికి వెళ్ళి క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. గ్రామంలో వృదా నీరంతా గ్రామ శివాలయం సమీపంలో నిల్వ ఉండి భూగర్భ జలాలు సైతం కాలుష్యమయమై ప్రజల తాగునీరు కూడా కలుషితమవుతున్నట్లు తమ పరిశీలనలో తేటతెల్లమైందని అధికారులు పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక సమర్పిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

## అగ్నివీర్ డిఫెన్స్‌లో సత్తాచాటిన బెహరా డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు

లక్కవరపుకోట, జూన్ 18, ప్రభాతవార్త



మండలంలోని కొట్యాడ గ్రామంలో గల బెహరా డిపెన్స్ అకాడమీ విద్యార్థులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నిర్వహించే అగ్నివీర్ డిఫెన్స్ ఉద్యోగాల్లో సత్తాచాటారు. కొట్యాడ కళాశాల నుంచి 21 మంది విద్యార్థులు ఒక విద్యార్థినీ మొత్తం 22 మంది అగ్నివీర్ ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ బెహర వజియ తెలిపారు. డిపెన్స్ అకాడమీ కళాశాల స్థాపించిన అతి తక్కువ సమయంలోనే మంచి ఉత్తీర్ణత సాధించడంతో పాటు ఉద్యోగాలలో కూడా విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆమె అభినందించారు. అలాగే విద్యార్థుల ఈ విజయానికి కారుకులైె ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అన్ని తరగతులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధులు సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి దాతల విరాళం

చీపురుపల్లి, జూన్ 18, ప్రభాతవార్త



పట్టణంలో లావేరు రోడ్డు నందు శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అయ్యప్పస్వామి ఆలయ నిర్మానానికి దాతలు విరివిగా విరాళాలను అందజే స్తున్నారు. మంగళవారం ఉదయం పట్టణానికి చెందిన వైకుంఠం దంపతులు అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి యాభై వేల 116 రూపాయలను ఆయల కమిటీ అందజేశారు. అలాగే చిలుపూరి వీధికి చెందిన వరి తన కుమార్తె కలిసి సంయుక్తంగా పది వేల ఒక రూపాయి విజయకాలనీకి చెందిన మాజీ వార్డ్‌మెంబర్ వల్లంపూడి శ్రీనివాసరావు దంపతులు పది వేల ఒక రూపాయి, విజయకాలనీ వార్డు మెంబర్ అంబటి లోకేశ్వరరావు పది వేల ఒక్క రూపాయి, వల్లంపూడి నరి ్సంగరావు దంపతులు పది వేల ఒక్కరూపాయి విరాళంగా నిర్మాణ కమిటీకీ అందజేశారు. ఈ కార్యక్రమంలో అప్పికొండ ఆదిబాబు, దాసరి రవి గంట్యాడ విష్ణు, ఎస్.వి జి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి

చీపురుపల్లి, జూన్ 18, ప్రభాతవార్త

చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళావెంకట్రావు తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పడటం ఒక చారిత్రాత్మక విజయమని ఆయన కొనియాడారు. అలాగే చీపురుపల్లి నియోజకవర్గంలో గల పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో శంకుస్థాపన చేయడమే తోటపల్లి ప్రాజెక్టు కాలువ పూడికతీతలు జరగకపోవడంతో ఈప్రాంతంలో ప్రతీ సంవత్సరం సుమారు కోట్ల రూపాయల వరకు రైతులు నష్టపోతున్నారని లోకేష్ దృష్టికి తెచ్చిన బోగట్టా.

శ్రీకాకుళం వార్త



## కొత్తూరు జీహెచ్ఎస్‌లో ప్రతిభా ప్రోత్సాహక బహుమతి ప్రధాన కార్యక్రమం

### పది పరీక్షల్లో 500మార్కులు పైబడిన ప్రతి విద్యార్థికి రూ.500 అందించిన పాఠశాల హెచ్ఎం



కొత్తూరు, జూన్ 18, ప్రభాతవార్త

2023-24 పదో తరగతి పరీక్షల్లో ప్రతిభా పాటవాలు ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఇస్రోలో సీనియర్ సైంటిస్ట్ ఎన్ని గోవిందరావు నగదు బహుమతితో పాటు మెమెంటోలు అందించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆట స్థలంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గోవిందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి డెప్యూటీ డీఈఓ పి.విలియం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిథిగా ఎద్దు గోపాల్‌దాసునాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు పటిష్టమైన ప్రణాళికలు వేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి భవిష్యత్తు పట్ల సరైన లక్ష్యం ఉండాలన్నారు. అలాగే ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని నడుచుకోవాలని సూచనలు అందించారు. అనంతరం ఇస్రో సీనియర్ సైంటిస్ట్ ఎన్ని గోవిందరావు అందజేసిన బహమతి ప్రధానాన్ని డెప్యూటీ డీఈఓ పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎద్దు గోపాల్ దాసునాయుడుల చేతుల మీదుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అందజేశారు. కొత్తూరు జిహెచ్ఎస్‌లో పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు (578)తో ప్రథమస్థానం సంపాదించిన కొమనాపల్లి చందుకు రూ.4వేలు, 560 అత్యధిక మార్కులతో తృతీయ స్థానం సాధించిన దేవరశెట్టి షర్మిలకు రూ.3వేలతో పాటు షీల్డ్‌లు అందజేశారు. అలాగే పదో తరగతి ఫలితాల్లో 500 మార్కులు పైబడి వచ్చిన ప్రతి విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవింద రావు స్వతహాగా రూ.500 చొప్పున 17 మంది విద్యార్థులకు రూ.8500 అందించి విద్యార్థులను ప్రోత్స హించడం విశేషం. కార్యక్రమంలో డెప్యూటీ ఈఓ పి.విలియం, మండల విద్యాశాఖాధికారి1 సిహెచ్.గోవింద, పాఠశాల హెచ్ఎం గోవింద రావు, ఎద్దు గోపాల్‌దాసునాయుడుశెట్టి, భానోజీరావు, కొత్తూరు ఎంపీటీసీ ప్రతినిధి వైకాపా నేత గండివలస ఆనందరావు, సర్పంచ్ కుంచాల రత్నం, వడమ శ్రీనివాసరావు, పాఠశాల విద్యాకమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డీఈఓ చేతులమీదుగా విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణీ

కొత్తూరు, జూన్ 18, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విద్యాకిట్లు పంపిణీ కార్యక్రమంలో డెప్యూటీ ఈఓ పి.విలియం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు డెప్యూటీ ఈఓ విలియం చేతుల మీదుగా పలువురు విద్యార్థులకు విద్యాకిట్లు పంపిణీ చేపట్టారు. ప్రభుత్వాలు ఉన్నతమైన లక్ష్యాలతో ఇటువంటి పథకాలను చేపట్టి ప్రభుత్వ విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్‌ను అందిస్తుందన్న సంగతిని ఆయన విద్యార్థులకు గుర్తు చేశారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు అదనపు ఆర్థికభారం కాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. ప్రభుత్వం అందించే విద్యాకిట్లును ప్రతి విద్యార్థి సద్వినియోగపర్చి సత్ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో డెప్యూటీ డీఈఓ పి.విలియం మండల విద్యాశాఖాధికారి1 సిహెచ్ గోవింద, పాఠశాల హెచ్ఎం గోవిందరావు, వడమ శ్రీనివాసరావు, సర్పంచ్ కుంచాల రత్నం, విశ్రాంత ఉపాధ్యాయులు శెట్టి భానోజీరావు, మాస్టార్‌లతో సహా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యాకమిటీ సభ్యులు, విద్యార్థులు హాజరయ్యారు.

## ఈదుపురంలో వరి విత్తనాలు పంపిణీ



ఇచ్ఛాపురం, జూన్ 18, ప్రభాతవార్త

మండలం ఈదుపురం పంచాయతీలో వరి విత్తనాలు పంపిణీ చేశారు. సచివాలయం వద్ద జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డిలు వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి నర్తు ప్రేమ్‌కుమార్, నర్తు భాను, మురా బెహరా, పంచాయతీ కార్యదర్శి నీలాపు శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయకులు పాల్గొన్నారు.

## గ్రోయిన్ మరమ్మతుకు రైతులు విరాళాలు

ఇచ్ఛాపురం, జూన్ 18, ప్రభాతవార్త



బెల్లుపడ బాహుదా గ్రోయిన్ మరమ్మతుకు ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో రైతులు స్వచ్ఛందంగా విరాళాలు పోగు చేసుకుంటున్నారు. ఈ మేరకు జామి ఎల్లమ్మ గుడి వద్ద రైతు సమావేశం జరిగింది. బెల్లుపడ పరిధిలో సుమారు 1800 ఎకరాల పంట భూములు ఉన్నాయి. బెల్లుపడ, ఉప్పాడవీధి, కస్పావీధి, జాలారువీధి, గౌడ వీధి, గొల్లవీధి, కంద్రవీధి, సంబంధిత ప్రాంతాల రైతులకు భూములు ఉండడంతో సుమారు 3లక్షల రూపాయల అంచనా వ్యయంతో గ్రోయిన్ తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఆశి చిరంజీవులురెడ్డి, గిన్ని చిన్నారెడ్డి, బడే దొరబాబురెడ్డి, తిప్పన కూర్మారావు, పిలక యాదవరెడ్డి, అనపాన పితాంబర్, ఎదూరు రాజు, నీలాపు ఢిల్లీ, దుర్గాశి శేఖర్, హేమయ్య, ఉప్పాడ రాజు పాల్గొన్నారు.

## 130కి పైగా ప్రాంతాల్లో అమెజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు

టెక్కలి, జూన్ 18, ప్రభాతవార్త

పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్ బాస్కెట్ కిరణా సరుకుల సర్వీస్ అమెజాన్ ఫ్రెష్ 130కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. అమెజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరాం మాట్లాడుతూ అమెజాన్ ఫ్రెస్ సెల్లర్స్ పండ్లు, కూరగాయలను 11వేలుకు పైగా రైతుల నుంచి సేకరిస్తారన్నారు. 4 స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హోషియార్‌పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్‌ను రూపొందిస్తున్నప్పుడు అమెజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుంచి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమెజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్‌ను పునః రూపు దిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తామన్నారు.

## తూతూ మంత్రంగా మండల సమావేశం

బూర్జ, జూన్ 18, ప్రభాతవార్త



బూర్జ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా జరిగింది. ఈ సమావేశానికి అధిక శాతం అధికారులు కావడంతో సభ్యులు ప్రజా సమస్యలపై ప్రశ్నించే సముఖత చూపించలేదు. ఈ సమావేశంలో మైక్ ఏర్పాటు చేయలేదు సరికదా కనీసం సర్వసభ్య సమావేశానికి సంబంధించిన ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేయలేదని సభ్యులు నిరాశ చెందారు. ఉపాధిహామీ పథకం ద్వారా నాగావళి నది ఎడమ కాలువ పనులు ప్రారంభించి గుత్తావల్లి, లాభాం, నారాయణపురం గ్రామాల వేతనదారులకు పని కల్పించాలని సర్పంచ్ ప్రతినిధి హనుమంతు గోపి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ రాజ్‌కుమార్‌ను కోరారు. అలాగే తుద్దలి గ్రామ సర్పంచ్ ప్రతినిధి అంపిలి గణపతి ఏపీఓను నిలదీస్తూ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ వేతనదారులను దోచుకుంటున్నారని అన్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌లో ఎరువులు మరియు విత్తనాలు తదితర వాటి కొరత లేకుండా చూడాలని ఎంపిపి కె.దీప అన్నారు. అలాగే సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులు నివవారించేందుకు ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని 340 హ్యాండ్ పంపులను పని చేసే విధంగా చర్యలు తీసుకున్నామని 23 గ్రామాలకు ఏర్పాటు చేశామని ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ అన్నారు. కార్యక్రమానికి వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కిరణం కృష్ణనాయుడు, సర్పంచ్‌లు గోపి మాస్టర్, గణపతి, కె.సీతారామరాజు, అనూరాధ, సత్యం, ఎంపీటీసీ పోలినాయుడు, నర్సింగరావు, ఈఓఆర్‌డి పాల్గొన్నారు.

## కొల్లివలసలో వరి విత్తనాలు పంపిణీ



బూర్జ, జూన్ 18, ప్రభాతవార్త

మండలంలోని కొల్లివలస రైతుభరోసా కేంద్రం వద్ద రైతులకు మంగళవారం సంబంధిత శాఖ సిబ్బంది చేతుల మీదుగా వరి విత్తనాలను పంపిణీ చేశారు. రైతుల పంట భూములకు అనుగుణంగా వారికి అవసరమైన విత్తనాలను ప్రభుత్వం సకాలంలో అందించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడి వేణు, తెలుగుదేశం పార్టీ నాయకులు సరిగాపు ఆనందరావు, నునగొప్పల వాసుదేవరావు, నునగొప్పల శంకరనారాయణ, మేడి ప్రసాదరావు, మామిడి అప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేసి జిల్లా అభివృద్ధికి పాటుపడాలి

### లోపాలు సరి చేసుకుని ముందుకు సాగాలి - వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు - ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రజల కోసం పని చేయండి -కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం, జూన్ 18, ప్రభాతవార్త



ప్రజాప్రతినిదులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఏవైనా లోపా లుంటే సరి చేసుకుని ముందుకు సాగాలని, జిల్లా అభివృద్ధికి పాటు పడాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు నిచ్చారు. ప్రజానీకానికి ప్రభుత్వం సేవలు సమర్ధవంతంగా అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయ, ఉద్యాన పశుసంవర్ధక మత్స్య శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంయుక్తంగా జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కార్యాలయాలకు పనిపై వచ్చిన ప్రతి ఒక్కరికి కూర్చోబెట్టి వారికి కావల్సి న పని పూర్తి చేసి పంపాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం మండల స్థాయి వరకూ పూర్తి స్థాయిలో నిర్వహించాలని తద్వారా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. అలాగే సంబంధిత అధికారులు తప్పక ఆయా చోట్ల హాజరు కావాలన్నారు. జిల్లాలో పారిశుధ్యం బాగు పడాలని, పంచాయతీ మున్సి పల్ కార్యాల యాలు రానున్న ఒక్క వారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పూర్తిస్థాయిలో మెరుగు పర్చాలన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటు లో ఉండాలని, పత్రికల్లో వీటిపై కథనాలు వస్తే సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వంశధార పూర్తి చేయాలని, చివరి పంట కాలువ వరకు నీరు అందేలా జంగిల్ క్లియరెన్స్ ఇప్పటి నుంచే చేపట్టాలన్నారు. జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్‌లో ట్రాన్స్ ఫార్మర్లలో సిల్వర్ దొంగతనా నికి గురి అయ్యిందని, దొంగతనం చేసిన వారిపై తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తప్పు చేస్తే తప్పక శిక్ష అనుభవించాలన్నారు. రానున్న ఖరీఫ్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ అందుబాటులో ఉండాలన్నారు. అలాగే మొక్కలు నాటే కార్యక్రమంపై అటవీశాఖ అధికారులతో మాట్లాడుతూ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. జిల్లాలో 194 కిలోమీటర్లు సముద్రతీరం ఉందని ఆశాఖ తనదేనని, ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్నా ఫోన్‌లో సంప్రదించవచ్చని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్రంలో మన జిల్లాలో మన వ్యక్తి మంత్రిగా ఉండడం మనకి శుభపరిణామమని ఎంపీ రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందిన శాసనసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచం లో మనదేశంలో ఎన్నికల నిర్వహణ పై చాలా గొప్పగా కొనియాడుతారన్నారు. అటువంటి ఎన్నికలు నిర్వహించిన యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు తూచా తప్పకుండా పాటించి అభివృద్ధికి ముందుకు సాగాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో కమిట్‌మెంట్‌తో విధులు నిర్వహించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం కావాలనే లక్ష్యంతో ప్రజలు ఓటు వేసి గెలిపించారని ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయ ఉద్యాన, పశుసం వర్ధక మత్స్య శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, నూతనంగా గెలుపొందిన శాసన సభ్యులకు అభినం దనలు తెలుపుతూ స్వాగతం పలికి కేంద్ర, రాష్ట్ర మంత్రులకు జ్ఞాపిక అందజేసి దుశ్శాలువతో సత్కరిం చారు. అనంతరం జిల్లా అధికారులు వ్యక్తిగత పరిచయం చేసుకున్నారు. శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ జలజీవన్ మిషన్ పేరుతో నరసన్నపేట నియోజకవర్గంలో ఇష్టారీతిన పనులు చేశారని కానీ ఎవరికి మంచినీరు అందడం లేదని దీనిపై విచారణ నిర్వహించాలని కోరారు. గౌతు శిరీష మాట్లాడుతూ పలాస నియోజకవర్గంలో కొండలు కబ్జా చేశారని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పాత పట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం ఆర్టీసీ బస్టాండ్ అడ్డగోలుగా అక్ర మించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్.ఈశ్వరరావు మాట్లా డుతూ పైడి భీమవరంలో స్థానికులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. చివరిగా శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ కాబట్టి రైతుల తక్షణ అవసరాలు తీర్చడానికి అధికారులు కృషి చేయాలని, కోడి రామ్మూర్తి స్టేడియం తక్షణమే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవి, ఎస్పీ జి.ఆర్.రాధిక, మున్సి పల్ కమిషనర్ తమిమ్ అన్సా రియా, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్‌కమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, జిల్లాలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్‌లో వంశధార నీటిని అందించాలి..



శ్రీకాకుళం, జూన్ 18, ప్రభాతవార్త

జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లా డుతూ గత నాలుగు ఏళ్లుగా వంశధార శివారు భూములకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఖరీఫ్ సీజన్‌లో వంశధార నీటిని అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును కోరారు. సంబంధిత అధికారులతో సమీక్షించి సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు సకాలంలో మేలు రకం విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. ఇంటింటికి కుళాయిలు ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని వీధుల్లో గోతులు తవ్వి వదిలేశారు వాటిని యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసి ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. గతంలో ఉద్దాన మంచినీటి పథకం, ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పూర్తిగా నిలుపుదల చేశారు. దీనిపై అధికారులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించి పూర్తి స్థాయిలో నీరు అందించాలని కోరారు. టీడీపీ హయాంలో పూర్తి చేసిన ఇళ్లులకు బిల్లులు చెల్లించలేదు. అటువంటి ఇళ్లకు త్వరగా బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే టీడీపీ హయాంలో కట్టిన ఇల్లు లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పలాస నియోజకవర్గంలో గత ప్రభుత్వం హయాంలో కొండలు, గుట్టలు సైతం మింగేశారని, వాటిపై దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ నిధులతో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి చేయాలని, గిరిజ ప్రాంతాల్లో రోడ్డు పూరిగా గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, ఐటిడిఎ అధికారులు దృష్టి సారించాలని కోరారు.

## రాజాంలో 15 లక్షల వ్యయంతో మరల అన్న క్యాంటీన్ పునరుద్ధరణ




రాజాం, జూన్ 18, ప్రభాతవార్త

ఆనాటి తెలుగుదేశం పార్టీ హయాంలో పేదలు కడుపు నింపేందుకు అన్న క్యాంటీన్‌లు ప్రారంభించారు. ఆ తర్వాత ప్రభుత్వాలు మారడంతో క్యాంటీన్ మూసివేశారు. మరలా 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో మూసివేసిన అన్న క్యాంటీన్‌లను సరికొత్త హంగులతో మరలా ప్రారంభించాలని ఆదేశించడంతో అధికారులు అన్న క్యాంటీన్‌లపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో గతంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన పాత అన్న క్యాంటీన్‌ను 15లక్షల వ్యయంతో పూర్తిస్థాయిలో రూపొందించి మరల సెప్టెంబర్ 21 నాటికి క్యాంటీన్ పునరుద్దరణకు ఏర్పాట్లు చేస్తున్నామని నగరపాలక కమిషనర్ జె.రామప్పలనాయుడు తెలిపారు.

## వైసీపీ నాయకులు మోసం చేశారు : వాలంటీర్లు ఆవేదన

బూర్జ, జూన్ 18, ప్రభాతవార్త



బూర్జ మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విధాలా మేము మీకు అండగా ఉంటామని ప్రతి ఒక్క వలంటీర్ రాజీనామా చేయాలని ఇటీవల జరిగిన ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి, మాపై బలవంతంగా ఒత్తిడి చేసి మమ్మల్ని మోసం చేశారని గత ప్రభుత్వంలో పని చేసిన వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బూర్జ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం ఆ కార్యాలయంలో ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు సమక్షంలో ఎంపీడీఓ రవీంద్రబాబుకు వారి సమస్యలపై రాజీనామా చేసిన వాలంటీర్లు వినతిపత్రాన్ని అందించారు. గత మూడు నెలలుగా వేతనాలను కోల్పోయాం సరే కదా మమ్మల్ని అధికారులు, వైసీపీ నాయకులు ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని, మా జీవితాలను రోడ్డున పడేశారని వైసీపీ నాయకులపై ఆగ్రహించారు. రాజీనామాలు చేయడం మాకు ఇష్టం లేకపోయినా వైసీపీ నాయకులు మా చేత బలవంతంగా రాజీనామాలు చేయించారని వాపోయారు. ఇటు వేతనాలు అందక అటు ఉద్యోగాలు లేక ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామని వైసీపీ నాయకుల మాటలు నమ్మి మేమంతా జీవనోపాధి కోల్పోయామని వారు గగ్గోలు పెట్టారు. మళ్లీ మాకు వాలంటీర్లుగా నియమించి బకాయి వేతనాలు చెల్లించి మా సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. అనంతరం బూర్జ సర్పంచ్ అనురాధపై ఆగ్రహించారు. దీంతో కాసేపు వాగ్వివాదం జరిగింది.

## పౌరసరఫరాల గొడౌన్ పరిశీలించిన అధికారులు

ఆముదాలవలస, జూన్ 18, ప్రభాతవార్త



పౌరసరఫరాల గోదాములను ఉన్నతాధికారులు మంగళవారం పరిశీలించారు. రికార్డులతో పాటు తూనికలు, కొలతలు కూడా పరిశీలించారు. ఇటీవల వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టారు. గోదాముల్లోని రైసు అక్రమంగా తరలిపోతున్నట్లు వచ్చిన ఆరోపణలపై సివిల్ సప్లై డిటిడి అమర్నాధ్ పరిశీలించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నిత్యావసర సరుకులు పంపిణీలో జరిగిన వ్యత్యాసాలపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నివేదిక అందించాలని ఆదేశాలు ఇవ్వడంతో తూనికలు, కొలతలు అధికారులు కూడా వాటిని పరిశీలించారు. నిల్వలు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. అక్రమంగా తరలిపోతున్న బియ్యం అన్న కారణాలపై అధికారులు స్పందించి క్షుణ్ణంగా పరిశీలన చేశారు. మే 31వ తేదీన ఏజీఎం దామోదరరావు పరిశీలన చేసి పంపిణీ చేసిన సరుకుతో పాటు నిల్వ ఉంచిన సరుకు ట్యాలీ అయినట్లు ధృవీకరించారు. మంగళవారం సిఎస్‌డిటి అమర్నాధ్ పరిశీలించి స్థానికంగా ఉండే డీలర్లు, వారికి అందుతున్న సరుకులు వ్యత్యాసాలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి కూడా రిపోర్ట్ సేకరించారు. ఉన్న సమాచారం మేరకు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. విచారణ సమయంలో విఆర్వో రాజేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

### మండల సీనియర్ టీడీపీ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్

ఆముదాలవలస, జూన్ 18, ప్రభాతవార్త



విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం తొగరాం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో విద్యార్థులందరికీ ఒకటో తరగతి నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మండలంలో పలు సంస్కరణలు చేపడుతున్నట్లు వివరించారు. మండలంలో ఉన్న విద్యార్థులందరికీ ఉచిత పుస్తకాలతో పాటు బూట్లు, బట్టలు ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు వివరించారు. ఈ నూతన ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు నూకరాజు, సనపల ఢిల్లేశ్వరరావు, బత్తుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## మమ్మల్ని ఆదుకోండి.. బాబోయ్ అని మొరపెట్టుకుంటున్న వాలంటీర్లు



రాజాం, జూన్ 18, ప్రభాతవార్త

రాజాం మండలం డిఆర్ఎన్‌వలస సచివాలయం పరిధిలో గతంలో పని చేసిన పది మంది వలంటీర్లును విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంలో వలంటీర్లు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు వైసీపీ నాయకులు మాతో మూకుమ్మడిగా రాజీనామాలు చేయాలని ఒత్తిడి తేవడంతో రాజీనామాలు చేయవల్సి వచ్చిందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మారడంతో మా బతుకులు రోడ్డున పడ్డాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

## కెవికెలో ఫ్లెక్సీ వివాదం

### ఎమ్మెల్యేను విస్మరించిన అధికారులు -నిలదీసిన టీడీపీ నాయకులు

ఆముదాలవలస, జూన్ 18, ప్రభాతవార్త



ఆముదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం జెసి నవీన్ వచ్చిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ప్రోటోకాల్ నిబంధనలు విస్మరించారని స్థానిక తెలుగు దేశం నాయకులు అధికారులను నిలదీశారు. స్థానిక ఎమ్మెల్యే ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై వివాదం నెలకొంది. ప్రధాన మంత్రి కిసాన్ సమాన్ నిధి 17వ విడత పంపిణీ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ సమన్వయంతో స్థానిక పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేశారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో స్థానిక ఎమ్మెల్యే రవికుమార్ పేరు లేకపోవడంతో వివాదం నెలకొంది. వ్యవసాయ అధికారులు ఈ విషయమై సర్ది చెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ స్థానిక నాయకులు శాంతించలేదు. పొరపాటు జరిగిందని జెడి పిట్ట శ్రీధర్ సంజాయిషీ ఇచ్చిప్పటికీ తెలుగుదేశం నాయకులు శాంతించలేదు. ప్రోటోకాల్‌ను గౌరవించే బాధ్యత మాదని మున్ముందు ఇటువంటి పొరపాట్లు జరగవని నాయకులకు సర్ది చెప్పారు. కెవికె అధికారులతో పాటు ఏడీ కూడా నాయకులకు సర్ది చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. వెంటనే అక్కడ ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు. ముందుగా పిఎం కిసాన్ 17వ విడత పెట్టుబడి సాయం విడుదల చేశారు. జేసీ నవీన్‌కుమార్ నమూనా చెక్కును ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పెట్టుబడి సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు తెలుగుదేశం నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, సనపల ఢిల్లేశ్వరరావు, కొండబాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర మంత్రులను కలిసిన తెదేపా నేత లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు

కొత్తూరు, జూన్ 18, ప్రభాతవార్త



కొత్తూరు మండల కేంద్రానికి చెందిన తెదేపా నేత మండల పరిషత్ ఉపాధ్యాయులు లోతు గెడ్డ తులసీవరప్రసాదరావు మంగళవారం శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టెక్కలి శాసనసభ్యుడు రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులను జిల్లా పరిషత్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు కేంద్ర రాష్ట్ర ఇరువురు మంత్రులకు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. కేంద్ర రాష్ట్ర మంత్రులను కలిసిన వారిలో లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, గెడ్డవలస కమలాకర్‌లతో సహా పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## మంత్రులు రవీంద్ర, సవితలను కలిసిన పద్మశాలి ప్రతినిధులు

నెల్లిమర్ల, జూన్ 18, ప్రభాతవార్త



రాష్ట్ర భూగర్భ గనులు, ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను, రాష్ట్ర బిసి సంక్షేమం, చేనేత శాఖ ల మంత్రి ఎస్.సవితలను పద్మశాలి సాధికారక సమితి తరపున విజయవాడలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు టిడిపి పద్మశాలి సాధికారిక సమితి జిల్లా కన్వీనర్, నెల్లిమర్లకు చెందిన టిడిపి నాయకుడు వానపల్లి వీరభద్రరావు చెప్పారు. వారికి శుభాకాంక్షలు తెలిపామని అన్నారు. అలాగే పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు వీరభద్రరావు వివరించారు. ఈ కార్యక్రమంలో సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ మాడిమి దేవేంద్రనాథ్, కమిటి సభ్యులు మాసా కోదండరామ్, అయికా కృష్ణ, భవాని ప్రసాద్ తదితరులు ఉన్నారని తెలిపారు.



## జాతీయ యూత్ అథ్లెటిక్స్‌లో
# కిరణ్‌కు స్వర్ణం
### సత్తా చాటిన తెలంగాణ అథ్లెటిక్స్

**ఢిల్లీ:** జాతీయయూత్‌అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌పోటీలో తెలంగాణ అథ్లెట్లు సత్తా చాటారు. చత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ వేదికగా జరిగిన 19వ జాతీయ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి చెందిన యువ అథ్లెట్ సాయి కిరణ్ షాట్‌ఫుట్‌లో స్వర్ణం సాధించాడు. అలాగే హెప్టథ్లాన్‌లో తెలంగాణకు చెందిన అమ్మాయి శ్రీతేజ మూడో స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకుంది. పురుషుల షాట్‌పుట్ ఈవెంట్‌లో సాయి కిరణ్ ఇనుప గుండును 18.36 మీటర్లు విసిరి పడిసి దక్కించుకుని రాష్ట్రానికి తొలి పతకాన్ని అందించాడు. ఇక శ్రీ తేజ 4,136 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన రిని ఖటూన్ 4,357 పాయింట్లతో ప్రథమ స్థానంలోన, తమిళనాడుకు చెందిన దుర్గాశ్రీ దినేశ్ 4,158 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచారు. వీరితో పాటు, తెలంగాణకే చెందిన కేతవత్ సింధు 3,680 పాయింట్లతో ఏడవ స్థానం దక్కించుకుంది.

## బ్రిక్స్ గేమ్స్‌లో హైదరాబాదీకి బ్రాంజ్ మెడల్

**ఢిల్లీ:** బ్రిక్స్ గేమ్స్‌లో హైదరాబాదీకి చెందిన ఇండియా టేబుల్ టెన్నిస్ ప్లేయర్ బ్రాంజ్ మెడల్‌తో మెరిశాడు. రష్యాలో జరుగుతున్న బ్రిక్స్ గేమ్స్‌లో ఇండియా టేబుల్ టెన్నిస్ ఆటగాడు, హైదరాబాద్‌కు చెందిన సురావజ్జుల స్నేహిత్ పతకాన్ని సాధించాడు. మెన్స్ సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్లో 3-2 (11-2, 11-8, 6-11, 10-12, 11-8)తో ఇండియాకే చెందిన జీత్ చంద్రను ఓడించి సెమీస్ చేరి పతకం ఖాయం చేసుకున్నాడు. అయతే సెమీ ఫైనల్లో స్నేహిత్ 0-3 (9-11, 8-11, 6-11) తో రష్యాకు చెందిన కిరిల్ షచ్కోవ్ చేతిలో ఓడి బ్రాంజ్‌తో సరిపెట్టాడు.

## టి 20 చివరి లీగ్‌లో
# విండీస్ ఘన విజయం




### ఒక్క ఓవర్‌లో 36 పరుగులు చేసిన నికోలస్
### 104 పరుగుల తేడాతో అఫ్ఘానిస్థాన్ పరాజయం
### సూపర్-8కు ఇప్పటికే అర్హత సాధించిన అఫ్ఘాన్, విండీస్

ఢిల్లీ: ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024లో వెస్టిండీస్ తమ చివరి లీగ్ మ్యాచ్‌ను విజయంతో ముగించింది. సెయింట్ లూసియా వేదికగా మంగళవారం గ్రూప్ సిలోని ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 104 పరుగుల తేడాతో విండీస్ ఘన విజయం సాధించింది. టీ 20 చరిత్రలో నిలిచిపోయేలా విండీస్ క్రికెటర్ నికోలస్ పూరన్ అదిరే ప్రదర్శన చేశాడు. ఒక్క ఓవర్‌లోనే ఏకంగా 36 పరుగులు చేశాడు. వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 218 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఈ ఏడాది వరల్డ్ కప్‌లో ఇదే అత్యధిక స్కోర్ కావడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో మొదట వెస్టిండీస్ బ్యాటింగ్ చేసింది. అయితే నాలుగు ఓవర్లకు 73/1 స్కోర్ ఉన్న దశలో పూరన్, జాన్సన్ చార్లెస్ క్రీజులో కొనసాగుతున్నారు. అప్పుడు అజ్మతుల్లా ఒమార్జాయ్ బౌలింగ్‌కు దిగాడు. ఈ సమయంలో పూరన్ ధనాధన్ బౌండరీలతో విరుచుకుపడి విధ్యంసం సృష్టించాడు. సింగిల్ ఓవర్‌లో ఏకంగా 36 పరుగులు చేశాడు. తద్వారా టీ 20 క్రికెట్‌లోనే గుర్తుండిపోయే ఇన్నింగ్స్‌గా మార్చాడు. మొత్తంగా 53 బంతుల్లో 184 స్ట్రైక్ రేట్, 6 ఫోర్లు, 8 సిక్స్‌లతో 98 పరుగులు చేసిన పూరన్ చివరకు రజ్మతుల్లా బౌలింగ్‌లనే రనౌట్‌గా వెనుదిరిగాడు. ఇతడితో పాటు, చార్లెస్ 43 పరుగులు, హోప్ 25 పరుగులు, పావెల్ 26 పరుగులతో చెలరేగడంతో విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 218 పరుగులు చేసింది. ఆఫ్ఘనిస్థాన్ బౌలర్లలో అజ్మతుల్లా ఎమార్జాయ్ బౌలింగ్‌లో ఉతికారేశాడు. గుల్బాదిన్ నైబ్ 2 వికెట్లు పడగొట్టగా, అజ్మతుల్లా, నవీన్ ఉల్ హక్ తలా వికెట్ సాధించారు. ఇక 219 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆఫ్ఘనిస్థాన్ కరేబియన్ బౌలర్ల ధాటికి 114 పరుగులకే కుప్పకూలింది. ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్లలో 28 బంతుల్లో 38 పరుగులు చేసిన ఇబ్రహీం జద్రాన్ మినహా, మిగిలినవారందరూ దారుణంగా విఫలమయ్యారు. అజ్మతుల్లా 19 బంతుల్లో 23 పరుగులు, కరీం జనత్ 9 బంతుల్లో 14 పరుగులు, రషీద్ ఖాన్ 11 బంతుల్లో 18 పరుగులతో రాణించారు. విండీస్ బౌలర్లలో ఒబెడ్ మెకాయ్ 3 వికెట్లతో అదరగొట్టగా, అకిల్ హుస్సేన్, మోటీ తలా రెండు వికెట్లు పడగొట్టారు. వీరితో పాటు, రస్సెల్, జోషఫ్ కూడా చెరో వికెట్ సాధించారు. కాగా గ్రూప్ సి నుండి ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్ జట్లు ఇప్పటికే సూపర్-8 స్టేజ్ 2కు అర్హత సాధించారు.

# భారత్ ఫుట్‌బాల్ హెడ్ కోచ్ స్టిమాక్‌పై వేటు

**ఢిల్లీ:** భారత్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు హెడ్ కోచ్ ఇగోర్ స్టిమాక్‌పై వేటు పడింది. ఫిఫా ప్రపంచ కప్-2026 క్వాలిఫయర్స్‌లో టీమిండియా మూడో రౌండ్‌కు అర్హత సాధించ లేకపోవడతో అచల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్‌ఎఫ్) స్టిమాక్ సేవలకు ఉద్వాసన పలికింది. క్రొయేషియాకు చెందిన ఈ మాజీ ఫుట్‌బాలర్‌ను 2019లో కోచ్‌గా నియమించారు. ఆయన శిక్షణలో భారత జట్టు నాలుగు మేజర్ ట్రోఫీలను సాధించింది. ఇందులో రెండు శాఫ్ ఛాంపియన్‌షిప్ టైటిళ్లు కాగా, ఇంటర్‌కాంటినెంటల్ కప్, ముక్కోణపు సిరీస్ ఉన్నాయి. దీంతో గత అక్టోబరులో ఆయనకు 2026 వరకూ పొడిగింపు ఇచ్చారు. అయితే సునీల్ ఛెత్రి (ప్రస్తుతం పదవీ విరమణ చేశాడు) నేతృత్వంలోని భారత్ క్వాలిఫయర్స్‌లో ఎప్పటిలాగే రెండో రౌండ్‌ను దాటలేకపోయింది. దీంతో జట్టు ప్రదర్శన సరిగా లేని కారణంతో గడువునకు ముందే స్టిమాక్‌ను తొలగించారు. అయితే ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం ఇలా అర్థంతరంగా సాగనంపినట్లయితే స్టిమాక్‌కు 360000 డాలర్లు (3 కోట్ల రూపాయలు) అచల భారత ఫుట్‌బాల్ సమాఖ్య చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పుడా మొత్తాన్ని స్టిమాక్‌కు ఇచ్చేందుకు ఫుట్ బాల్ సమాఖ్య చర్యలు చేపట్టింది.



## టి20 ప్రపంచ కప్-2026కు
# 12 జట్లకు అర్హత
### క్వాలిఫయర్ పోటీల ద్వారా మరో 8 బెర్తుల ఖరారు
### ప్రస్తుతం ఉన్నట్లు 10వ ఎడిషన్‌లోనూ పోటీలో 20 జట్లు
### వచ్చే టి 20 వరల్డ్ కప్‌కు ఆతిథ్య దేశాలుగా భారత్, శ్రీలంక

**ఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా ఆతిథ్య దేశాలల్లో ప్రస్తుతం జరుగుతున్న టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 త్వరలో పూర్తికాబోతున్న నేపథ్యంలో దీని తర్వాత జరగబోయే ప్రపంచ కప్-2026 ఎంతో కీలకం కానుంది. 2026లో జరగబోయే ఈ టీ 20 వరల్డ్ కప్, 10వ ఎడిషన్‌కు వేదికగా భారత్, శ్రీలంక ఆతిథ్యదేశాలుగా ఉన్నాయి. ఈ ప్రపంచ కప్‌కు అర్హత సాధించే జట్లు ఏవో కూడా నిర్ధారణ అయ్యింది. ప్రస్తుత 9వ ఎడిషన్‌లో మాదిరిగానే వరల్డ్ కప్-2026లో కూడా 20 జట్లు పాల్గొననున్నాయి. ఇందులో 12 జట్లుకు నేరుగా అర్హత సాధించే వీలుండగా, మిగిలిన 8 టీమ్‌లు బెర్తుల కోసం క్వాలిఫయర్ పోటీల ద్వారా కరరారు చేయనున్నారు. ప్రస్తుత ప్రపంచకప్-2024లోని మొదటి రౌండ్‌లోనే దాయాది పాకిస్థాన్‌తో పాటు, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు నిష్క్రమించాయి. భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్, వెస్టిండీస్, దక్షిణాఫ్రికా, బాంగ్లాదేశ్ సూపర్-8కు అర్హత సాధించాయి. డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ చివరి నిముషంలో ఈ తదుపరి దశకు వెళ్లింది. ప్రస్తుత గ్రూప్ దశ నుండి సూపర్-8కి చేరిన 8 క్వాలిఫయింగ్ జట్లే నేరుగా టీ20 వరల్డ్ కప్-2026, ఎడిషన్ 10కి అర్హత సాధిస్తాయి. వీటితో పాటు, ఎడిషన్ 10 టోర్నీకి ఆతిథ్య దేశ హోదాలో శ్రీలంక 9వ జట్టుగా అర్హత సాధిస్తుంది. మిగిలిన మూడు బెర్తులు ఈ నెలాఖరు నాటికి ఉన్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ర్యాకింగ్స్ ఆధారంగా నిర్ణయిస్తారు.నప్రస్తుతం ప్రపంచ కప్ జరుగుతుండటంతో ఈ టోర్నీ రిజల్ట్స్ ర్యాంకింగ్స్‌ను ఎలాంటి ప్రభావితం చేయవు. దీంతో ప్రస్తుతం ఉన్న ర్యాంకింగ్స్ ఈ నెల 30వ తేదీ వరకూ కొనసాగుతాయి. అంటే ప్రస్తుతం ర్యాకింగ్స్‌లో ఉన్న భారత్, ఆస్ట్రేలియా, వెస్టిండీస్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్ వరుసగా 1 నుండి 11వ స్థానంలో ఉన్నాయి. ఈ లెక్కన ప్రస్తుత వరల్డ్ కప్‌లో సూపర్-8కు చేరకుండానే నిష్క్రమించిన న్యూజిలాండ్, పాకిస్థాన్, ఐర్లాండ్ జట్లు వచ్చే 10వ ఎడిషన్‌కు అర్హత సాధిస్తాయి. మిగిలిన ఎనిమిది బెర్తులు ప్రస్తుత వరల్డ్ కప్ టోర్నీలో జరిగే క్వాలిఫయర్ పోటీల ద్వారా నిర్ణయించనున్నారు.

# శ్రీలంకకు మహిళల వన్డే సిరీస్
### రెండో మ్యాచ్‌లో చిత్తుగా ఓడిన విండీస్

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల వన్డే ఛాంపియన్‌షిప్ సిరీస్‌ను శ్రీలంక కైవసం చేసుకుంది. ఈ వన్డే ఛాంపియన్‌షిప్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మహిళా లంకేయుల జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. ఈ సిరీస్ కోసం శ్రీలంకలో పర్యటిస్తున్న వెస్టిండీస్ మహిళల జట్టు గాలే వేదికగా మంగళవారం జరిగిన రెండో వన్డే మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో ఆతిథ్య శ్రీలంక పర్యటక జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ జట్టు లంక బౌర్ల ధాటికి 31 ఓవర్లలోనే 92 పరుగులకే చాప చుట్టేసింది. కవిష దిల్హారి (6-0-20-4), చమారి ఆటపట్టు (2-0-8-0), అచినికులసూరియా (7-1-6-2), సుగంధికకుమారి (6-0-16-1) విండీస్ పతనాన్ని శాంశించారు. విండీస్ ఇన్నింగ్స్‌లో రషాదా విలియమ్స్ 62 బంతుల్లో 24 పరుగులు, 4 ఫోర్లు, చెడీన్ నేషన్ 34 బంతుల్లో 12 పరుగులు, ఆలియా అలెన్ 18 బంతుల్లో 16 పరుగులు, 3 ఫోర్లు, అఫీ ఫ్లెచర్ 20 బంతుల్లో 16పరుగులు, 2 ఫోర్లతో మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అనంతరం 93 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక ఓపెనర్ విష్మి గుణరత్నే 50 బంతుల్లో 50 పరుగులు, 9 ఫోర్లు, 1 సిక్స్‌తో అర్థ సెంచరీ చేసి రాణించడంతో 21.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది. లంక ఇన్నింగ్స్‌లో విష్మితతో పాటు, కవిత దిల్హారి 38 బంతుల్లో 28 పరుగులు, 4 ఫోర్లు చేసి రాణించింది. విండీస్ బౌలర్లలో కరిష్మ రామ్హరాక్ 2 వికెట్లు, షమీలియా కానెల్, అలియా అలెన్, జైదా జేమ్స్ తలో వికెట్ పడగొట్టారు. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో కూడా శ్రీలంకనే విజయం సాధించింది. ఈ సిరీస్‌లో జరగాల్సిన చివరి వన్డే ఈ నెల 21వ తేదీన ఇదే వేదికగా జరగనుంది. వన్డే సిరీస్ ముగిసిన అనంతరం ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జరగనుంది. ఈ నెల 24, 26, 28 తేదీల్లో ఈ మ్యాచ్‌లు ఆడనున్నారు.

# వాణిజ్యం

# భారత్ ఆర్థిక వృద్ధి 7.2శాతం: ఫిట్చ్ రేటింగ్స్

**న్యూఢిల్లీ, జూన్ 18:** మోడీ ప్రధానిగా మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రపంచ సంస్థలు, గ్లోబల్ ఇన్వెస్టర్లు భారత ఆర్థికంపై తమ సానుకూలతను వెల్లడిస్తున్నారు. ఈక్రమంలో అందరి చూపు భారత ఆర్థిక వృద్ధి రేటుపై పడింది. ఫిట్చ్ రేటింగ్స్ తాజాగా భారత ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 వృద్ధిరేటు అంచనాను 7.2శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ యేడాది మార్చిలో ఫిట్చ్ రేటింగ్స్ దీనిని 7శాతంగా అంచనా వేసిన విషయం విదితమే. వినియోగదారుల వ్యయంలో మెరుగుదల, పెట్టుబడుల పెరుగుదల కారణంగా రేటింగ్ ఏజెన్సీ అంచనాలను సవరించింది. అలాగే ఫిట్చ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి 6.5శాతం, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిరేటు అంచనాలను 6.2 శాతం వద్ద ప్రస్తుతం కొనసాగిస్తోంది. ఫిట్చ్ తన గ్లోబల్ ఎకనామిక్ ఔట్ లుక్ నివేదిక ప్రకారం '2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికవ్యవస్థ 7.2శాతం బలమైన రేటుతో వృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్నాం' అని వెల్లడించింది. గ్రామీణ డిమాండ్‌లో మెరుగుదల, ద్రవ్యోల్బణం తగ్గుదల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వ్యవస్థ 7.2 శాతం వృద్ధి చెందుతుందని రిజర్వ్ బ్యాంకు ఈ నెల ప్రారంభంలో ప్రకటించిన తర్వాత ఫిట్చ్ రేటింగ్ పెంపు వచ్చింది. 2024 చివరి నాటికి ద్రవ్యోల్బణం 4.5శాతానికి తగ్గుతుందని, 2025-25లో సగటున 4.3శాతానికి తగ్గుతుందని ఫిట్చ్ అంచనా వేసింది. ఆర్‌బిఐ ఈ యేడాది పాలసీ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25శాతానికి తగ్గించనుంది. పెట్టుబడి పెరుగుతూనే ఉంటుందని




రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. అయితే ఇటీవలి త్రైమాసికాల కంటే వృద్ధి నెమ్మదిగా ఉంటుందని అంచనా వేసింది. అలాగే వినియోగదారుల విశ్వాసం పెరిగేకొద్దీ వినియోగదారుల వ్యయం మెరుగుపడుతుందని వెల్లడించింది. దేశంలో ఈ సారి సాధారణ రుతుపవనాల సంకేతాలు వృద్ధిని పెంచుతాయని, ద్రవ్యోల్బణం తక్కువ అస్థిరతను కలిగిస్తుందని పేర్కొంది.

# ఇక్సిగో ఒక్కో లాట్‌పై రూ.6,762 లాభం




**ముంబై, జూన్ 18:** లీ ట్రావెన్యూస్ టెక్నాలజీ లిమిటెడ్ షేర్లు మంగళవారం స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదయ్యాయి. ఇష్యూ ధర రూ.93తో పోలిస్తే దాదాపు 48 శాతం ప్రీమియంతో లిస్టయ్యాయి. ఈ స్టాక్ బిఎస్ఇలో 45.16శాతం లాభంతో రూ.135 వద్ద, ఎన్ఎస్ఇలో 48.49 శాతం ప్రీమియంతో రూ.138.10 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. లిస్టింగ్ వద్ద కంపెనీ మార్కెట్ కేపిటలైజేషన్ రూ.5,581.22 కోట్లుగా నమోదైంది. ఇక్సిగో పేరిట ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్ వేదికగా నిర్వహిస్తున్న లీ ట్రావెన్యూస్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపిఒ జూన్ 10న ప్రారంభమై 12న ముగియనుంది. దీని ధరల శ్రేణిని కంపెనీ రూ.88-93గా నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.740 కోట్లు సమీకరించే లక్ష్యంతో వచ్చింది. ఈ ఐపిఒకి 98.10 రెట్ల స్పందన లభించింది. ఐపిఒలోషేర్లు అలాట్ అయిన వారు కనీసం రూ.14,973 పెట్టుబడిగా పెట్టారు. లిస్టింగ్‌లో అది రూ.21,735కు పెరిగింది. అంటే ఒక్కో లాట్‌పై ఇన్వెస్టర్లు రూ.6,762 ఆర్జించారు. గురుగావ్ కేంద్రంగా పని చేస్తున్న ఇక్సిగో తాజా ఐపిఒలో రూ.120 కోట్లువిలువ చేసే కొత్తషేర్లను విక్రయించింది. మరో 6.66కోట్ల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉంచుతోంది. సమీకరించిన నిధుల నుంచి రూ.45కోట్లు నిర్వహణ మూలధన అవసరాల కోసం కేటాయించనుంది. డేటా సైన్స్, క్లౌడ్, కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతలను సమకూర్చుకోవడానికి రూ.26 కోట్లు వాడుకోనుంది. మరికొన్ని నిధులను కొనుగోళ్లు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగించుకోనుంది. లీ ట్రావెన్యూస్ టెక్నాలజీని ఆలోక్ బాజ్‌పాయ్, రజినీశ్ కుమార్ 2007లో ఏర్పాటు చేశారు. దేశంలో ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ అగ్రిగేటర్‌గా కొనసాగుతోంది. రైలు, బస్సు, విమాన టిక్కెట్లు సహా హోటల్ బుకింగ్‌లకు ఇక్సిగో ప్రధాన వేదికగా ఉంది. కంపెనీ ఆదాయం 2023 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.517 కోట్లుగా నమోదైంది. లాభం రూ.23.4 కోట్లుగా నివేదించింది.

# జిడబ్ల్యూఇసి ఛైర్‌పర్సన్ నియామకం

**ముంబై, జూన్ 18:** గ్లోబల్ విండ్ ఎనర్జీ కౌన్సిల్ (జిడబ్ల్యూఇసి) ఇండియా ఛైర్‌పర్సన్‌గా గిరీష్ తంతిని నియమించారు. ఆయన ప్రస్తుతం సుజ్లాన్ ఎనర్జీ సంస్థలో వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా జిడబ్ల్యూఇసి విడుదల చేసిన ప్రకటనలో 'దేశంలో పవన విద్యుదుత్పత్తి, సరఫరా సామర్థ్యాన్ని పెంపొందించాల్సి ఉంది. అందుకు అవసరమయ్యే విధివిధానాలు రూపొందించడానికి జాతీయ, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి జిడబ్ల్యూఇసి పనిచేస్తోంది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద పవన విద్యుత్తు విపణిగా, సముద్ర తీర గాలితో 46గిగావాట్ల విద్యుదుత్పత్తి చేసేలా మనదేశం ఎదగడానికి గిరీష్ తంతి నాయకత్వం సహకరిస్తుంది' అని తెలిపింది. జిడబ్ల్యూఇసి 80కుపైగా దేశాల్లోని సుమారు 1,500 కంపెనీలు, డెవలపర్లు, కాంపోనెంట్ సరఫరాదారులు, పరిశోధనా సంస్థలు, జాతీయ పునరుత్పాదక సంఘాలు, ఫైనాన్స్, బీమా కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తోంది.



# ఆస్తుల విక్రయానికి ఎల్ఐసి కసరత్తు!

**ముంబై, జూన్ 18:** కొత్తగా ఆరోగ్య బీమా రంగంలోకి ప్రవేశించాలని చూస్తున్న ఎల్ఐసి, వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందుకు అనుగుణంగా 6 నుంచి 7 బిలియన్ డాలర్ల మేర నిధులను రెడీ చేసుకుంటోంది. అయితే వాటి సమీకరణకు కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. స్టాక్‌మార్కెట్ నుంచి కాకుండా మరో మార్గంలో ఈ నిధులను సేకరించాలని చూస్తోంది. దేశంలోని అతిపెద్ద బీమా కంపెనీ ఎల్ఐసి పలు నగరాల్లోని తన ఆస్తులను విక్రయించడం ద్వారా 50 నుంచి 60 వేల కోట్ల మేరకు సమీకరించేందుకు సిద్ధమవుతోంది. త్వరలో ముంబైతో ప్రారంభించి అనేక నగరాల్లో తన ప్లాట్లు, వాణిజ్య ఆస్తులను విక్రయించవచ్చని కొన్ని కథనాలు వెలువడ్డాయి. రైల్వే రంగాల తర్వాత ఎల్ఐసి దేశంలోనే అతిపెద్ద భూమిని కలిగి ఉంది. అనేక నగరాల్లోని ప్రధానప్రదేశాలలో ప్లాట్లు, వాణిజ్య భవనాలు ఎల్ఐసి సొంతం. వీటిలో ఢిల్లీ కన్నాట్ ప్లేస్‌లోని జీవన్ భారతి భవనం, కోల్‌కతాలోని చిత్తరంజన్ అవెన్యూలోని ఎల్ఐసి భవనం, ముంబైలోని వివిధ భవనాలున్నాయి. ఉత్తరాఖండ్‌లో ప్రసిద్ధ హిల్ స్టేషన్ ముస్సోరీలోని ఎస్‌బిఐ బిల్డింగ్ కూడా సంస్థకు చెందినదే. కాగా ఎల్ఐసి దేశంలోనే అతిపెద్ద సంస్థాగత పెట్టుబడిదారుగా కొనసాగుతుండగా, 51 లక్షల కోట్లకుపైగా ఆస్తులున్నాయి. ఎల్ఐసి తన స్థిరాస్తులను విక్రయించేందుకు ప్రయత్నించడం ఇదేమొదటి సారి కాదు. గతంలోనూ ఈ తరహా ప్రయత్నాలు జరిగినా అనేక భవనాలపై న్యాయ వివాదాల కారణంగా ఆ ప్లాన్స్ ముందుకు సాగలేదు. కాగా ఇప్పుడు బీమా మార్కెట్‌లోని ప్రైవేట్ కంపెనీలతో పోటీకి సతమతమవుతోంది. కాబట్టి ఆస్తుల విక్రయం ద్వారా సేకరించిన నిధులను కంపెనీ వ్యాపార విస్తరణకు వినియోగించవచ్చని భావిస్తోంది.





# 'పూర్వాంచల్ బ్యాంకు' లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బిఐ!

**ముంబై, జూన్ 18:** భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకులపై కీలక నిర్ణయాలు తీసుకుంటూ ఉంటుంది. కస్టమర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా బ్యాంకింగ్ వ్యవస్థను మరింతగా మెరుగుపర్చేందుకు కీలక అడుగులు వేస్తుంటుంది. ఈ నేపథ్యంలో ఆర్‌బిఐ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. సహకార బ్యాంకు లైసెన్స్ రద్దు చేస్తూ ఆదేశాలు జారీచేసింది. సెంట్రల్ బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిన బ్యాంకు పేరు పూర్వాంచల్ కో-ఆపరేటివ్ బ్యాంకు. ఇది ఉత్తర ప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో ఉంది. పూర్వాంచల్ కోఆపరేటివ్ బ్యాంకుకు తగినంత మూలధనం, సంపాదన సామర్థ్యం లేదని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. బ్యాంకును మూసివేసి లిక్విడేటర్‌ను నియమించాలని ఉత్తరప్రదేశ్‌లోని కోఆపరేటివ్ కమిషనర్, రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్‌ను ఆదేశించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. లిక్విడేషన్ కింద ప్రతి డిపాజిటర్ తన డిపాజిట్ మొత్తాన్ని డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ లోన్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) నుంచి రూ.5 లక్షల వరకు మాత్రమే స్వీకరించడానికి అర్హులు. పూర్వాంచల్ కోఆపరేటివ్ బ్యాంకు డేటా ప్రకారం, డిపాజిటర్లలో 99.51శాతం మంది డిఐసిజిసి నుంచి తమ మొత్తం డిపాజిట్లను పొందడానికి అర్హులు అని ఆర్‌బిఐ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక స్థితితో సహకార బ్యాంకు తన ప్రస్తుత డిపాజిటర్లకు పూర్తి చెల్లింపులు చేయలేకపోయిందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. బ్యాంకుకు తగినంత మూలధనం, ఆదాయ సామర్థ్యం లేదని ఆర్‌బిఐ తెలిపింది. బ్యాంకింగ్ వ్యాపారాన్ని మరింత కొనసాగించడానికి బ్యాంకును అనుమతించినట్లయితే, అది ప్రజా ప్రయోజనాలను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. రెండు పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠినచర్యలు తీసుకుంది.ఎస్‌బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకుపై చర్యలు తీసుకుంటుండగా, ఆర్‌బిఐకోట్ల పెనాల్టీ విధించింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 18:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సరికొత్త గరిష్టాలకు చేరాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 77,367 పాయింట్లు, నిఫ్టీ 23,579 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టాలకు చేరాయి. ఆ తర్వాత అదే జోరును కొనసాగించాయి. ముఖ్యంగా ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లలో కొనుగోళ్లు సూచీలను కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 308.37 పాయింట్ల లాభంతో 77,301.44 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.30 పాయింట్ల లాభంతో 23,557.90 పాయింట్లవద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.42గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, విప్రో, టైటాన్, ఐసిఐసిఐ బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. మారుతి సుజుకి, టాటా స్టీల్, అల్ట్రా టెక్ సిమెంట్స్, టాటా మోటార్స్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు ధర 84.06 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు ధర 2325 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.